
'పేదలందరూ పక్కా ఇళ్లలో ఉండాలన్నదే నా అభిమతం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 సంచిక: 349

SUNDAY Special | ఆదివారం | 10-3-2024

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



భారత్‌దే ధర్మశాల టెస్టు

ఇంగ్లండ్‌తో జరిగిన చివరి టెస్టులో భారత్ ఇన్నింగ్స్, 64 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 4–1తో సొంతం చేసుకుంది. తొలి టెస్టులో ఇంగ్లండ్ గెలవగా, తర్వాతి నాలుగు మ్యాచ్‌లు భారత్ నెగ్గింది.

- వివరాలు 12లో



మిస్ వరల్డ్‌గా చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిజ్‌కోవా

- వివరాలు 6లో



13 తర్వాత ఎన్నికల షెడ్యూల్!

సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 13 తర్వాత ఏ క్షణమైనా విడుదల కావొచ్చని కేంద్ర ఎన్నికల కమిషన్ వర్గాల ద్వారా తెలుస్తోంది.

- వివరాలు 6లో



ఈసీ గోయల్ రాజీనామా

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ అనూహ్యంగా పదవికి రాజీనామా చేశారు.

- వివరాలు 6లో



అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్‌లో..

అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్‌లో సూత్రధారిగా ఉన్న డీఎంకే మాజీ నేత జాఫర్ సాదిక్‌ను ఎన్‌సీబీ అధికారులు అరెస్ట్ చేశారు.

- వివరాలు 6లో



మధ్యప్రదేశ్ సచివాలయంలో..

మధ్యప్రదేశ్ సెక్రటేరియట్‌లో శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఫైళ్లు కాలిపోయాయి.

- వివరాలు 6లో

ఫాంహౌస్ ఇటుకలు కూడా మిగలవు!



మమ్మల్ని టచ్ చేస్తే కార్యకర్తలు ఊరుకోబోరు: సీఎం రేవంత్‌రెడ్డి

- మా ప్రభుత్వాన్ని పడగొడతామని కొందరి ప్రగల్భాలు... మేం అయ్యపేరు చెప్పుకుని అధికారంలోకి రాలేదు
- కేసీఆర్‌ను అసెంబ్లీకి రమ్మనండి.. ఎవరెవరికి ఉద్యోగాలిచ్చామో చెప్తాం
- తెలంగాణ–2050 పేరిట రాష్ట్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరి యత్నాలు.. అలాంటి వారికి నగర బహిష్కరణ శిక్ష
- కబ్జాలపై ఉక్కుపాదం మోపుతాం.. మూసీని ప్రక్షాళన చేస్తాం..
- 400 సీట్లు గెలుస్తామంటున్న బీజేపీకి ఇతర రాష్ట్రాల్లో పొత్తులెందుకని ప్రశ్న
- బైరామల్‌గూడలో ఫ్లైఓవర్, నాచారం ఎస్టీపీలను ప్రారంభించిన సీఎం
- కండ్లకోయ వద్ద ఎన్‌హెచ్ 44పై ఎలివేటెడ్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు శంకుస్థాపన
- మూడు ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో ప్రసంగించిన ముఖ్యమంత్రి

సాక్షి, మేడ్చల్ జిల్లా/ సాక్షి హైదరాబాద్: సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన తమ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతామని కొందరు ప్రగల్భాలు పలుకుతున్నారని.. తమ కార్యకర్తలు తలచుకుంటే కేసీఆర్ ఫాంహౌజ్ గోడలే కాదు ఇటుకలు కూడా మిగలవని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చే మొన గాడు రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, రాష్ట్రం అభివృద్ధి వేగవంతం అవుతుందని చెప్పారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి, మెట్రో విస్తరణకు అడ్డుపడేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని.. అలాంటి వారిని నగరం నుంచి బహిష్కరించాల్సి వస్తుందని హెచ్చరించారు. శనివారం హైదరాబాద్‌లోని బైరామల్‌గూడ వద్ద రూ.194 కోట్లతో నిర్మించిన రెండో లెవెల్ ఫ్లైఓవర్‌ను.. ఉప్పల్ నల్ల చెరువు, నాచారం పెద్ద చెరువుల వద్ద నిర్మించిన మురుగు నీటిశుద్ధి కేంద్రాల (ఎస్టీపీల)ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి బోయిన్‌పల్లి డెయిరీఫాం రోడ్ వరకు రూ.1,580 కోట్లతో నిర్మించనున్న ఎలివేటెడ్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు కండ్లకోయలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో

మిగతా 2వ పేజీలో ▶

కబ్జాలపై ఉక్కుపాదమే

రాష్ట్రంలో కబ్జాదారులపై ఉక్కు పాదం మోపుతాం. ఎంతటి వారైనా సరే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు. కబ్జాలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్వీకరించి చర్యలు చేపట్టాలని హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించాం.

పాతబస్తీ మెట్రోను ఆపాలట!

నిన్న మెట్రో విస్తరణకు అసదుద్దీన్ ఒవైసీతో కలిసి పునాది రాయి వేయగానే దాన్ని ఆపాల్సిందిగా ఒకాయన ఢిల్లీకి చెప్పిండట. వాళ్లు ఇప్పుడు దాన్ని ఆపాలని అంటున్నారు. మీకు చేయడం చేతకాకపోతే.. మేం చేసేటప్పుడు అయినా కాళ్లలో కట్టెలు పెట్టొద్దని కోరుతున్నా. కేంద్రాన్ని ఉసిగొల్పుతూ అడ్డుకుంటున్న వారిని హెచ్చరిస్తున్నా.. అలాంటి వారిని నగరం నుంచి బహిష్కరించాల్సి వస్తుంది.

కాళ్లబేరం ఓకే

ఎట్టకేలకు బీజేపీతో కుదిరిన చంద్రబాబు పొత్తు



- అన్నివిధాలా సహకరిస్తామని అమిత్ షాకు బాబు వేడుకోలు
- ఏపీ ప్రయోజనాల కోసమేనని కవరింగ్
- లోపల మాత్రం కేసుల నుంచి బయట పడాలనే వ్యూహం... మళ్లీ అమిత్ షా, నడ్డాలతో బాబు ద్వయం భేటీ
- బీజేపీ, జనసేనకు కలిపి 8 లోక్‌సభ, 30 అసెంబ్లీ స్థానాల ప్రతిపాదన
- సంయుక్త ప్రకటన విడుదల చేసిన బీజేపీ, జనసేన, టీడీపీ.. ఒకటి, రెండు రోజుల్లో సీట్ల పంపకాలపై చర్చ
- టీడీపీ, జనసేన ఎన్డీఏలో చేరాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్న నడ్డా
- సీట్ల సర్దుబాటుపై మాత్రం నోరు మెదపని ఆ పార్టీ అగ్రనేతలు
- 6 ఎంపీ, 6 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చినట్లు ఎల్లో మీడియాకు బాబు లీకులు
- అధికారికంగా బీజేపీ, జనసేనతో పొత్తు.. తెరవెనుక కాంగ్రెస్‌తో లాలూచీ
- జగన్‌ను ఒంటరిగా ఎదుర్కోలేకే అపవిత్ర బంధాలు.. స్వార్థం కోసం ఎంతకైనా దిగజారతానని మళ్లీ నిరూపణ
- బీజేపీ రాష్ట్రానికి ద్రోహం చేసిందంటూ 2019లో అడ్డగోలుగా విమర్శలు
- మోదీ, అమిత్ షాను ఇష్టానుసారం తిట్టిపోసి ఎన్డీఏ నుంచి నిష్క్రమణ
- తిరుపతికి వచ్చిన అమిత్ షాపై రాళ్లు వేయించిన చరిత్ర.. ఎన్డీఏ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం... ఎన్నికల్లో ఓడాక వెంటనే బీజేపీ ప్రాపకం కోసం పాట్లు

10 లో

న్యూస్‌రీల్

హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఆధ్యాత్మిక సమ్మేళనం



అంతర్జాతీయ ఆధ్యాత్మిక సమ్మేళనానికి హైదరాబాద్ వేదిక కానుంది. ఈ నెల 14 నుంచి 17 వరకు కన్హా శాంతి వనంలో విశ్వసమ్మేళనం జరగనుంది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.

- వివరాలు 14లో

బీఆర్ఎస్ టెంపరరీ పార్టీ



'బీఆర్ఎస్ టెంపరరీ పార్టీ. కొంతకాలం ఉంది. మళ్లీ వస్తుందో లేదో తెలియదు. ఆ పార్టీ అధికారంలో ఉండగా ఎన్నికల కోసమే కరెంట్ ఇచ్చేది. కాంగ్రెస్ అలా కాదు. ఎన్నికల కోసమే కరెంట్ ఇవ్వం. నిర్ణయాలన్నీ శాశ్వత ప్రాతిపదికతో ఉంటాయి..' అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

- వివరాలు 2లో

కొలువుదీరేది కొత్త విద్యా సంవత్సరంలోనే..!



గురుకుల విద్యాసంస్థల్లో కొత్తగా నియమితులైన టీచర్లు కొలువుదీరేందుకు కొంతకాలం నిరీక్షించాల్సిందే. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం, ఆపై లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ రానుండటమే అందుకు కారణం.

- వివరాలు 3లో



శనివారం అస్సాంలోని కజిరంగా నేషనల్ పార్కులో ప్రధాని మోదీ ఏనుగు సఫారీ

'ఈశాన్యం'లో అభివృద్ధి వేగవంతం: మోదీ

6 లో

అక్రమాల టై'టానిక్'

- మద్యం ఎలైట్‌గా అమ్ముతామంటూ రంగంలోకి... తొలుత విదేశీ మద్యం విక్రయం పేరుతో ప్రవేశం
- ఆ తర్వాత ఇండియన్ ప్రీమియం లిక్కర్‌కు అనుమతి
- ఆనక ఏ4 షాపుల్లోనూ భాగస్వామ్యం
- అడిగిందే తడవుగా అన్ని అనుమతులూ ఇచ్చిన ఎక్సైజ్ శాఖ
- రాష్ట్రమంతా ఎలైట్ స్టోర్స్‌కు ప్రతిపాదన
- న్యాయపరమైన అడ్డంకుల భయంతో వెనకడుగు... తనిఖీలు లేకుండా అడ్డగోలుగా షాపుల నిర్వహణ
- సహకరించిన అధికారులకు పోస్టింగ్‌లు
- లిక్కర్ దందాకు గ్రేట్ ప్లాన్

14 లో





మీడియాతో మాట్లాడుతున్న రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. చిత్రంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్

ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్

జూన్ నెల జీతంతో చెల్లింపు

- ఏడేళ్ల బకాయిలు మాత్రం పదవీ విరమణ సమయంలోనే...
- వడ్డీ లేకుండా ఆ బకాయిలు చెల్లింపు
- తాజాగా ప్రకటించిన ప్రభుత్వం

- వివరాలు 5లో

65 ఐటీఐల్లో స్కిల్ సెంటర్లు

- టాటా గ్రూపుతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం... రూ.2,700 కోట్లతో 2024–25 నుంచి కొత్త ప్రాజెక్టు అమలు
- 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులతో నైపుణ్య అంతరాన్ని తగ్గించేలా బ్రిడ్జి కోర్సులు
- అధునాతన నైపుణ్య కేంద్రాలుగా ఐటీఐలను తీర్చిదిద్దే దిశగా..
- టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ

3 లో



శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన టాటా టెక్నాలజీస్ ప్రతినిధి పవన్ భగేరియా. చిత్రంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

ఇదండీ సంగతి



'ఇండియా కూటమి' కూడా ఓ స్టార్టప్ అనే అనుకొని పనిచేయాలి సార్!

క్లుప్తంగా...

సీఎంను కలిసిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు

సాక్షి, హైదరాబాద్: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్లు ఖరారైన కాంగ్రెస్ అభ్యర్థులు వంశీచంద్‌రెడ్డి (మహబూబ్‌నగర్), సురేశ్‌షెట్కార్(జహీరాబాద్), బలరాం నాయక్ (మహబూబాబాద్)లు శనివారం రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఉదయం వంశీచంద్‌రెడ్డి, సురేశ్‌షెట్కార్‌లు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాత బలరాం నాయక్ కుటుంబ సమేతంగా సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్‌కు బీఫారం ఇచ్చిన కేసీఆర్



నవీన్‌కు బీఫారం అందిస్తున్న కేసీఆర్. చిత్రంలో శ్రీనివాస్ గౌడ్

షాద్‌నగర్: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డికి ఆ పార్టీ అధినేత కేసీఆర్ బీఫారం అందజేశారు. శనివారం నందినగర్‌లోని తన నివాసంలో మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, పార్టీ నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో నవీన్‌కు బీఫారం అందజేశారు.

కొత్తగా మూడు వేల బస్సుల కొనుగోలు

ఆర్టీసీలో నూతన నియామకాలు చేపడతాం: మంత్రి పొన్నం



సాక్షి, హైదరాబాద్: కొత్త రూట్లలో బస్సులు నడపాలని డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో కొత్తగా మూడు వేల బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం ఆర్టీసీ బస్‌భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, ఇప్పటివరకు 25 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఆర్టీసీ బస్సులు నడుస్తున్నా.. కొంతమంది కావాలని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తరువాత బస్సులు, బస్టాండ్లు కళకళలాడుతున్నాయని వ్యాఖ్యానించారు. ఆర్టీసీలో నూతన ఉద్యోగ నియామకాలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. ఉద్యోగులకు 16 నుండి 21 శాతానికి ఫిట్‌మెంట్‌ను పెంచడానికి కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు. 60% ఉన్న ఆర్టీసీ ఆక్యుపెన్సీ, మహాలక్ష్మి పథకం అమలు తర్వాత 100% దాటుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తిచేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు.

ఒక ఎంపీ స్థానం కేటాయించండి

కాంగ్రెస్‌కు సీపీఐ విన్నపం



సాక్షి, హైదరాబాద్: వచ్చే ఎన్నికల్లో బీజేపీని నిలువరించేందుకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఒక లోక్‌సభ స్థానాన్ని తమ పార్టీకి కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. తాము పోటీ చేసేందుకు వీలు కలిగిన ఐదు స్థానాల పేర్లను ప్రకటించి, అందులో ఒకటి ఇవ్వాలని ఇప్పటికే కోరిన విషయాన్ని గుర్తు చేశారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటించిన నాలుగు ఎంపీ స్థానాల్లో ఒకటి సీపీఐ కోరిన స్థానం ఉందన్నారు. ఇండియా కూటమిలో పార్టీలను చీల్చడమో లేదా బెదిరించి లొంగదీసుకోవడమో చేస్తుందని బీజేపీపై ధ్వజమెత్తారు. అన్ని పార్టీలను కలుపుకున్నచోట కాంగ్రెస్ విజయం సాధిస్తోందని, కలుపుకోని చోట దెబ్బతింటున్నదని, ఈ విషయం ఇటీవల ఎన్నికల్లో కూడా నిరూపితమైందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌తో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ కలవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

వరంగల్ ఎంపీగా పోటీ చేస్తున్నా

ప్రజాశాంతి పార్టీ నుంచి పోటీ చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే బాబూమోహన్ వెల్లడి



హిమాయత్‌నగర్ (హైదరాబాద్): వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ తరఫున వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే బాబూమోహన్ ప్రకటించారు. ఈ మేరకు బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ప్రజాశాంతి పార్టీ జాతీయ అధ్యక్షుడు కేఏ పాల్‌తో కలిసి శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో తమతో కలసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం తమ పార్టీ ఎలాంటి పొత్తులు లేకుండా సొంతంగా పోటీ చేయనున్నట్లు తెలిపారు.



శనివారం గుండ్లపోచంపల్లిలో జరిగిన సభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

ఫాంహౌస్ ఇటుకలు కూడా మిగలవు!

▶ మొదటి పేజీ తరువాయి

రేవంత్ ప్రసంగించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

''రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని కొందరు మాట్లాడుతున్నారు. మేం అల్లాటప్పాగా అడుక్కుని, అయ్య పేరు చెప్పుకుని అధికారంలోకి వచ్చిన వాళ్లం కాదు. రైతుబిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటే మీ కళ్లు మండుతున్నాయా? అసలు మా ప్రభుత్వాన్ని కూల్చే మొనగాడు రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారా?ప్రభుత్వాన్ని, నన్ను టచ్ చేస్తే మా కార్యకర్తలు మీ కళ్లలో కారం కొడతారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసెంబ్లీలో ప్రతిపక్షాలు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. మేం మంచివాళ్లం. రాజ్యాంగ విలువలను కాపాడేవాళ్లం. కాబట్టే మీరు మాట్లాడగలుగుతున్నారు.

అసెంబ్లీకి రమ్మను.. అన్నీ చెప్తాం..

ప్రతిపక్షాలు ప్రజాసమస్యలపై మాట్లాడకుండా, ధర్నాలు చేయకుండా కేసీఆర్ ధర్నాచౌక్‌ను ఎత్తేశారు. అలాంటిది నేడు ఆయన బిడ్డ కవిత ధర్నాచౌక్‌లో ధర్నా చేస్తూ మహిళల మీద ప్రేమ ఒలకబోస్తున్నారు. మా 90 రోజుల పాలనలో 28వేల ఉద్యోగాలు భర్తీ చేస్తే.. అందులో 43శాతం మహిళలకు ఇచ్చాం. మీ అయ్యను అసెంబ్లీకి పంపిస్తే.. ఎవరెవరికి ఉద్యోగాలు ఇచ్చామో పేర్లతో సహా చెప్తాం. మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా అవకాశం ఇవ్వనినాడు తండ్రిని అడగని కవిత ఇప్పుడు మహిళల గూర్చి మాట్లాడటం విడ్డూరంగా ఉంది.

మేడిగడ్డ పాపం మాకు అంటగడతారా?

లక్షన్నర కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు మూడేళ్లకే కూలిపోయే పరిస్థితికి చేరాయి. దీనిపై నిపుణుల సలహాలు తీసుకుని ముందుకెళ్తాం. కానీ బీఆర్ఎస్ నేతలు వెంటనే మరమ్మతులు చేయాలంటూ ఆ పాపాన్నంతా మాకు అంటగట్టాలని చూస్తున్నారు. హరీశ్‌రావు మేడిగడ్డకు రమ్మంటే రారు. అసెంబ్లీలో మైక్ ఇచ్చినప్పుడు మాట్లాడరు. కానీ బయట ప్రభుత్వాన్ని బదనాం చేసే మాటలు మాట్లాడుతారు.

బీజేపీకి పొత్తులు ఎందుకు?

లోక్‌సభ ఎన్నికల్లో 400సీట్లు గెలుస్తామని పదే పదే చెప్తున్న ప్రధాని మోదీ.. ఎన్డీయే కూటమిలోకి కొత్త భాగస్వాములను ఎందుకు చేర్చుకుంటున్నారు? పక్క రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌తో, బిహార్‌లో నితీశ్‌తో, ఒడిశాలో నవీన్ పట్నాయక్‌తో, ఇతర రాష్ట్రాలతో మరికొందరితో పొత్తులు పెట్టుకోవడానికి ఎందుకు తాపత్రయ పడుతున్నారు? బీజేపీ కాలం చెల్లింది. దేశంలో కాంగ్రెస్ హవా కొనసాగుతుందని వారికి అర్థమైంది.

ఎంపీలు ఉంటే అభివృద్ధి సాధ్యం

అసెంబ్లీ ఎన్నికల్లో చాలాచోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీలు గెలవాలి. అప్పుడే అభివృద్ధి పూర్తిగా సాధ్యమవుతుంది. ఈసారి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. కేంద్ర, రాష్ట్ర నిధులతో మరింతగా అభివృద్ధి జరుగుతుంది..'' అని రేవంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, మైనంపల్లి రోహిత్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శంగా హైదరాబాద్

తెలంగాణ–2050 పేరిట రాష్ట్ర అభివృద్ధి కోసం త్వరలోనే మెగా మాస్టర్‌ప్లాన్‌ను రూపొందిస్తాం. దాన్ని ప్రజల ముందుంచి.. అభ్యంతరాలు స్వీకరిస్తాం. మొత్తం తెలంగాణ, హైదరాబాద్‌లను 360 డిగ్రీలలో అన్నివైపులా అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను దేశానికే ఆదర్శంగా నిలిపేలా చర్యలు చేపడతాం. హైదరాబాద్ పరిసరాల్లోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీలు అన్నింటినీ ఒకే గొడుకు కిందికి తెచ్చి అన్నివైపులా అభివృద్ధి జరిగేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. మెట్రో రైల్‌ను మరింతగా విస్తరిస్తాం. మురికికూపంగా మారిన మూసీ ఇక్కడి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుండటమేగాక నల్లగొండ జిల్లాలో 50–60 వేల ఎకరాల్లో పంటలను కూడా బలి తీసుకుంటోంది. దీన్ని ప్రక్షాళన చేయడంతోపాటు 55 కిలోమీటర్ల పొడవునా మూసీ రివర్‌ఫ్రంట్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తాం. ఇందుకు దాదాపు రూ.50వేల కోట్లు అవసరం. కేంద్రం నిధులు ఇచ్చి సహకరించాలి.

కాంగ్రెస్ పనులతోనే నగరానికి గుర్తింపు

కాంగ్రెస్ హయాంలో రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే హైదరాబాద్ నగర అభివృద్ధి జరిగింది. కాంగ్రెస్ నిర్మించిన ఔటర్‌రింగ్‌రోడ్, అంతర్జాతీయ విమానాశ్రయాల వల్లే ప్రపంచ చిత్రపటంలో హైదరాబాద్‌కు గుర్తింపు, ఐటీ–ఫార్మా రంగాల్లో లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తెలంగాణకు వస్తున్న ఆదాయంలో 70% వాటివల్లే సమకూరుతోంది.



మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలిస్తున్న సీఎం రేవంత్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

మహిళల పేరిటే ఇందిరమ్మ ఇళ్లు

రాష్ట్రంలో గత పదేళ్లలో నిరాదరణకు గురైన మహిళా సంఘాలకు జీవం పోస్తామని.. మహిళలను కోటీశ్వరులను చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. శనివారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయ ఐటీ కారిడార్‌లో స్వయం సహాయక సంఘాల సభ్యులతో రేవంత్ సమావేశమయ్యారు. మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు అందజేస్తామని చెప్పారు. ఈ నెల 11 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ పథకంలో ఇళ్లను మహిళల పేరు మీద ఇస్తామని చెప్పారు. స్కూల్ యూనిఫారాలు కుట్టడం, సోలార్ యూనిట్ల ఏర్పాటు వంటి బాధ్యత మహిళా సంఘాలకు అప్పగిస్తామన్నారు. 12న మహిళా సదస్సుకు భారీగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఇక్కడ మహిళా సంఘాల స్టాల్స్‌ను సందర్శించారు. వారివద్ద వినాయక విగ్రహాన్ని, బోన్సాయ్ మొక్కలను కొనుగోలు చేశారు. మహిళలతో సెల్ఫీలు దిగారు.



బైరామల్‌గూడ ఫ్లై ఓవర్ ఏరియల్ వ్యూ

బీఆర్ఎస్ టెంపరరీ పార్టీ

మళ్లీ వస్తుందో లేదో తెలియదు.. కాంగ్రెస్ ఎప్పటికీ ఉంటుంది: భట్టి

- మా నిర్ణయాలు శాశ్వత ప్రాతిపదికన ఉంటాయి
- కొండలు, గుట్టలకు రైతుబంధు ఇవ్వబోం
- వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ఉద్దేశం లేదు
- విద్యుత్ జీరో బిల్లులు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి
- ఉద్యోగులకు కచ్చితంగా ఒకటో తేదీన జీతాలు ఇస్తాం



సాక్షి, హైదరాబాద్: ''బీఆర్ఎస్ టెంపరరీ పార్టీ. కొంతకాలం ఉంది. మళ్లీ వస్తుందో లేదో తెలియదు. ఆ పార్టీ అధికారంలో ఉండగా ఎన్నికల కోసమే కరెంట్ ఇచ్చేది. కాంగ్రెస్ అలా కాదు. కొన్ని దశాబ్దాల పాటు అధికారంలో ఉంది. మరికొంతకాలం పాలిస్తుంది. ఎప్పటికీ ఉంటుంది. మాకు బాధ్యతలున్నాయి. ఎన్నికల కోసమే కరెంట్ ఇవ్వం. నిర్ణయాలన్నీ శాశ్వత ప్రాతిపదికతో ఉంటాయి..'' అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కరెంట్ కోతలు ఉంటాయన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణలను ఖండించారు. శనివారం భట్టి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు.

జీరో బిల్లు రాకుంటే మళ్లీ దరఖాస్తు..

నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్ వాడుతూ, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉండి, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారు కరెంట్ బిల్లు వచ్చినా కట్టాల్సిన అవసరం లేదని భట్టి చెప్పారు. అలాంటి వారిని బిల్లు కట్టాల్సిందిగా సిబ్బంది ఏమీ వేధించబోరన్నారు. వారు మళ్లీ ఎంపీడీవో, మున్సిపల్, జీహెచ్ఎంసీ కార్యాలయాలకు వెళ్లి దరఖాస్తులు సమర్పించాలని, తర్వాత ఈఆర్వో (ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయాల)లో ఆ వివరాలు అందించాలని సూచించారు. ఈ వివరాలను పరిశీలించి, జీరో బిల్లులు జారీ చేస్తామని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 40,33,702 కుటుంబాలకు జీరో బిల్లులు జారీ చేశామన్నారు. గృహజ్యోతి లబ్ధిదారుల ఎంపిక నిరంతరంగా జరుగుతుందని, కొత్త రేషన్‌కార్డుల జారీ తర్వాత అర్హులకు ఈ పథకం వర్తింపజేస్తామని తెలిపారు.

కచ్చితంగా ఒకటో తేదీన జీతాలు ఇస్తాం

భవిష్యత్తులో కూడా కచ్చితంగా ఒకటో తేదీన ఉద్యోగులు, పెన్షనర్లకు జీతాలు ఇస్తామని భట్టి విక్రమార్క చెప్పారు. పదేళ్లలో బీఆర్ఎస్ సర్కారు రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసి, రాష్ట్రాన్ని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకునే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఏఎన్ఎంలను ప్రాధాన్య జాబితాలో చేర్చి వేతనాలిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.40 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలేసి పోయిందని.. అందులో తొలుత రూ.10 లక్షలలోపు ఉన్న బిల్లులను క్లియర్ చేస్తున్నామని తెలిపారు.

యాదాద్రి, భద్రాద్రి.. కాళేశ్వరం లాంటివే..

యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాలు కాళేశ్వరం పథకం వంటివేనని.. వాటిలో ఉత్పత్తయ్యే విద్యుత్ తెలంగాణకు భారంగా మారుతుందని భట్టి ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే వేల కోట్లు ఖర్చుచేసినందున వాటిని వాడుకోవాలా, వదిలేయాలా అన్న దానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. రిజర్వాయర్లు, కాల్వలపై సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నామని, దీనిపై అధ్యయనం చేయిస్తున్నామని చెప్పారు. త్వరలో సంప్రదాయేతర ఇంధన వనరుల పాలసీ తెస్తామన్నారు. వచ్చే ఏప్రిల్, మే నెలల్లో విద్యుత్ డిమాండ్ ఏకంగా 16,500 మెగావాట్లకు చేరే అవకాశం ఉందని.. ఆమేర సరఫరాకు సిద్ధంగా ఉన్నామని భట్టి తెలిపారు. గత రెండేళ్లతో పోల్చితే ఈసారి రాష్ట్ర విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందన్నారు.

అక్రమ నియామకాలపై సమగ్ర నివేదిక కోరాం


జెన్‌కో, ట్రాన్స్‌కోలలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ నియామకాలపై సమగ్ర నివేదిక కోరామని భట్టి వెల్లడించారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇక సిరిసిల్ల విద్యుత్ సహకార సొసైటీ(సెస్)ని ఉత్తర డిస్కంలో విలీనం చేసే అంశంపై నివేదిక ఇవ్వాలని ఎస్పీడీసీఎల్ సీఎండీని కోరామని చెప్పారు.

కొండలు, గుట్టలకు రైతుబంధు ఇవ్వలేం

సాగు చేయకపోయినా కొండలు, గుట్టలున్న భూములకు గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిందని, ఇకపై అలా ఇచ్చేది లేదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సాగు చేసే రైతులకే ఈ పథకం కింద సహాయం అందుతుందని, సాగును ప్రోత్సహించడమే రైతు భరోసా లక్ష్యమని వివరించారు. ఇందిరాక్రాంతి పథం కింద వచ్చే ఐదేళ్లలో పొదుపు సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది టార్గెట్‌గా పెట్టుకున్నామని చెప్పారు. ఈనెల 12న వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ చేస్తామన్నారు.

'పాలమూరు' పునర్నిర్మాణానికి రూ.10 వేల కోట్లతో ప్రణాళికలు

- కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి
- కాంగ్రెస్ గ్యారంటీ పేరిట లేఖ విడుదల



సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్: 'కాంగ్రెస్ ఎప్పుడైనా విధానాలకు కట్టుబడి, లక్ష్యసాధన కోసం పనిచేసే పార్టీ. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తొలి మూడు నెలల్లోనే పాలమూరు పునర్నిర్మాణం కోసం రూ.10 వేల కోట్లకుపైగా వెచ్చించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. నారాయణపేట–కొడంగల్, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల, ప్రతిష్టాత్మక విద్య, వైద్య సంస్థల ఏర్పాటు, రోడ్లు, మౌలిక సదుపాయాల నిర్మాణం ఇలా ప్రతి రంగంలోనూ అభివృద్ధి పనులతో పాటు పథకాల అమలులో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు' అని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ హస్తం అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్టానం వివిధ రాష్ట్రాలకు సంబంధించి శుక్రవారం తొలివిడతగా 39 మంది ఎంపీ అభ్యర్థుల జాబితాను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా తన పేరును ప్రకటించినందుకు శనివారం కాంగ్రెస్ నాయకత్వానికి వంశీచంద్‌రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ.. మహబూబ్‌నగర్‌కు కాంగ్రెస్ గ్యారంటీ పేరిట లేఖ విడుదల చేశారు. రాష్ట్రంలో గత పదేళ్లుగా అధికారంలో ఉన్న పార్టీ నక్కజిత్తులతో పాలమూరు మోసపోయింది.. ఇదే కాలంలో కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ తెలంగాణనే కాదు, మహబూబ్‌నగర్‌నూ పట్టించుకున్న సందర్భం లేదు. ఆ పదేళ్ల నష్టాన్ని పూడుస్తూ, భవిష్యత్ వైపు నడిపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థమైన విధానంతో అడుగులు వేస్తోందని తెలిపారు. అందుకే అడుగడుగునా ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతుగా నిలుస్తున్నారని చల్లా పేర్కొన్నారు. పాలమూరు న్యాయయాత్రలో జనం గుండె చప్పుడు విన్నానని.. కరువు లేని మహబూబ్‌నగర్ ఆకాంక్షకు అనుగుణంగా జనం కోసం.. జలం కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రాజెక్టులు నిర్మించి, జలకళ తెచ్చి, విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతానని, అందరూ తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు.

త్వరలో సీఎం రేవంత్‌ను కలుస్తా

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వెల్లడి



ఎల్బీనగర్ (హైదరాబాద్): నియోజకవర్గ సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం బైరామల్‌గూడ ఫ్లైఓవర్ బ్రిడ్జిని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ...ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభం కావడం వల్ల ఎల్బీనగర్ ప్రాంతమంతా ఫ్రీ సిగ్నల్‌గా మారిందన్నారు. విజయవాడ వైపు, ఇటు శంషాబాద్ వైపునకు వెళ్లే వాహనాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డికి సుధీర్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ముకుందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు

గతేడాది 14 శాతం అధికంగా వర్షాలు పడ్డాయి

- కాళేశ్వరాన్ని నిర్లక్ష్యం చేయడంతోనే పొలాలు ఎండుతున్నాయి
- కేసీఆర్ సీఎం అయితే.. మేడిగడ్డలో రిపేరు చేసి నీళ్లు ఎత్తిపోసేవాడు
- ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే బోనస్ జీవో తేవాలి
- రాజన్నసిరిసిల్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు



వీర్నపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతున్న కేటీఆర్

సిరిసిల్ల: తెలంగాణలో పొలాలు ఎండుతున్నాయి.. మోటార్లు కాలుతున్నాయి.. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారక రామారావు విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడంతోనే కరువు వచ్చిందని ఆరోపించారు. రాజన్నసిరిసిల్ల జిల్లా వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రాల్లో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. లంకెబిందెలు ఉన్నాయని వస్తే ఉత్త మట్టికుండలే ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, లంకెబిందెల కోసం రాత్రిపూట గడ్డపార, తట్టలతో వెతికేవాళ్లను ఏం అంటారని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రాన్ని దొంగచేతిలో పెట్టారని ధ్వజమెత్తారు. ఈ ఏడాది కాలం లేక కరువు వచ్చిందంటున్నారని, కానీ గతేడాది 14 శాతం అధికంగా వర్షాలు పడ్డాయని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టును రిపేరు చేసి నీళ్లను ఎత్తిపోస్తే.. ఒక్క ఎకరం కూడా ఎండిపోయేది కాదన్నారు. అదే కేసీఆర్ ముఖ్యమంత్రి అయి ఉంటే.. మేడిగడ్డ వద్ద కుంగిపోయిన రెండు పిల్లర్లకు రిపేరు చేయించేవారన్నారు. దేశంలోని 5వేల టిప్పర్లను, 4వేల ప్రొక్లెయిన్‌లను తెప్పించి, కాంట్రాక్టర్‌తో మాట్లాడి రెండు నెలల్లో రిపేరు చేయించి నీళ్లు ఎత్తిపోసేవాడని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

రైతుల రుణమాఫీ ఏది ?

డిసెంబర్ 9వ తేదీన ప్రమాణ స్వీకారం చేయగానే రైతుల రూ.2లక్షల రుణాలను మాఫీ చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు ఎందుకు రుణమాఫీ చేయలేదని కేటీఆర్ ప్రశ్నించారు. రైతుబంధు ఎందుకు వేయలేదని నిలదీశారు. పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి ఎందుకు ఇవ్వలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే రైతులకు బోనస్ ఇచ్చే జీవోను తేవాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్‌ను నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతున్నారు

ఉద్యమ నాయకుడిని, తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను పట్టుకుని నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేగులు మెడలో వేసుకుంటా.. గొంతు కోస్తా.. లాగులో తొండలు వదులుతా అంటూ.. సీఎం రేవంత్‌రెడ్డి దారుణంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాజకీయాలు ఎన్నికల్లో చూసుకుందాం.. రైతులు చావకముందే కాళేశ్వరం ప్రాజెక్టును రిపేరు చేసి ఎండిపోతున్న పొలాలకు నీళ్లు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారులు కూడా కాంగ్రెస్ తొత్తుల్లాగా పని చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ముందే చెప్పారని మోసపోతే.. గోసపడతామని, గొర్రె కసాయి వాడిని నమ్మినట్లు కాంగ్రెస్‌ను నమ్మి గోసపడుతున్నారన్నారు. పోయిన చోటే వెతుక్కోవాలనే చందంగా పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

కలిసొచ్చిన కరీంనగర్ నుంచే బీఆర్ఎస్ శంఖారావానికి భారీ కసరత్తు

12న ఎస్ఆర్ఆర్ కాలేజ్ గ్రౌండ్స్‌లో బహిరంగ సభ

పార్టీ క్యాడర్‌లో జోష్, ప్రజల్లో నమ్మకం కలిగించే ప్రణాళిక	హాజరు కానున్న కేసీఆర్, ముఖ్య నేతలు	లక్ష మందికి పైగా జనం వస్తారని అంచనా



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు

సాక్షి, హైదరాబాద్: శాసనసభ ఎన్నికల్లో ఎదురైన ఓటమితో నిరాశా నిస్పృహల్లోకి వెళ్లిన పార్టీ యంత్రాంగంలో జోష్ నింపేందుకు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సమాయత్తమవుతున్నారు. శాసనసభ ఎన్నికల అనంతరం తుంటి ఎముక విరగడంతో ఆసుపత్రిలో చేరిన కేసీఆర్ ఇటీవలి కాలంలోనే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కేఆర్ఎంబీ పరిధిలోకి కృష్ణా ప్రాజెక్టులను అప్పగించే ప్రతిపాదనలకు వ్యతిరేకంగా నల్లగొండలో నిర్వహించిన బహిరంగసభకు మాజీ ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా హాజరైన ఆయన తరువాత తెలంగాణ భవన్‌లో జరిగిన పార్లమెంటరీ సమావేశాల్లో పాల్గొని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఇదే ఊపులో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లను గెలవడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఇటీవల పార్టీ కార్యాలయంలో జరిగిన కరీంనగర్, పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గాల సమావేశంలో కరీంనగర్ వేదికగా భారీ బహిరంగసభకు పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికలకు సమర శంఖారావం పూరిస్తూ ఈనెల 12న కరీంనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణలో లక్ష మందితో సభ నిర్వహించాలని నిర్ణయించారు.

పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేయడమే లక్ష్యంగా...

నల్లగొండలో నిర్వహించిన బహిరంగసభ కృష్ణా జలాల అంశంపైనే కాగా, కరీంనగర్ సభను మాత్రం ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధమనే వాయిస్‌ను జనంలోకి తీసుకెళ్లే ఉద్దేశంతో నిర్వహిస్తున్నారు. 2001లో పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి ఎన్నికల సభలను కరీంనగర్ నుంచే ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది. కలిసొచ్చిన ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానాన్ని ఇందుకు మరోసారి వేదికగా ఎంచుకున్నారు. ఈ సభకు సంబంధించి సన్నాహక సమావేశం శుక్రవారం జరగ్గా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై పార్టీ యంత్రాంగంలో జోష్ నింపే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రస్తావించగా, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెపుతారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాగా కరీంనగర్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్టులు, నాయకులపై కేసులు నమోదు అంశంపైన కూడా శుక్రవారం నాటి సమావేశంలో చర్చ జరిగింది.

పార్టీ నుంచి వెళ్లాలనుకునే వారికి భరోసా ఇవ్వడం పైనా...

బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన మూడు నెలల వ్యవధిలోనే రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి 39 మంది ఎమ్మెల్యేలు గెలిచినప్పటికీ, కొందరు పక్క చూపులు చూస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు వెంకటేశ్ నేత (పెద్దపల్లి), పి.రాములు (నాగర్‌కర్నూలు), బీబీ పాటిల్ (జహీరాబాద్) ఇప్పటికే వేరే పార్టీల్లోకి జంప్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా సిట్టింగ్‌లు భయపడుతున్నారని ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి పార్టీ అధిష్టానానికి సంకేతాలు ఇవ్వగా, మల్కాజిగిరి నుంచి తమ కుటుంబ సభ్యులెవరూ పోటీలో ఉండరని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శుక్రవారం కేటీఆర్‌ను కలిసి చెప్పారు. దీంతో పార్టీ బలంగా ఉందనే సంకేతాలు ఇచ్చేందుకు కరీంనగర్‌లో భారీ బహిరంగ సభతో సత్తా చాటాలని నిర్ణయించారు.

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మాజీ మంత్రి గంగుల

కరీంనగర్ ఎస్ఆర్ఆర్ గ్రౌండ్స్‌లో జరిగే సభకు సంబంధించిన ఏర్పాట్లన్నీ మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పర్యవేక్షిస్తున్నారు. కేటీఆర్ కూడా శుక్రవారం గ్రౌండ్స్‌కు వెళ్లి పరిశీలించారు. ఏయే నియోజకవర్గాల నుంచి ఎంత మంది జనం వస్తారో లెక్కలు వేసుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి లక్ష మందికి పైగా జనాలు ఎస్ఆర్ఆర్ గ్రౌండ్స్‌కు తరలివస్తారని ప్రాథమికంగా నిర్ణయించారు. ఇందుకోసం మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులకు బాధ్యతలు అప్పగించారు. సభను విజయవంతం చేసి బీఆర్ఎస్ సత్తాను మరోసారి చాటుతామని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ 'సాక్షి'కి చెప్పారు.



65 ఐటీఐల్లో స్కిల్ సెంటర్లు

టాటా గ్రూపుతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

- రూ.2,700 కోట్లతో 2024-25 నుంచి కొత్త ప్రాజెక్టు అమలు
- 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులతో నైపుణ్య అంతరాన్ని తగ్గించేలా బ్రిడ్జి కోర్సులు
- అధునాతన నైపుణ్య కేంద్రాలుగా ఐటీఐలను తీర్చిదిద్దే దిశగా..
- టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ.. హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు


సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఎంవోయూ పత్రాలు మార్చుకుంటున్న టాటా టెక్నాలజీ సంస్థ ప్రతినిధి పవన్ భగేరియా. చిత్రంలో మంత్రులు భట్టి, శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి తదితరులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ఐటీఐ కళాశాలలను అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా (స్కిల్లింగ్ సెంటర్లు) తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అడుగు ముందుకేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 65 ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో స్కిల్లింగ్ సెంటర్ల ఏర్పాటుకు టాటా టెక్నాలజీస్‌తో ఎంవోయూ కుదుర్చుకుంది. శనివారం సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో అధికారులు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉపాధి శిక్షణ శాఖ స్పెషల్ సీఎస్ రాణి కుముదిని, టాటా టెక్నాలజీస్ ప్రెసిడెంట్ పవన్ భగేరియాతో పాటు ఇతర ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విస్తరిస్తున్న పరిశ్రమల అవసరాలకు, ఇప్పుడున్న కోర్సులకు మధ్య భారీ అంతరముందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ అంతరాన్ని తగ్గించి యువతకు ఉపాధి అవకాశాలను అందించే కోర్సులు అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు చెప్పారు.

రూ.2,700 కోట్ల ఖర్చుతో ప్రాజెక్టు

రాష్ట్ర ప్రభుత్వం రూ.2700 కోట్ల ఖర్చుతో ఐటీఐలలో ఈ ప్రాజెక్టును అమలు చేస్తోంది. అవసరమైన వర్క్‌షాప్‌ల నిర్మాణం, యంత్రపరికరాల సామగ్రితో పాటు శిక్షణను అందించే ట్యూటర్ల నియామకాన్ని టాటా టెక్నాలజీస్ చేపడుతుంది. ప్రాజెక్టులో భాగంగా ఐటీఐలలో కొత్తగా 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులు ప్రవేశపెడతారు. అన్ని రంగాల్లో యువత ఉపాధి అవకాశాలందించే నైపుణ్య అభివృద్ధి కోర్సులను ఎంపిక చేశారు. ప్రతి ఏడాదీ వీటితో 9000 మందికి అడ్మిషన్లు కల్పిస్తారు. దాదాపు లక్ష మందికి షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా శిక్షణను అందిస్తారు. ఈ విద్యా సంవత్సరం (2024-25) నుంచే ఈ ప్రాజెక్టు అమలుకు సన్నాహాలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అక్టోబర్ నుంచి మొదలయ్యే అకడమిక్ సెషన్‌కు వర్క్ షాప్‌లను అందుబాటులో ఉంచాలని, సరిపడేంత మంది ట్యూటర్లను నియమించాలని ముఖ్యమంత్రి టాటా టెక్నాలజీ ప్రతినిధులకు సూచించారు. కేవలం శిక్షణనివ్వటమే కాకుండా యువతకు ఉపాధి కల్పించేందుకు క్యాంపస్ ప్లేస్‌మెంట్లపై దృష్టి పెట్టాలని, ప్రత్యేక ప్లేస్‌మెంట్ సెల్ ఏర్పాటుకు సహకరించాలని సీఎం రేవంత్ సూచించారు.

త్వరలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు

హైదరాబాద్‌ను స్కిల్ డెవలప్‌మెంట్‌హబ్‌గా తయారు చేసేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు తగిన నైపుణ్యాలను అందించేందుకు త్వరలోనే రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

నేడు బీజేపీ రెండో జాబితా?

- పెండింగ్ 8 ఎంపీ సీట్లపై కమలనాథుల కసరత్తు
- ఖమ్మం సీటుకు జలగం వెంకటరావు పేరు పరిశీలన



సాక్షి, హైదరాబాద్: బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల మలి జాబితా ఖరారు కసరత్తు ఊపందుకుంది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకుగాను ఇప్పటికే 9 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను ప్రకటించిన సంగతి తెలిసిందే. మిగిలిన 8 సీట్లకు సంబంధించి ఆదివారం రెండో జాబితాను ప్రకటించే అవకాశాలున్నాయి. ఢిల్లీలో జరిగే పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న 8 సీట్లలో కొన్నింటికి అభ్యర్థులను ప్రకటించ వచ్చునని పార్టీ వర్గాల సమాచారం.

జలగం భేటీలు కొలిక్కి వచ్చేనా

బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు శుక్రవారం ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం, బీజేపీ నేత కిరణ్‌కుమార్‌రెడ్డితో కలవగా, శనివారం బీజేపీ చేరికల కమిటీ కన్వీనర్ పొంగులేటి సుధాకర్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ భేటీల్లో పార్టీలో చేరికతో పాటు ఖమ్మం నుంచి పోటీ విషయంలో త్వరలోనే తన నిర్ణయం ప్రకటిస్తామని వెంకటరావు తెలియజేసినట్లు సమాచారం. ఖమ్మం లోక్‌సభ సీట్లో వెంకటరావును నిలిపే దిశగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సైతం చర్చలు జరిపినట్టు పార్టీ నాయకులు చెప్తున్నారు. మాజీ సీఎం జలగం వెంగళరావు కుమారుడిగా వెంకటరావుకు గుర్తింపు ఉందని.. దీనికితోడు వెలమ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిగా, గతంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవంతో ఎంపీగా పోటీ చేయిస్తే లాభిస్తుందని అంచనా వేస్తున్నారు. ఇక మహబూబాబాద్ ఎంపీ స్థానం నుంచి పోటీకి బీఆర్‌ఎస్ మాజీ ఎంపీ సీతారాంనాయక్ పేరు బీజేపీ పెద్దల పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది.

పాలమూరు సీటు డీకే అరుణకే?

మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పేరు దాదాపు ఖరారైందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మెదక్ సీటుకు మాజీ ఎమ్మెల్యే ఎం.రఘునందన్ రావు, అంజిరెడ్డి పోటీపడుతున్నారు. వరంగల్ నుంచి మాజీ డీజీపీ కృష్ణప్రసాద్, చింతాసాంబమూర్తి, కొండేటి శ్రీధర్.. నల్లగొండ నుంచి జి.మనోహర్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, జితేందర్ గుప్తా, రంజిత్‌యాదవ్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పెద్దపల్లి ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానం విషయానికొస్తే.. గత ఎన్నికల్లో పోటీచేసిన ఎస్.కుమార్‌తోపాటు గాయకుడు మిట్టపల్లి సురేందర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. రాష్ట్రంలోని మూడు ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లను మాదిగ సామాజికవర్గానికే కేటాయించడం ద్వారా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వం, బీజేపీ చిత్తశుద్ధిగా ఉన్నాయని చూపుకోవాలని భావిస్తున్నట్టు తెలిసింది.

రేవంత్, బాబుల మధ్య అదే చర్చ

బేగంపేట ఎయిర్‌పోర్టులో రెండు గంటలు భేటీ

- రేవంత్‌ను కలిసిన తరువాతే బాబు.. అమిత్‌షాను కలిశారు
- ఎన్నికల తరువాత రేవంత్‌ను బీజేపీలోకి తెస్తానని అమిత్‌షాకు బాబు మాటిచ్చారు
- బీఆర్‌ఎస్ నేతలు బాల్క సుమన్, క్రాంతికిరణ్, నరేందర్ ఆరోపణ


మీడియాతో మాట్లాడుతున్న బాల్కసుమన్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తన గురువు చంద్రబాబుతో రెండు గంటల పాటు బేగంపేట ఎయిర్ పోర్టులో చర్చలు జరిపారని బీఆర్‌ఎస్ నేతలు ఆరోపించారు. రేవంత్‌ను కలిసిన తర్వాతే చంద్రబాబు అమిత్ షాను కలిశారని వివరించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్‌ను బీజేపీ వైపు తీసుకొస్తానని చంద్రబాబు అమిత్ షాకు హామీ ఇచ్చారని ఆరోపించారు. రేవంత్‌కు చంద్రబాబు ఎంత చెబితే అంతే అని వారు విశ్లేషించారు. తెలంగాణ భవన్‌లో శనివారం మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్ ,క్రాంతి కిరణ్, నన్నపనేని నరేందర్, బీఆర్‌ఎస్ నేతలు దేవీప్రసాద్, రాకేష్ కుమార్, గట్టు రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. మోదీ వద్ద బీజేపీ సీఎంలకు దొరకని ప్రాధాన్యత కాంగ్రెస్ సీఎం రేవంత్‌కు దొరుకుతోందని, పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ బీజేపీతో జత కట్టడం ఖాయంగా కనిపిస్తోందని బీఆర్‌ఎస్ నేతలు అభిప్రాయపడ్డారు. మోదీని రేవంత్ పెద్దన్నగా సంభోధించిన తర్వాత వారిద్దరి బంధం బలపడిందని, పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ మరో ఏక్ నాథ్ షిండే, హిమంత్ బిశ్వశర్మగా మారుతారని ఆరోపించారు.

బాబు మాదిరిగానే రాష్ట్రంలో ఇప్పుడు మళ్లీ కరువు

చంద్రబాబు సీఎంగా ఉండగా తెలంగాణలో కరువు ఉండేదని, ఇప్పుడు చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక తెలంగాణలో మళ్ళీ కరువు వచ్చిందని వారు విమర్శించారు. రేవంత్ పత్రికల్లో ఇచ్చే అధికారిక ప్రకటనల్లో ఇప్పటికే మార్పు వచ్చిందనీ, ఉపముఖ్యమంత్రి భట్టి ఫొటో ప్రకటనల్లో అదృశ్యమయ్యిందన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ ప్రకటనల్లో అమిత్ షా, చంద్రబాబు ఉంటారని ఆరోపించారు. గతంలో చంద్రబాబు ఆదేశాల మేరకే తెలంగాణ ఉద్యమంపై రేవంత్ రైఫిల్ ఎక్కు పెట్టారని గుర్తు చేశారు. రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నరేంద్రమోదీ చేతిలో పెడుతున్న తీరును కాంగ్రెస్ శ్రేణులు గమనించాలన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత తెలంగాణలో ప్రభుత్వం మారుతుందని బీజేపీ నేతలు ఇస్తున్న ప్రకటనలు రేవంత్‌ను దష్టిలో పెట్టుకుని ఇస్తున్నవేనని బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, నేతలు ఆరోపించారు.

ఆరు గ్యారంటీలకు కాంగ్రెస్ తూట్లు

ప్రజాహిత యాత్రలో బండి సంజయ్


రామడుగులో ప్రజాహిత యాత్ర కార్యక్రమంలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎంపీ బండి సంజయ్

రామడుగు/గంగాధర: గత ఎన్నికల్లో అర్హులందరికీ ఆరు గ్యారంటీ పథకాలు వర్తింపజేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక ఆ పథకాలకు తూట్లు పొడుస్తోందని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ విమర్శించారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాల్‌రావుపేట, రామడుగు, శ్రీరాములపల్లి, తిర్మలాపూర్, షానగర్‌లో బండి సంజయ్‌కుమార్ శనివారం పర్యటించి, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రజాహిత యాత్రలో భాగంగా ప్రజలతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.106.04 కోట్లు వెచ్చించి రామగుండంలో పలు అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుంచి నిధులు తీసుకొస్తుందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీజేపీ అభ్యర్థులను ఎంపీలుగా గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు విడుదల చేయిస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, బీజేపీ రామడుగు మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, అనారోగ్యంతో బాధపడుతు న్న బీజేపీ నాయకుడు డబుల్‌కార్ రాజును బండి సంజయ్ పరామర్శించారు.

జీతాలివ్వడానికి డబ్బుల్లేవ్..

ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బండి సంజయ్ దుయ్యబట్టారు. గంగాధరలో చేపట్టిన ప్రజాహితయాత్రలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని గతంలో మాజీ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, పైసా ఇవ్వకుండా వారిని మోసం చేశారని ధ్వజమెత్తారు. సాగునీరు విడుదల చేయకపోవడంతో గంగాధర మండలంలో పంటలు ఎండిపోతున్నాయని, తక్షణం నీటిని విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీఆర్‌ఎస్, బీఎస్పీ పొత్తు ఉంటుంది

ఆర్.ఎస్. ప్రవీణ్ వెల్లడి


- మాయావతి ప్రకటనలో అర్థం వేరు..
- అసత్య ప్రచారాలు ఆపండంటూ ట్వీట్



సాక్షి, హైదరాబాద్: బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి చేసిన ట్వీట్ సారాంశాన్ని అర్థం చేసుకోకుండా చాలా మంది రకరకాల తప్పుడు ఊహాగానాలు చేస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 'గతంలో అనేక సార్లు మాయావతి మేము ఏ జాతీయ పార్టీలతో కానీ, ఎన్డీయే, ఇండియా కూటములతో కానీ పొత్తుపెట్టుకోమని చాలా స్పష్టంగా చెప్పారు. తాజాగా 'తృతీయ ఫ్రంట్' అని మీడియాలో వస్తున్న అసత్య కథనాల మీద అలాంటిదేం లేదని మాయావతి వివరణ ఇచ్చారు. ఉత్తర ప్రదేశ్‌లో కూడా ఒంటరిగా పోటీ చేస్తామని చెప్పారు. అంతే తప్ప వారు ఏ కూటమిలో లేని పార్టీలతో కలసి పనిచేయడం గురించి ప్రస్తావించలేదు. గతంలో మధ్యప్రదేశ్, పంజాబ్‌లో ఏ జాతీయ కూటమిలో లేని ప్రాంతీయ పార్టీలతో కలిసిసాగినట్టుగానే తెలంగాణలో కూడా రాబోయే పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి బీఎస్పీ, బీఆర్‌ఎస్ మధ్య పొత్తు కోసం ఇటీవల జరిగిన చర్చలకు బీఎస్పీ అధిష్టానం అనుమతి ఉంది. సీట్ల పంపకంపై స్పష్టత వచ్చే దాకా చర్చలు కొనసాగుతూనే ఉంటాయి. మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడిస్తాం. అసత్య ప్రచారాలను ఆపగలరు' అని ప్రవీణ్ కుమార్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

షాక్‌తో విలవిల్లాడి.. రైతుల సాయంతో ప్రాణం నిలుపుకుని

- స్తంభంపై జంపర్ మార్చబోయే క్రమంలో రైతుకు విద్యుదాఘాతం
- స్తంభంపైనే వేలాడుతూ విలవిల్లాడిన రైతు
- తోటి రైతుల సహకారంతో దక్కిన ప్రాణం


విద్యుత్ స్తంభంపై వేలాడుతున్న శ్రీనివాస్

నెక్కొండ(వరంగల్): నీటి మోటార్‌కు కరెంటు రాలేదని పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం ఎక్కి జంపర్ మార్చబోయే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. ఆ స్తంభంపైనే తలకిందులుగా వేలాడుతూ ప్రాణాపాయస్థితికి చేరిన అతడు తోటి రైతుల సాయంతో ప్రాణాలు దక్కించుకున్నాడు. వరంగల్ జిల్లా నర్సంపేట మండల పరిధి గొట్లకొండ శివారు అజ్మీరా మంగ్యానాయక్ తండా గ్రామంలో శనివారం జరిగిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. గ్రామ పరిధి దొడ్డితండాకు చెందిన ఇస్లావత్ శ్రీనివాస్ భార్య కవితతో కలిసి పంటచేను వద్దకు వెళ్లాడు. వరి పొలానికి నీరు పెట్టేందుకు వ్యవసాయ బావి వద్ద మోటారు ఆన్ చేయగా కరెంటు లేదు. గమనించిన శ్రీనివాస్ సమీపాన ఉన్న విద్యుత్ స్తంభం ఎక్కి జంపర్ మార్చుతున్న క్రమంలో ప్రమాద వశాత్తూ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. అతను స్తంభంపైనే తలకిందులుగా వేలాడుతుండటాన్ని చూసిన భార్య కవిత కేకలు వేసింది. అక్కడే ఉన్న తోటి రైతులు హుటాహుటిన అక్కడికి చేరుకుని విద్యుత్ సరఫరా నిలిపివేయించి శ్రీనివాస్‌ను కిందకు దింపారు. తీవ్రగాయాలైన అతడిని 108 వాహనంలో నర్సంపేటలోని జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

12న రాష్ట్ర మంత్రివర్గ భేటీ

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీపై నిర్ణయం
- ఆరు గ్యారంటీల అమలు, ఇతర హామీలపై చర్చ
- లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌కి ముందు కీలక నిర్ణయాలకు అవకాశం

సాక్షి, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ నెల 12న సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ నెల 13న లేదా ఆ తర్వాత ఏక్షణమైనా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ రానుందని ప్రచారం జరుగుతున్న తరుణంలో మంత్రివర్గం సమావేశం కానుండడం ప్రత్యేకత సంతరించుకుంది. ఎన్నికల షెడ్యూల్ వెల్లడైన మరుక్షణమే దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రానుంది. అంతకు ముందే మంత్రివర్గ సమావేశంలో పలు కీలకమైన నిర్ణయాలను తీసుకుని అమలుపరిచే అవకాశం ఉందని చెపుతున్నారు. గవర్నర్ కోటా కింద నామినేటెడ్ ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, కూర సత్యనారాయణను గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించగా, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ దానిని తిరస్కరిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను తాజాగా రాష్ట్ర హైకోర్టు కొట్టివేసి, మళ్లీ వారి అభ్యర్థిత్వాలపై పునః పరిశీలన జరపాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. గవర్నర్‌కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమేర్ అలీఖాన్‌ను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సైతం హైకోర్టు కొట్టివేసింది. ఈనేపథ్యంలో హైకోర్టు సూచనల మేరకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మళ్లీ కోదండరాం, ఆమేర్ అలీ ఖాన్‌ల పేర్లనే గవర్నర్‌కు ప్రతిపాదించే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల తీరుతెన్నులు, ఇతర పెండింగ్ హామీల అమలు, ఉద్యోగ నియామకాలు, జాబ్ కేలండర్.. తదితర అంశాలపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు.

ఉచితంగా భూములు క్రమబద్ధీకరించాల్సిందే

- చార్జీలు లేకుండా ఎల్‌ఆర్‌ఎస్ అమలు చేయాలి
- మీరిచ్చిన హామీలను నిజాయితీగా నెరవేర్చండి
- ఎల్‌ఆర్‌ఎస్ అంటే దోపిడీ అన్న మీరే ప్రజలనెందుకు దోస్తున్నారో వివరించాలి
- సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ



సాక్షి, హైదరాబాద్: ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను గౌరవిస్తూ ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్‌ఆర్‌ఎస్ పథకం కింద భూముల రెగ్యులరైజేషన్‌కు వెంటనే మార్గదర్శకాలను విడుదల చేయాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు డిమాండ్ చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ కింద దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల కుటుంబాలకు మేలు చేసే విధంగా ఉచిత ఎల్‌ఆర్‌ఎస్ మార్గదర్శకాలను విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు. స్వయంగా సీఎంతో పాటు ప్రస్తుత కేబినెట్ మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వంటి నేతలు ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా అమలు చేస్తామని ప్రజలకు పదే పదే హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎల్‌ఆర్‌ఎస్‌ను ఎద్దేవా చేస్తూ భవిష్యత్తులో బీఆర్‌ఎస్ ప్రభుత్వం మ్యారేజ్ రెగ్యులరైజేషన్ స్కీం కూడా తెస్తుందేమోనని స్వయంగా మీరే మాట్లాడారని రేవంత్‌రెడ్డికి కేటీఆర్ గుర్తు చేశారు. అలాంటి మీరు ఎల్‌ఆర్‌ఎస్‌ను ప్రజలపై భారం వేసేలా అమలుకు ఆదేశాలివ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క రూపాయి తీసుకోకుండా ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్‌ను అమలు చేస్తామని, నో ఎల్‌ఆర్‌ఎస్– నోబీఆర్‌ఎస్ అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గతంలో అన్న వ్యాఖ్యలను ఆ లేఖలో కేటీఆర్ ప్రస్తావించారు. ఎల్‌ఆర్‌ఎస్ రూపంలో ప్రభుత్వం ప్రజల రక్త మాంసాలను పీలుస్తోందని అప్పట్లో ప్రస్తుత మంత్రి సీతక్క అన్నారని, ఎల్‌ఆర్‌ఎస్ రద్దు చేయాలంట కోమటిరెడ్డి వెంకట రెడ్డి కోర్టుకు సైతం వెళ్లారని వివరించారు.

రూ. 20వేల కోట్ల భారం వేస్తారా?

ప్రజాపాలన, ప్రజా సంక్షేమం, గ్యారంటీల అమలు, హామీలు అమలు అంటూ విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్న మీరు, మీ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద మధ్యతరగతిపైన రూ.20వేల కోట్ల మేర ఎల్‌ఆర్‌ఎస్ చార్జీల భారం ఎలా వేస్తారు అని సీఎం రేవంత్‌రెడ్డిని కేటీఆర్ ఆ లేఖలో ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ ద్వంద్వ నీతికి, పరిపాలనలో, హామీల అమలులో డొల్లతనానికి అద్దం పడుతోందని నిందించారు. ప్రజల వద్ద నుంచి ఎల్‌ఆర్‌ఎస్ చార్జీలు వసూలు చేస్తే గతంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా చెప్పిన తప్పుడు మాటలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అందుకే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను, చెప్పిన మాటలను గుర్తు చేస్తూ తాము ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల తరుపున బాధ్యతను నిర్వహిస్తున్నట్లు కేటీఆర్ ఆ లేఖలో వివరించారు.





కొలువుదీరేది కొత్త విద్యా సంవత్సరంలోనే!

- గురుకుల విద్యా సంస్థల్లో నియమితులైన 9 వేల మంది టీచర్లు
- పలు కేటగిరీల్లో ఇప్పటికే నియామక పత్రాలు అందజేత
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మరో 20 శాతం మందికి పెండింగ్
- నాలుగైదు రోజుల్లో పార్లమెంటు ఎన్నికలకు మోగనున్న నగారా
- దీంతో లోక్‌సభ ఎన్నికల తర్వాతే పూర్తిగా నియామకపత్రాల పంపిణీ
- ఆ తర్వాత వెబ్ కౌన్సెలింగ్ నిర్వహణ, పోస్టింగులు



సాక్షి, హైదరాబాద్: సంక్షేమ గురుకుల విద్యా సంస్థల్లో కొత్తగా నియమితులైన టీచర్లు కొలువుదీరేందుకు మరి కొంతకాలం వేచి చూడాల్సిందే. ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (టీజీటీ), పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ), ఫిజికల్ డైరెక్టర్ (పిడీ), లైబ్రేరియన్, జూనియర్ లెక్చరర్ (జేఎల్), డిగ్రీ లెక్చరర్ (డీఎల్) కేటగిరీల్లో దాదాపు 9వేల మంది కొత్తగా ఉద్యోగాలు సాధించారు. పీజీటీ, లైబ్రేరియన్, ఫిజికల్ డైరెక్టర్ కేటగిరీల్లో ఎంపికైన దాదాపు 2 వేల మందికి గత నెలలో నియామక పత్రాలను సంబంధిత గురుకుల సొసైటీలు అందించాయి. అదేవిధంగా వారం క్రితం ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ కేటగిరీల్లో ఎంపికైన 5,193 మందికి నియామక పత్రాలు అందజేశారు. వాస్తవానికి ఈ మూడు కేటగిరీల్లో 6,600 మందికి నియామక పత్రాలు అందించాల్సి ఉండగా.. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ఆయా జిల్లాలకు చెందిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వలేదు. మరికొన్ని పోస్టులను సాంకేతిక సమస్యల కారణంగా పెండింగ్‌లో పెట్టారు. కాగా, కోడ్ తొలగిన వెంటనే పూర్తిస్థాయిలో నియామక పత్రాలు ఇస్తామని అధికారులు స్పష్టం చేశారు. కానీ మరో నాలుగైదు రోజుల్లో పార్లమెంటు ఎన్నికలకు షెడ్యూల్ వెలువడే అవకాశం ఉంది. దీంతో లోక్ సభ ఎన్నికలు ముగిసే వరకు గురుకుల టీచర్లు కొలువెక్కేందుకు అవకాశం లేకుండా పోతుంది.

సీనియారిటీ తారుమారు కాకుండా..

గురుకుల విద్యా సంస్థల్లో ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న వారు 7 వేలకు పైగానే ఉన్నారు. నియామక పత్రాలు అందుకున్న వారికి నిర్దేశించి మల్టీ జోన్లు, జోన్లు, జిల్లాల వారీగా పోస్టింగ్ ఇవ్వాలి. కానీ జిల్లా కేడర్ మినహా జోన్లు, మల్టీజోన్ కేడర్‌లకు చెందిన కేటగిరీల్లో పోస్టింగ్ ఇవ్వాలంటే ఆ పరిధిలోని ఉద్యోగులందరికీ ఒకేసారి కౌన్సెలింగ్ నిర్వహించాలి. జిల్లాస్థాయి కేడర్‌లో పోస్టింగ్ ఇస్తే ఇతర ఉద్యోగులకు పోస్టింగ్ పరంగా ఇబ్బంది లేనప్పటికీ సీనియార్టీలో భారీ వ్యత్యాసం వస్తుంది. విధుల్లో చేరిన తేదీతో సర్వీసును పరిగణిస్తుండగా.. ఎన్నికల కోడ్ తర్వాత పోస్టింగ్ తీసుకున్న వారు జూనియర్లుగా పరిగణనలోకి వస్తారు. దీంతో భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయనే ఉద్దేశంతో సొసైటీలు పోస్టింగ్ ప్రక్రియను వాయిదా వేశాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఈ నెలాఖరు వరకు ఉంటుంది. అంతలోపే పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడనుండగా.. ఆ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు నియామకపత్రాల అందజేతకు అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో ఎంపీ ఎన్నికలు ముగిసిన తర్వాత నియామక పత్రాలు పంపిణీ చేసి, తర్వాత కొత్తగా ఎంపికైన ఉద్యోగులందరికీ ఒకే దఫా కౌన్సెలింగ్ నిర్వహించేలా సొసైటీలు కార్యాచరణ సిద్ధం చేసుకున్నాయి. వెబ్ ఆధారిత కౌన్సెలింగ్ నిర్వహించిన తర్వాత మెరిట్ ఆధారంగా ఎంపిక చేసుకున్న పోస్టులు దక్కేలా సొసైటీలు సాంకేతిక ఏర్పాట్లను కూడా సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఈ ప్రక్రియ పూర్తయ్యే సరికి మే నెలాఖరు సమీపిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత జూన్ నెల నుంచి 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం కానుండటంతో కొత్త విద్యా సంవత్సరంలోనే కొత్త టీచర్లు కొలువుదీరుతారని చెపుతున్నారు.



దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు అనుగ్రహించెను.

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, మాఘ మాసం, **తిథి:** అమావాస్య ప.3.35 వరకు, తదుపరి ఫాల్గుణ శు.పాడ్యమి, **నక్షత్రం:** పూర్వాభాద్ర తె.3.48 వరకు (తెల్లవారితే సోమవారం), తదుపరి ఉత్తరాభాద్ర, **వర్జ్యం:** ఉ.11.29 నుండి 12.57 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.33 నుండి 5.21 వరకు, **అమృతఘడియలు:** రా.8.20 నుండి 9.48 వరకు.

సూర్యోదయం : 6.17
సూర్యాస్తమయం : 6.04
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

రాహుల్ గాంధీ (కాంగ్రెస్)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

భారత్ జోడో న్యాయ్ యాత్ర గుజరాత్‌లోకి ప్రవేశిస్తుండగా ఖర్గేజీ నుంచి నాకు ఫోన్ కాల్ వచ్చింది!

"రాహుల్ బాబూ! బాగున్నారా?" అని అడిగారు ఖర్గేజీ.

"ఖర్గేజీ! నేనిక్కడ కలిసిమెలసి జీవించడం లోని సౌభ్రాతృత్వాన్ని అనుభూతి చెందుతున్నాను..." అని చెప్పాను... నేను ఆల్రెడీ గుజరాత్‌కి రీచ్ అయ్యాను అనే అర్థంలో.

"ఓ... మేమంతా అనుకున్నట్లుగానే మీరు గుజరాత్‌లోకి ఎంటర్ అయిపోయారన్నమాట!" అన్నారాయన.

నేను నవ్వాను. "అయితే ఇది మీరొక్కరే అడిగిన ప్రశ్న కాదన్న మాట!" అన్నాను.

"అవును రాహుల్ బాబూ! అందరం కలిసి అడిగిన ప్రశ్న. సోనియాజీ, నేను, కేసీ వేణుగోపాల్, డీకే శివకుమార్, భూపేశ్ భగేల్, ఇంకా కొంతమందిమి ఢిల్లీలో కూర్చొని ఉండగా అడిగాం..." అన్నారు ఖర్గేజీ!

నేను మళ్లీ నవ్వాను.

"ఖర్గేజీ! నేను ఎప్పుడూ బాగానే కదా ఉంటాను. అయినా గుజరాత్ ఏమీ సింధ్



ప్రావిన్స్‌లోని కరాచీ కాదు. మోదీజీ ఏమీ మార్చి 4న ప్రమాణ స్వీకారం చేసిన పాక్ ప్రధాని కాదు. ప్రేమ యాత్రికుడికి ప్రేమే ఆతిథ్యంగా లభిస్తుంది. అది కరాచీ అయినా, గుజరాత్ అయినా..." అన్నాను.

ఖర్గేజీ నవ్వారు. "కానీ రాహుల్ బాబూ.. ఎలక్షన్ కమిషన్ మిమ్మల్ని... 'మోదీని ద్వేషించవద్దు' అని ఆదేశించింది కానీ, 'మోదీని ప్రేమించండి' అని మిమ్మల్ని ప్రేరేపించలేదు కదా..." అన్నారు.

"ప్రేమ గొప్పతనం అదే ఖర్గేజీ! ఎలక్షన్ కమిషన్ అయినా సరే... 'ద్వేషించవద్దు' అని ఆదేశించగలదు తప్ప, 'ప్రేమించవద్దు' అని శాసించలేదు..." అన్నాను.

ఖర్గేజీ మౌనంగా ఉండిపోయారు!

"చెప్పండి ఖర్గేజీ! ఎందుకు ఫోన్ చేసినట్లు? ఎందుకు మీరంతా కలిసి ఢిల్లీలో కూర్చున్నట్లు?" అని అడిగాను.

"వయనాడ్ మీకు ఇష్టమేనా రాహుల్ బాబూ..?" అని అడిగారు ఖర్గేజీ.

"ఇష్టం లేకనేం ఖర్గేజీ! అక్కడి క్లయిమేట్ బాగుంటుంది కదా. లోకల్ స్ట్రీట్ ఫుడ్ కూడా యమ్మీగా ఉంటుంది..." అన్నాను.

"అది కాదు రాహుల్ బాబూ! లోక్‌సభకు మళ్లీ వయనాడ్ నుంచే కంటెస్ట్ చేయడం నీకు ఇష్టమే కదా అని?"

ఆ గొంతు మామ్‌ది!!

"లవ్యూ మామ్..." అన్నాను.

"బ్లెస్ యూ రాహుల్" అన్నారు మామ్.

వెంటనే ఖర్గేజీ లైన్ లోకి వచ్చారు.

"రాహుల్ బాబూ... మీరు వయనాడ్‌లో నిలబడితే కనుక మీ పైన స్వర్గీయ కె. కరుణాకరన్ కూతురు పద్మజను కంటెస్ట్ చేయించాలని బీజేపీ చూస్తోంది. వయనాడ్‌లో సీపీఐ ఆల్రెడీ ఎ.రాజా సతీమణి యానీని నిలబెట్టేసింది. పద్మజ ఇరవై ఏళ్ల తర్వాత మొన్న గురువారమే కాంగ్రెస్‌ను వదిలి బీజేపీలోకి వెళ్లారు కనుక ఆమె కాంగ్రెస్ కిందే లెక్క. యానీ సీపీఐలో సీనియర్ లీడర్ కనుక, సీపీఐ మన ఇండియా కూటమి మెంబర్ కనుక యానీ కూడా మనమ్మాయే...' అన్నారు!

నేను నవ్వాను.

"ఇద్దరూ మనవాళ్లే కనుక మనవాళ్ల మీద పోటీ చేయటం మీకు ఇష్టమేనా అని నన్ను అడుగుతున్నారా? లేక, ఇద్దరూ మహిళలే కనుక మనవైపు నుంచి మహిళను ఎవర్నైనా నిలబెడదాం అని నాకు చెబుతున్నారా ఖర్గేజీ?" అని అడిగాను.

ఖర్గేజీ నవ్వారు.

"అదే ఆలోచిస్తున్నాను రాహుల్ బాబూ..." అన్నారు.

"అదే అంటే ఏంటి ఖర్గేజీ" అన్నాను.

"అదే రాహుల్ బాబూ... మీకు చెప్పాలా, లేక మిమ్మల్ని అడగాలా అని..." అన్నారు ఖర్గేజీ!!

నేను నవ్వి ఊరుకున్నాను.

చెప్పాలో, అడగాలో ఆయనకు మాత్రం తెలియకుండా ఉంటుందా?

స్నేహం కాదు, దాసోహం!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



ఇప్పుడున్న పరిస్థితులలో చంద్రబాబు స్నేహ హస్తాన్ని అందుకోవలసిన అవసరం బీజేపీకి ఉన్నదా? కామన్‌సెన్స్ ఉన్న వాళ్లెవరైనా లేదనే చెబుతారు. మూడోసారి కూడా ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాబోతున్నదని సర్వేలన్నీ చెబుతున్నాయి. ఎన్డీఏకు సవాల్ విసరడం కోసం కాంగ్రెస్ పార్టీ కుట్టించుకున్న 'ఇండియా' బొంత ప్రతిపక్షాలకు స్ఫూర్తినివ్వలేక పోయింది. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ సమరశీలతను కోల్పోవడం బీజేపీకి అయాచిత వరంగా మారింది. ఈ పరిస్థితు లలో తనకు ఏమాత్రం బలం లేని ఆంధ్రప్రదేశ్ నుంచి ఒకటి రెండు సీట్లు గెలిచి తీరవలసిన అవసరం బీజేపీకి లేదు.

ఈ ఎన్నికల్లో గెలవాల్సిన తక్షణ లక్ష్యంతోపాటు బీజేపీకి ఒక దీర్ఘకాలిక వ్యూహం కూడా ఉన్నది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ కాషాయ ధ్వజాన్ని రెపరెపలాడించడం కోసం అది వ్యూహాన్ని రూపొందించుకున్నది. ఇది బహిరంగ రహస్యం. తెలుగు రాష్ట్రాలకు సంబంధించినంత వరకు బీజేపీ తొలి టార్గెట్ తెలంగాణ. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గురి తప్పినా 14 శాతం ఓట్లను సమీకరించుకోగలిగింది. గెలిచే అవకాశాలున్నాయన్న వాతావరణాన్ని ఎన్నికల ముందు సృష్టించగలిగి ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓట్ల శాతం రెట్టింపు అయి వుండేదన్న అంచనా ఆ పార్టీకి ఉన్నది. ఈ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలను సాధిస్తామన్న అంచనాతో ఆ పార్టీ శ్రేణులున్నాయి. రాజకీయ పరిశీలకుల అభిప్రాయాలు కూడా ఈ అంచనాకు అనుగుణంగానే ఉన్నాయి.

తెలంగాణ ఏక్‌నాథ్ షిండే ఎవరో త్వరలోనే తేలిపోతుందని ఇటీవల లక్ష్మణ్ వంటి సీనియర్ బీజేపీ నేతలు కూడా వ్యాఖ్యానిస్తున్నారు. శివసేనలోని మెజారిటీ ఎమ్మెల్యేలను తనవైపు తిప్పుకొని బీజేపీ సహకారంతో గద్దెనెక్కిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఎపిసోడ్‌ను ఈ నాయకుల మాటలు గుర్తు చేస్తున్నాయి. మహారాష్ట్ర ప్రయోగాన్ని తెలంగాణలోనూ రిపీట్ చేయగలిగితే బీజేపీ తన లక్ష్యాన్ని దాదాపుగా చేరుకున్నట్టే! తెలంగాణ షిండేకు పార్టీ తీర్థప్రసాదాలను ఇవ్వడం ఆ తర్వాత ఒక లాంఛనం మాత్రమే!

లోక్‌సభ ఎన్నికల్లో కనీసం 8 సీట్లు బీజేపీ ఖాతాలో పడితే షిండే ప్రయోగం ప్రారంభం కావచ్చన్న అభిప్రాయం బలపడుతున్నది. ఈ ప్రయోగం విజయవంతం కావాలంటే బీజేపీకి తన సహకారం అవసరమనే ఒక ప్రతిపాదన చంద్రబాబు ద్వారా ఆ పార్టీ పెద్దలకు చేరింది. ఆ తర్వాతనే ఆంధ్రప్రదేశ్‌లో పొత్తుల కథ ముందుకు కదిలింది. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ బలహీనపడి, బీజేపీ బలం పుంజుకుంటే ముందుగా ముప్పు ముంచుకొచ్చేది కాంగ్రెస్‌కే! తెలంగాణ భవన్‌లో స్విచాఫ్ చేస్తే గాంధీ భవన్‌లో చీకటి కమ్ముతుందన్నమాట!!

తెలంగాణలో ఏక్‌నాథ్ ఎఫెక్ట్‌కూ, ఆంధ్రప్రదేశ్‌లో పొత్తులకూ ఏమిటి లంకె? చంద్రబాబుకు బీజేపీ చేయగలిగిన ప్రత్యుపకారమేమిటి? బీజేపీ జతగూడితే చంద్రబాబు ఏపీలో గెలుస్తాడా? ఇటువంటి ప్రశ్నలు సహజంగా తలెత్తుతాయి. కేంద్రంలో ఎన్డీఏ కూటమి తిరిగి అధికారంలోకి రావడానికి తొంభై శాతం అవకాశాలున్నాయనుకుంటే ఏపీలో జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడానికి నూరు శాతం అవకాశాలున్నాయి. దేశవ్యాప్తంగా బీజేపీకి 40 శాతం ఓటర్ల మద్దతు కనిపిస్తుంటే, ఏపీలో వైసీపీకి 50 శాతానికి పైగా ఓటర్ల మద్దతు కనిపిస్తున్నది. డజన్‌కు పైగా జాతీయస్థాయి సర్వేలు దాదాపుగా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించాయి. బీజేపీకి ఈ విషయంపై స్పష్టమైన అవగాహన ఉన్నది. కానీ చంద్రబాబుకు బీజేపీతో పొత్తు ప్రాణావసరం. ఆయనకది జీవన్మరణ సమస్య.

ఎన్డీఏ కూటమి తరఫున 400 సీట్లు, 50 శాతం ఓట్లు సంపాదించి రికార్డు సృష్టించాలని బీజేపీ పెద్దలు కలలు కంటున్నారు. గడచిన ఎన్నికల్లో ఎన్డీఏకి 45 శాతం ఓట్లు లభించాయి. 1984లో ఇందిరాగాంధీ హత్యానంతరం ఏర్పడిన సానుభూతి ప్రభంజనంలో కాంగ్రెస్ పార్టీ 414 సీట్లు గెలిచింది. 49 శాతం ఓట్లకే పరిమితమైంది. ఎన్డీఏ కూటమి ఆ రికార్డుపై కన్నేసింది. అందుకోసం కలసిరాగల ప్రతి రాజకీయ పక్షాన్నీ తన దొడ్లో కట్టేసుకుంటున్న పరిణామాలు చూస్తూనే ఉన్నాము. చంద్రబాబు విజ్ఞప్తిని మన్నించడానికి అది ఒక కారణం కావచ్చు.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు మరో ప్రత్యామ్నాయం కూడా బీజేపీకి లేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో సఖ్యంగా ఉండే వైఖరిని జగన్‌మోహన్‌రెడ్డి అవలంబిస్తున్నప్పటికీ, సైద్ధాంతికంగా బీజేపీ భావజాలానికి, రాజకీయ కూటమికి దూరంగానే ఉంటున్నారు. రాజకీయ - సైద్ధాంతిక విభేదాలున్నప్పటికీ కేంద్రంతో సఖ్యంగా ఉండే వైఖరిని ఎంజీ రామచంద్రన్ నుంచి నవీన్ పట్నాయక్ వరకు పలువురు ముఖ్యమంత్రులు అవలంబించి వారి రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుకొచ్చారు. ఏపీ సీఎం జగన్‌దీ అదే వైఖరి. టీడీపీ వినతిని బీజేపీ నాయకత్వం అంగీకరించడానికి ఇది కూడా ఒక కారణం కావచ్చు.

లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కనీసం 8 సీట్లు బీజేపీ ఖాతాలో పడితే ఏక్‌నాథ్ షిండే ప్రయోగం ప్రారంభం కావచ్చన్న అభిప్రాయం బలపడుతున్నది. ఈ ప్రయోగం విజయవంతం కావాలంటే బీజేపీకి తన సహకారం అవసరమనే ఒక ప్రతిపాదన చంద్రబాబు ద్వారా ఆ పార్టీ పెద్దలకు చేరింది. ఆ తర్వాతనే ఏపీలో పొత్తుల కథ ముందుకు కదిలింది. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ బలహీనపడి. బీజేపీ బలం పుంజుకుంటే ముందుగా ముప్పు ముంచుకొచ్చేది కాంగ్రెస్‌కే! తెలంగాణ భవన్‌లో స్విచాఫ్ చేస్తే గాంధీ భవన్‌లో చీకటి కమ్ముతుందన్నమాట!!

తెలంగాణలో ఏక్‌నాథ్ ఎఫెక్ట్‌కూ, ఆంధ్రప్రదేశ్‌లో పొత్తులకూ ఏమిటి లంకె? చంద్రబాబుకు బీజేపీ చేయగలిగిన ప్రత్యుపకారమేమిటి? బీజేపీ జతగూడితే చంద్రబాబు ఏపీలో గెలుస్తాడా? ఇటువంటి ప్రశ్నలు సహజంగా తలెత్తుతాయి. కేంద్రంలో ఎన్డీఏ కూటమి తిరిగి అధికారంలోకి రావడానికి తొంభై శాతం అవకాశాలున్నాయనుకుంటే ఏపీలో జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడానికి నూరు శాతం అవకాశాలున్నాయి. దేశవ్యాప్తంగా బీజేపీకి 40 శాతం ఓటర్ల మద్దతు కనిపిస్తుంటే, ఏపీలో వైసీపీకి 50 శాతానికి పైగా ఓటర్ల మద్దతు కనిపిస్తున్నది. డజన్‌కు పైగా జాతీయస్థాయి సర్వేలు దాదాపుగా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించాయి. బీజేపీకి ఈ విషయంపై స్పష్టమైన అవగాహన ఉన్నది. కానీ చంద్రబాబుకు బీజేపీతో పొత్తు ప్రాణావసరం. ఆయనకది జీవన్మరణ సమస్య.

ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ దీర్ఘకాలిక వ్యూహం ఫలించాలంటే వైసీపీ, టీడీపీల్లో ఏదో ఒక పార్టీ క్షీణించాలి. ఆ ఖాళీని మాత్రమే బీజేపీ ఆక్రమించగలదు. సాపేక్షంగా వైసీపీ యువ పార్టీ. పన్నెండేళ్ల వయసు. ఎదిగే దశ. యాభైశాతం ఓటుతో బలంగా ఉన్నది. పైగా అధికారంలో ఉన్నది. టీడీపీ అధినేతతో పోల్చితే వైసీపీ అధినేత వయసు పాతికేళ్లు తక్కువ. పాలనా సంస్కరణలు అమలు చేస్తూ, సామాజిక విప్లవాలను ఆవిష్కరిస్తూ, సరికొత్త శక్తులను పార్టీ నిర్మాణంలోకి సమీకరించుకున్నది. ఇప్పుడు మండే నెత్తురుతో ఆ పార్టీ ఇంజన్ నడుస్తున్నది. ఇందుకు భిన్నంగా టీడీపీ పరిస్థితి కనిపిస్తున్నది. చంద్రబాబుకు వృద్ధాప్యం మీదపడింది. ఉపన్యాసాల్లో ఒక మాటకు బదులు మరో మాట చెబుతున్నారు. పార్టీలోకి కొత్త తరం రావడం లేదు. వచ్చినా ఒక సామాజిక వర్గం నుంచే వస్తున్నారు.

పార్టీ నాయకత్వం బాగా బలహీనపడింది. అధినేత సొంత కొడుకుతో పాటు, బావమరిది కూడా అప్రయోజకులుగా ముద్ర పడ్డారు. ఆ కారణంగానే బాబు జైల్లో పడ్డప్పుడు అసలు వారసులకంటే పవన్ కల్యాణ్ ఎక్కువ వీరంగం వేశారు. పార్టీ క్షీణదశతో పాటు చంద్రబాబుపై వస్తున్న అవినీతి ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. చంద్రబాబు పార్టీని గుప్పెట్లోకి తీసుకొని నెమ్మదిగా దాని స్థానాన్ని ఆక్రమించే ప్రయత్నాలు బీజేపీ చేయవచ్చు. గతంలో పలుమార్లు అవకాశవాద పొత్తులతో బీజేపీని దగ్గరకు తీసుకొని, దాన్ని ఎదగనీయకుండా బాబు నిర్వీర్యం చేశాడు. ఇప్పుడు దానికి బీజేపీ ప్రతీకారం తీర్చుకోవచ్చు. ఈసారి చంద్రబాబుకు బీజేపీతో పొత్తు ధృతరాష్ట్ర కౌగిలి కాబోతున్నది.

ఏదో అద్భుతం జరగకపోతుందా? ఈ ఒక్కసారికి సూర్యుడు పడమటి కొండపై ఉదయించకపోతాడా? అనే ఆశ చంద్రబాబు, రామోజీ అండ్ గ్యాంగ్‌లో మిణుకుమిణుకుమంటున్నది. వారు తప్ప వివేకవంతులెవరూ ఈసారి జగన్‌మోహన్ రెడ్డి ఓడిపోతాడని భావించడం లేదు. సర్వేలు మాత్రమే కాదు. క్షేత్ర వాస్తవికత కూడా అందుకు భిన్నంగా లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలోని పెత్తందారీ పోకడల కీళ్లు విరిచిన నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి. ఫలితంగా బలహీన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున రాజకీయ స్రవంతిలోకి ప్రవేశిస్తున్నారు. ఒకటి కాదు, రెండు కాదు వరసగా మూడుసార్లు జగన్ సభలకు లక్షోపలక్షలుగా జనం హాజరయ్యారు. నేడు నాలుగో సభ పోటెత్తుతున్నది. రాజకీయ సభలకు ఈ స్థాయిలో జనం హోరెత్తడం వర్తమాన భారతంలో ఇంకెక్కడా మనకు కనిపించదు. వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభంజనానికి ఇంతకంటే రుజువేమి కావాలి?

మరోసారి అధికారం దూరం కాబోతున్నదన్న ఏడుపే కాదు, చేసిన పాపాలు శాపాలై కేసుల రూపంలో వెంటాడబోతున్నాయన్న భయం బాబు, రామోజీలను నిద్రపోనీయడం లేదు. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో అరెస్టయిన బాబు ఇప్పుడు బెయిల్‌పై బయటకొచ్చారు. 'ముసలివాణ్ణి, ఆరోగ్యం బాగాలేదు, దయచూడండ'ని కోర్టువారిని బతిమాలుకొని బయటకొచ్చి తిరుగుతున్నారు. అమరావతి ప్రాంతాల ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన 1500 ఎకరాల అసైన్డ్ భూమిని కొల్లగొట్టిన కేసు తలపై వేలాడుతున్నది. ఇన్నర్ రింగ్ రోడ్డును స్వప్రయోజనాల కోసం అష్టవంకర్లు తిప్పిన కేసు. నిబంధనలను అటకెక్కించి ఫైబర్‌నెట్‌ను బినామీకి అంటగట్టిన కేసు. చేలాగాళ్ల డిస్టిలరీలకు అడ్డగోలు అనుమతులిచ్చిన కేసు. ఇసుక కుంభకోణంలో పదివేల కోట్లు దోచేసిన కేసు... ఇలా వరుసగా అనేకం చంద్రబాబును వెన్నాడుతున్నాయి.

ప్రతి కేసులోనూ చంద్రబాబు మీద పలు సెక్షన్లు నమోదయ్యాయి. వాటిలో సీఆర్‌పీసీ 409 సెక్షన్ కింద నేరం రుజువైతే ప్రతి కేసులోనూ యావజ్జీవ కారాగార శిక్ష పడుతుంది. అవినీతి నిరోధక చట్టం 13 (2) రెడ్ విత్ 13 (1) సీ, డీ సెక్షన్ల కింద నేరం రుజువైతే ఒక్కో కేసులో పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉన్నది. 17ఏ సెక్షన్ సాయంతో తప్పించుకోవాలనే చంద్రబాబు ఎత్తు పారలేదు. ఆ సెక్షన్ చంద్రబాబుకు వర్తించదని సర్వోన్నత న్యాయస్థానం ఇప్పటికే స్పష్టం చేసింది. చంద్రబాబు మీద నమోదు చేసిన అభియోగాలకు స్పష్టమైన ఆధారాలున్నాయని విజయవాడ ఏసీబీ న్యాయస్థానం అభిప్రాయపడి రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ఆధారాలున్నందువలన కేసు కొట్టి వేయడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు కూడా పేర్కొన్నది. బాబుకు యావజ్జీవ కారాగార శిక్ష తప్పదు. హరిహర బ్రహ్మాదులొచ్చినా ఆపలేరు. కానీ బీజేపీ వాళ్లు ఆపగలరని

గత మూడు రోజులుగా యెల్లో మీడియాలో కామెడీ షో నడుస్తున్నది. చివరి రోజు స్వయంగా చంద్రబాబే టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఆ షోను కొనసాగించారు. 'బాబ్బాబూ! మాక్కొంచెం ఎక్కువ సీట్లు దానం చెయ్యవా ప్లీజ్...!' అని అమిత్ షా, నడ్డాలు బతిమాలుకున్నారట. 'ఛస్తే కుదరదు, ఇచ్చింది తీసుకోండి, ఎక్కువ సీట్లిస్తే మీరు గెలవరని బాబు గట్టిగా చెప్పారట! అంతే గాకుండా అనేక జాతీయ, అంతర్జాతీయ పరిణామాలను వారికి వివరించారట. ఆర్థికశాస్త్రాన్ని వారికి బోధించారట. చివరికి రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఈ పొత్తును కుదుర్చుకుంటున్నట్టుగా వివరించి షా, నడ్డాల కళ్లు తెరి పించారట! బాబు విషయ పరిజ్ఞానానికి వారు అబ్బుర పడిపోయారట. చివరికి బీజేపీ, జనసేనలకు కలిసి 8+30 సీట్లను బాబు అనుగ్రహించడంతో వారు సంతృప్తి చెందారట!

అమావాస్య తర్వాత సీట్ల పంపకాలను అధికారికంగా ప్రకటిస్తారట! ఆ తర్వాత మన యెల్లో మీడియా బాబు విజయోత్సవాలు పేరుతో వారోత్సవాలు నిర్వహిస్తుంది. జయజయ మహావీర మహాధీర ధౌరేయ....... వంటి గద్యాలను రోజుకొకటి చొప్పున వినవలసి రావచ్చు. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్‌లో పోటీ చేసే సీట్ల సంఖ్యపై బీజేపీ వారికి పెద్దగా ఆసక్తి లేదు. ఒక్క సీటు కూడా తాము గెలవబోవడం లేదనే విషయం వారికి స్పష్టంగా తెలుసు. వారి దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఒకటి రెండు సీట్లు కాదు. మొత్తం పార్టీయే వాతాపి జీర్ణం. రాజకీయ చరమాంకంలో కూడా చంద్రబాబు అండ్ కో ప్రదర్శిస్తున్న అతిశయాన్ని చూస్తే మాత్రం దిగ్భ్రాంతి కలుగుతున్నది. తాను కేసుల నుంచి బయట పడేందుకు కాళ్ల మీద పడి పొత్తు కుదుర్చుకున్నారని లోకమంతా తెలుసు. కానీ దానికి 'రాష్ట్ర ప్రయోజనాల కోసం' అనే ముసుగు వేయడం, దాన్ని యెల్లో మీడియా విస్తృతంగా ప్రచారంలో పెట్టడం మాత్రం ఏవగింపు కలిగిస్తున్నది.

చంద్రబాబు దింపుడుకళ్లం ఆశ. అందుకే వారి ముందు సాగిలపడ్డారు. ఇప్పుడు నడుస్తున్న కేసులే దడ పుట్టిస్తుంటే ముగిసిపోయిందనుకున్న ఐఎంజీ కేసు ముందుకొచ్చింది. సీబీఐ దర్యాప్తుకు మీరు ఆదేశిస్తారా? మమ్మల్ని ఆదేశించమంటారా అని ప్రభుత్వ న్యాయవాదిని న్యాయస్థానం ప్రశ్నించడం బాబు క్యాంపులో గుబులు రేకెత్తిస్తున్నది. ఒకవేళ దర్యాప్తుకు ఆదేశిస్తే అచ్చం అలాంటిదే సింగపూర్ ప్రైవేట్ కంపెనీలతో సీఆర్‌డీఏ కుదుర్చుకున్న స్టార్టప్ ఏరియా కుంభకోణం తెరమీదికొస్తుంది. దాని మీద విచారణ తప్పదు.

గత మూడు రోజులుగా యెల్లో మీడియాలో కామెడీ షో నడుస్తున్నది. చివరి రోజు స్వయంగా చంద్రబాబే టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఆ షోను కొనసాగించారు. 'బాబ్బాబూ! మాక్కొంచెం ఎక్కువ సీట్లు దానం చెయ్యవా ప్లీజ్...!' అని అమిత్ షా, నడ్డాలు బతిమాలుకున్నారట. 'ఛస్తే కుదరదు, ఇచ్చింది తీసుకోండి, ఎక్కువ సీట్లిస్తే మీరు గెలవర'ని బాబు గట్టిగా చెప్పారట! అంతేగాకుండా అనేక జాతీయ, అంతర్జాతీయ పరిణామాలను వారికి వివరించారట. ఆర్థికశాస్త్రాన్ని వారికి బోధించారట. చివరికి రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఈ పొత్తును కుదుర్చుకుంటున్నట్టుగా వివరించి షా, నడ్డాల కళ్లు తెరిపించారట! బాబు విషయ పరిజ్ఞానానికి వారు అబ్బురపడిపోయారట. చివరికి బీజేపీ, జనసేనలకు కలిసి 8+30 సీట్లను బాబు అనుగ్రహించడంతో వారు సంతృప్తి చెందారట!

అమావాస్య తర్వాత సీట్ల పంపకాలను అధికారికంగా ప్రకటిస్తారట! ఆ తర్వాత మన యెల్లో మీడియా బాబు విజయోత్సవాలు పేరుతో వారోత్సవాలు నిర్వహిస్తుంది. జయజయ మహావీర మహాధీర ధౌరేయ....... వంటి గద్యాలను రోజుకొకటి చొప్పున వినవలసి రావచ్చు. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్‌లో పోటీ చేసే సీట్ల సంఖ్యపై బీజేపీ వారికి పెద్దగా ఆసక్తి లేదు. ఒక్క సీటు కూడా తాము గెలవబోవడం లేదనే విషయం వారికి స్పష్టంగా తెలుసు. వారి దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఒకటి రెండు సీట్లు కాదు. మొత్తం పార్టీయే వాతాపి జీర్ణం. రాజకీయ చరమాంకంలో కూడా చంద్రబాబు అండ్ కో ప్రదర్శిస్తున్న అతిశయాన్ని చూస్తే మాత్రం దిగ్భ్రాంతి కలుగుతున్నది. తాను కేసుల నుంచి బయటపడేందుకు కాళ్ల మీద పడి పొత్తు కుదుర్చుకున్నారని లోకమంతా తెలుసు. కానీ దానికి 'రాష్ట్ర ప్రయోజనాల కోసం' అనే ముసుగు వేయడం, దాన్ని యెల్లో మీడియా విస్తృతంగా ప్రచారంలో పెట్టడం మాత్రం ఏవగింపు కలిగిస్తున్నది. చంద్రబాబుకు, రామోజీకి పడిసెం పడితే తెలుగు ప్రజలంతా తుమ్మాలన్నట్టుంది ఈ వ్యవహారం!

vardhelli1959@gmail.com

కూటమి నిజంగా బలహీన పడిందా?

ఇండియా కూటమి చీలిపోయిందంటూ ఇటీవల ప్రభుత్వ అనుకూల మీడియా తరచూ ప్రచారం చేస్తున్న విషయం అందరికీ విదితమే. ఇకపోతే ప్రధాని మోదీ ఇటీవల బీజేపీ వివిధ రాష్ట్రాల ముఖ్య నేతల సమావేశంలో మాట్లాడుతూ ఈసారి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మిత్ర పక్షాలను కలుపుకొని 400 సీట్లు గెలుస్తామని ఘంటాపథంగా చెప్పారు. దీన్నే ప్రామాణికంగా తీసుకొన్న వివిధ స్థాయుల్లోని బీజేపీ నాయకులూ బహుళ ప్రచారంలో పెట్టారు. అంతేకాకుండా జాతీయ స్థాయిలో మీడియా 'ఇండియా' కూటమి బలహీన పడిందంటూ బహుళ ప్రచారం చేస్తోంది. కానీ వాస్తవ పరిస్థితులు ఇందుకు కొంత భిన్నంగా ఉన్నాయి.

ఇటీవలనే ఉత్తరప్రదేశ్‌లో సమాజ్ వాదీ పార్టీ–కాంగ్రెస్ పొత్తు కుదుర్చుకున్నాయి. ఇక్కడ మొత్తం 80 పార్లమెంట్ స్థానాలు ఉండగా బీజేపీ గత ఎన్నికల్లో 62 స్థానాలు గెలుచుకుంది. ఇప్పుడు అక్కడ గతంలో గెలుచుకున్నన్ని స్థానాలు సంపాదించడం కష్టమని అంచనా. గతంలో సమాజ్ వాదీ పార్టీ, కాంగ్రెస్ విడివిడిగా పోటీ చేశాయి. అప్పుడు సున్నితమైన పుల్వామా అంశం తెరపైకి వచ్చి ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపాయి. కాబట్టి బీజేపీకి ఎక్కువ సీట్లు వచ్చాయి. అంతేకాకుండా ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ పరీక్షల పేపర్లు లీక్ కావటంతో యోగి ప్రభుత్వం ఆ పరీక్షలను రద్దుచేసి మళ్లీ నిర్వహిస్తానని ప్రకటించింది. దీంతో యాభై లక్షలమంది అభ్యర్థులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఈ ప్రభావం రానున్న ఎన్నికలపై పడనుందని అంటున్నారు. అక్కడ ముఖ్యమంత్రి యోగి క్షత్రియ కులానికి చెందినవాడు. బ్రాహ్మణుల్లో తమకు యోగి ప్రభుత్వంలో సరియైన ప్రాతినిధ్యం లేదనే భావన ఉండటంతో ఈసారి ఆయనకు వ్యతిరేకంగా వారు పనిచేయవచ్చు. ఇక ఎన్డీయేలో భాగస్వామి అయిన బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ తరచూ కూటములు మారటంతో ఆయన పలుకుబడి కుర్మీలలో బాగా తగ్గింది. ఈ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొంటే గతంలో బీజేపీకి వచ్చినన్ని సీట్లు ఈసారి రావనేది రాజకీయ పరిశీలకుల భావన. ఈ సీట్లలో చాలావాటిని 'ఇండియా' కూటమే గెలుచుకుంటుందంటున్నారు.

ఇక బిహార్ విషయాని కొద్దాం. ముఖ్యమంత్రి నితీశ్ పిల్లిమొగ్గలతో మొత్తం ఎన్డీయే మీదే అక్కడి ఓటర్లలో వ్యతిరేకత బాగా ఏర్పడింది. ఇక్కడ ఈసారి లాలూప్రసాద్ పార్టీ ఆర్జేడీ బలం పుంజుకొంది. దీనికితోడు కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఈసారి అక్కడ కలిసి పోటీచేయాలనుకుంటున్నారు. ఇది 'ఇండియా' కూటమికి ప్రయోజనం కలిగే అంశం. ఇక బెంగాల్‌లో మమతా ఒంటరి పోరేనంటోంది. అక్కడ త్రిముఖ పోటీ ఉండటంతో ప్రభుత్వ ఓట్లు చీలి టీఎంసీకి లబ్ధి చేకూరే అవకాశాలున్నాయి. రాజస్థాన్‌లో వసుంధరా రాజే తనను ముఖ్యమంత్రిగా చేయనందుకు రగిలిపోతోంది. ఆమె ఈసారి చురుగ్గా పనిచేయకపోవచ్చు.



ఇక ఈశాన్యరాష్ట్రాలలో ఈసారి మణిపుర్ గొడవలు బీజేపీకి నష్టం చేకూర్చనున్నాయి. హిమాచల్‌లో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడం 'ఇండియా' కూటమికి అనుకూలాంశం. కాంగ్రెస్–ఆప్ పొత్తు కుదుర్చుకున్నాయి కాబట్టి ఢిల్లీ, గోవా, గుజరాత్, హర్యానాలలో ఇండియా కూటమి మెరుగయ్యే అవకాశాలున్నాయి. మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేనలను చీల్చి బీజేపీ చేసిన రాజకీయాలు ఓటర్ల మనో ఫలకాలపై వ్యతిరేక ముద్ర వేసిందనే చెప్పాలి.

ఇక దక్షిణాదిలో... కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, గత బీజేపీ ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణలు బీజేపీ అవకాశాలను దెబ్బతీస్తున్నాయి. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో ఎన్డీయే ఖాతా తెరిచేది గగనమే. తెలంగాణలో గతంలో 4 స్థానాలు గెలవగా ఇప్పుడు వాటిని నిలబెట్టుకొని, మరిన్ని స్థానాలు కైవసం చేసుకోగలదా అన్నది చూడాలి.

బీజేపీ రామ్ లల్లా ప్రాణప్రతిష్ఠ ప్రజాబాహుళ్యంలోకి బాగా వెళ్లిందనీ, ఈసారి అదే అంశం బీజేపీకి అనుకూలాంశం అవుతుందని విశ్లేషకులు అంటున్నారు. రాహుల్ 'భారత్ జోడో న్యాయ యాత్ర'కు ఉత్తర భారతంలో విశేష ప్రజాదరణ లభిస్తున్నందున బీజేపీకి అది అననుకూల అంశమే అవుతుంది.

పైన పేర్కొన్న అనేక కారణాల వల్ల గత పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన స్థానాల కంటే 2024 ఎన్నికల్లో బీజేపీకి సీట్లు తగ్గవచ్చని రాజకీయ పరిశీలకుల అంచనా. అందుకే, ఆ పార్టీ తమ 'టార్గెట్ 400' అంటూనే, వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు పార్టీలతో పొత్తుకు దిగుతోందని విశ్లేషణ.

– డా॥ కె. సుధాకర్ రెడ్డి,
రిటైర్డ్ లెక్చరర్ ၊ 89850 37713

ఇన్ బాక్స్

లౌకికవాదాన్ని కాపాడుదాం!

త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో మనువాద శక్తులు గెలిస్తే మను స్మృతి మళ్లీ బుసలు కొడుతుంది. బాబాసాహెబ్ అంబేడ్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రమాదంలో పడుతుంది. లౌకికవాదం మంటగలుస్తుంది. అందుకే ప్రజలను జాగృతులను చేయడానికి సీపీఐ (ఎమ్ఎల్) రెడ్ స్టార్ నేడు (మార్చి 10న) నాగపూర్‌లో అఖిల భారత ఫాసిస్టు వ్యతిరేక ప్రజాసదస్సు నిర్వహిస్తోంది.

హిందూవాద శక్తుల పట్ల దేశ ప్రజలకు కొన్ని ప్రశ్నలు ఉన్నాయి. ఉదాహరణకు, 75 ఏళ్ల భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా పేదరికం, ఆకలి, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం గత 10 సంవత్సరాలలో ఎందుకు పెరిగి పోయాయని దేశ ప్రజలు అడుగుతున్నారు. దేశంలోని సామాన్య శ్రామిక ప్రజలు కరోనా కాలంలో ఎలాంటి ఉపశమనం లేకుండా వీధుల్లో పురుగులలాగా చనిపోతుంటే, కార్పొరేట్ల బ్యాంక్ బ్యాలెన్సులు ఎందుకు పెరిగాయి. ఈ ప్రశ్నలకు జవాబులు తెలుసుకునే హక్కు ప్రజలకు లేదా? రైతులు, యువకులు, మహిళల సంక్షేమం గురించి మాట్లాడే బీజేపీ ప్రభుత్వం... తిండి, బట్టలు, నివాసం వంటి సమస్యలపై పోరాడుతున్న రైతులు, కూలీలు, దళితులు, గిరిజనులు, విద్యార్థులు, మహిళలు, మైనార్టీల పట్ల ప్రత్యేకించి ముస్లింల పట్ల ఎందుకు వివక్షగా వ్యవహరిస్తోంది? ప్రజాస్వామ్య ఉద్యమానికి చెందిన వ్యక్తులను దేశద్రోహం పేరుతో తప్పుడు ఆరోపణలు చేసి జైలులో ఎందుకు పెడుతోంది? భావ ప్రకటనా స్వేచ్ఛ, జర్నలిస్టుల భద్రత విషయంలో భారతదేశం ప్రపంచంలోనే చివరి స్థానంలో ఉంది, ఎందుకు?

మొత్తమ్మీద చూస్తే స్వాతంత్ర్య పోరాట వారసత్వం నుంచి సంక్రమించిన విలువలు అంతరించిపోతున్నాయి. చరిత్రలో బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి తొత్తులుగా, తొత్తులుగా పనిచేసిన వారి పాలనలో దేశంలోని సామాన్య ప్రజలు మూలుగుతున్నారు. ఇలాంటి ఉక్కిరి బిక్కిరి పరిస్థితిలో, ప్రజాస్వామ్యం, శాంతి, రాజ్యాంగం, రిజర్వేషన్, లౌకికవాదం కోసం నిర్వహిస్తున్న అఖిల భారత ఫాసిస్ట్ వ్యతిరేక ప్రజాసదస్సును విజయవంతం చేయాలి.

– మన్నవ హరిప్రసాద్,
సీపీఐ (ఎమ్ఎల్) రెడ్ స్టార్ పొలిట్ బ్యూరో సభ్యుడు

వ్యవసాయ కార్పొరేషన్లపై ఏసీబీ నిఘా

భారీగా అక్రమాలు జరిగినట్టు సర్కారుకు ఫిర్యాదులు

- ఒక కార్పొరేషన్ ఎండీ ఆస్తి రూ.100 కోట్లకు పైనేనని అంచనా
- కార్పొరేషన్ల మేనేజర్లు, ఉద్యోగులకు విల్లాలు, ఎకరాలకొద్దీ భూములు
- ప్రభుత్వం మారినా చక్రం తిప్పుతున్న మాజీ చైర్మన్లు
- పలు టెండర్లలో అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు
- ఈ వ్యవహారంపై విచారణ చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం

సాక్షి, హైదరాబాద్: ఆయన వ్యవసాయశాఖలోని ఒక కార్పొరేషన్ ఎండీ.. టెండర్లు, పనుల్లో పెద్ద ఎత్తున కమీషన్లు దండుకుంటారని ఆరోపణలున్నాయి. ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టులు మొదలు అన్నింటిలోనూ వసూళ్లేనని.. ఆయన ఆస్తుల విలువ రూ.100 కోట్లకుపైనే ఉంటుందని అంచనా. ఆయన హైదరాబాద్‌లో ఒక కమర్షియల్ కాంప్లెక్స్, ఒక విల్లా, హైదరాబాద్ పరిసరాల్లో 30 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. దీనిపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.

- ఇదేశాఖలోని ఓ కార్పొరేషన్‌కు చెందిన జనరల్ మేనేజర్‌కు రెండు విల్లాలు, రెండు ప్లాట్లు, నగర శివారులో ఐదెకరాల ఫాంహౌస్ ఉందని సమాచారం. మరో కార్పొరేషన్‌కు చెందిన జనరల్ మేనేజర్‌కు ఒక విల్లా, రెండు ఖరీదైన ఫ్లాట్లు, ఐదుచోట్ల ఇళ్ల స్థలాలు, నగర సమీపంలో రెండెకరాల భూమి ఉన్నాయి. ఒక కార్పొరేషన్‌లోని డిప్యూటీ మేనేజర్ స్థాయి అధికారికి ఒక విల్లా, రెండు ఖరీదైన ఫ్లాట్లు, స్థలాలు ఉన్నాయి.
- ..వ్యవసాయశాఖ పరిధిలోని కార్పొరేషన్ల ఎండీలు, జనరల్ మేనేజర్లు, మేనేజర్లు, డిప్యూటీ మేనే జర్లపై వస్తున్న ఫిర్యాదుల్లోని అంశాలివి. దీనిపై దృష్టిపెట్టిన ఏసీబీ కొందరు పెద్ద ఎత్తున ఆస్తులు కూడ బెట్టినట్టు ప్రాథమికంగా గుర్తించినట్టు తెలిసింది. రెండు కార్పొరేషన్ల ఎండీలపై నేరుగా ఫిర్యాదులు అందడంతో.. ఏసీబీ అధికారులు లోతుగా పరిశీల న చేపట్టి, రికార్డులను పరిశీలిస్తున్నట్టు సమాచారం. అవసరమైతే ఆయా ఉద్యోగులను పిలిపించి విచారించేందుకు, సోదాలు చేపట్టేందుకు అవకాశాలు ఉన్నాయని ఏసీబీ వర్గాలు చెప్తున్నాయి. మరోవైపు ఆయా కార్పొరేషన్ల జనరల్ మేనేజర్లు, మేనేజర్లపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని వ్యవసా య ఉన్నతాధికారులు కూడా భావిస్తున్నారు.

> గత ప్రభుత్వంలో కొన్ని కార్పొరేషన్లకు చైర్మన్లుగా పనిచేసినవారు ఇప్పుడు మాజీలుగా మారినా కొత్త ప్రభుత్వంలో కూడా చక్రం తిప్పుతున్నారు. ఆయా కార్పొరేషన్ ఎండీలు, ఇతర మేనేజర్లు, ఉద్యోగులపై ఒత్తిడి చేస్తూ పనులు చేయించుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కొందరైతే పార్టీ మారి మళ్లీ ఇదే కార్పొరేషన్‌కు చైర్మన్‌గా వస్తామనీ బెదిరిస్తున్నట్టు సమాచారం. కొందరు ఇప్పటికీ కార్పొరేషన్ల డ్రైవర్లను వాడుకుంటున్నట్టు తెలిసింది. సదరు మాజీ చైర్మన్లతో కలసి అక్రమాలకు పాల్పడిన పలువురు ఎండీలు వారికి సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

ఇప్పటికీ చక్రం తిప్పుతున్న మాజీ చైర్మన్లు

ఐఏఎస్‌ల విచారణతో..

వ్యవసాయశాఖలోని 11 కార్పొరేషన్ల పరిధిలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేయిస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. అందుకోసం ఇద్దరు ఐఏఎస్‌లను విచారణ అధికారులుగా నియమించారు కూడా. దీంతో భారీగా దండుకున్న అధికారుల్లో దడ మొదలైంది. ప్రభుత్వ పెద్దలను ప్రసన్నం చేసుకుని, దీని నుంచి బయటపడేందుకు పలువురు ఎండీలు, జనరల్ మేనేజర్లు ప్రయత్నం చేస్తున్నట్టు తెలిసింది.

మార్క్‌ఫెడ్‌లో భారీగా ఉల్లంఘనలు!

వ్యవసాయశాఖ పరిధిలో మార్క్‌ఫెడ్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్, ఆయిల్‌ఫెడ్, ఆగ్రోస్, హాకా, టిస్కాబ్, సీడ్ కార్పొరేషన్ వంటి కీలక కార్పొరేషన్లు ఉన్నాయి. వీటిల్లో వందల కోట్లలో లావాదేవీలు జరుగుతుంటాయి. మార్క్‌ఫెడ్ లోనైతే ఏటా వేల కోట్ల రూపాయల టర్నోవర్ జరుగుతుంది. దానిద్వారానే రైతులకు ఎరువుల సరఫరా జరుగుతుంది. రైతుల పంటలను కూడా మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తుంది. ఇందుకోసం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకురావడం, రైతుల నుంచి కొన్న పంటలను విక్రయించాక వచ్చే డబ్బును బ్యాంకులకు తిరిగి చెల్లించడం జరుగుతుంది. అధికా రులు ఆయా లావాదేవీలను ప్రభుత్వ బ్యాంకుల్లో కాకుండా ప్రైవేట్ బ్యాంకులతో నిర్వహిస్తుండటంపై విమర్శలు న్నా యి. ఈ వ్యవహారంలో కమీషన్లు చేతులు మారుతు న్నట్టు ఆరోప ణలు న్నాయి.

ఎరువుల నుంచి గన్నీ బ్యాగుల దాకా..

ఎరువుల రవాణా టెండర్లు అధికారులకు వరాల జల్లు కురిపిస్తాయని.. రూ.వంద కోట్లకు పైబడి ఉండే ఈ టెండర్లను ఒకే కంపెనీకే వచ్చేలా నిబంధనలు రూపొందించి కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. తెలంగాణ ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటిదాకా ఒక్క కంపెనీకే టెండర్ దక్కుతూ వచ్చిందంటే పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చని వ్యవసాయశాఖ వర్గాలు చెప్తున్నాయి. ఇక గన్నీ బ్యాగుల టెండర్లలోనూ కొందరు అధికారులు కంపెనీల నుంచి కమీషన్లు అందుకుంటున్నారన్న సమాచారం ఉంది.

- 2019–20లో మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసిన మొక్కజొన్నను టెండర్ల ద్వారా తక్కువ ధరకు విక్రయించాల్సి రావడంతో దాదాపు రూ.1,200 కోట్లు నష్టం వాటిల్లింది. దీనికి సంబంధించి ఎండీ స్థాయి అధికారి నుంచి మేనేజర్ల వరకు కోట్లలో కమీషన్లు ముట్టినట్లు ఫిర్యాదులున్నాయి. మార్క్‌ఫెడ్‌కు రూ.3 వేల కోట్ల అప్పులుంటే, ఈ స్కాం వల్లే సగం అప్పు పేరుకుందని అధికారవర్గాలు చెప్తున్నాయి. అసలు పదేళ్లుగా మార్క్‌ఫెడ్ జనరల్ బాడీ సమావేశం జరగలేదంటే నిబంధనల ఉల్లంఘన ఏస్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చని అంటున్నాయి. మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగిరెడ్డి కాంగ్రెస్‌లో చేరి తన పోస్టును కాపాడుకుంటున్నారన్న చర్చ జరుగుతోంది.
- వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌లోనైతే జిల్లా మేనేజర్లు కూడా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులే ఉన్నారు. వీరిలో కొందరిని అడ్డుపెట్టుకొని పైస్థాయి అధికారులు ఇష్టారాజ్యంగా అక్రమా లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. ప్రైవేట్ గోదాములతో సంబంధాలు పెట్టుకుని.. వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌ను దివాలా తీయిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. కొన్ని పనులకు టెండర్లకు వెళ్లకుండా పాత వాటినే కొనసాగిస్తూ నష్టం కలిగిస్తున్నారని అంటున్నారు.
- ఆయిల్‌ఫెడ్‌లో సిద్దిపేట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణ అనుమతుల టెండర్‌ను తక్కువ ధరకు కోట్ చేసిన కంపెనీకి కాకుండా మరో కంపెనీకి ఇవ్వడం వివాదం రేపింది. కోర్టులో ఈ వివాదం ముగిసింది. కానీ ఈ వ్యవహారంలో కొందరు అధికారులు పాత్ర పోషించారని.. కోట్లు చేతులు మారాయని ఆరోపణలు ఉన్నాయి.
- నిబంధనలకు విరుద్ధంగా ఆయిల్‌ఫెడ్‌లో రూ.కోటిన్నర, వేర్‌హౌజింగ్ కార్పొరేషన్‌లో రూ.కోటి మొత్తాన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల కింద కేటాయించారు.
- హాకాలో శనగల కొనుగోలు వ్యవహారం విమర్శలకు దారితీసింది. ఇందులో ఎండీ పాత్ర కంటే అప్పటి ఒక ప్రజాప్రతినిధి జోక్యమే అన్ని విధాలుగా హాకాను భ్రష్టుపట్టించిందనే విమర్శలున్నాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి శనగలు సరఫరా చేసే బాధ్యత తీసుకొని వాటిని వినియోగదారులకు కాకుండా వ్యాపారులకు కమీషన్లకు అమ్ముకున్నారన్న ఆరోపణలున్నాయి.
- ఇక ఆగ్రోస్‌ను పెద్దగా అభివృద్ధి చేయలేదన్న విమర్శలున్నాయి. ఇందులో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి కూడా లేదు. వ్యవసాయ యాంత్రీకరణ అమలుకాకపోవడంతో ఆగ్రోస్ కునారిల్లిపోయింది.
- ఒక కార్పొరేషన్‌కు చైర్మన్‌గా పనిచేసిన ఒక ప్రజాప్రతినిధి తన పదవిని అడ్డుపెట్టుకొని రూ.500 కోట్ల దాకా వెనకేసుకున్నట్టు ఆరోపణలున్నాయి. అధికారం ద్వారా అనేక వ్యాపారాలు చేసి కమీషన్లు వసూలు చేశారని, అధికారులు తనకు నచ్చినట్టుగా వ్యవహరించేలా చేశాడని సమాచారం. అదే ఇప్పుడు సదరు కార్పొరేషన్‌ను బోనులో నిలబెట్టిందని అంటున్నారు.

మళ్లీ కారు.. కొడవలి!

బీఆర్ఎస్ వైపు వామపక్షాల చూపు

- లోక్‌సభ ఎన్నికల్లో కలిసివెళ్లే దిశగా అడుగులు
- బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు నేపథ్యంలో కొత్త పరిణామం
- కమ్యూనిస్టులకూ గులాబీ నేతల ఆహ్వానం
- ఇండియా కూటమిలో ఉన్నా కాంగ్రెస్ పట్టించుకోక పోవడంపై లెఫ్ట్ గుర్రు
- చెరో సీటు ఇస్తే చాలన్నా ఖాతరు చేయకపోవడంపై అసహనం
- కేరళ సీఎం విజయన్‌ను సీఎం రేవంత్ విమర్శించడం, ప్రధాని మోదీని ప్రశంసించడంపై ఆగ్రహం
- ఇప్పటికే బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐల మధ్య అనధికారిక మంతనాలు
- మునుగోడు ఉప ఎన్నికలో కలిసి ముందుకెళ్లిన పార్టీలు





సాక్షి, హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత్ రాష్ట్ర సమితితో కలిసి పనిచేసే దిశగా వామపక్షాలు అడుగులు వేస్తున్నాయి. బీజేపీ ఓటమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్న కమ్యూనిస్టు పార్టీలు.. అందుకు కలిసి వచ్చే అవకాశం ఉన్న, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఇటీవల బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ భేటీ అయిన సంగతి తెలిసిందే. కాగా వచ్చే ఎన్నికల్లో కలిసి పనిచేయాలని ఈ రెండు పార్టీలూ నిర్ణయించాయి. త్వరలోనే పొత్తుకు సంబంధించిన విధివిధానాలు, సీట్ల పంపకాలపై చర్చలు జరగనున్నాయి. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో ఓటమి పాలైన బీఆర్ఎస్, సార్వత్రిక ఎన్నికల్లో పైచేయి సాధించడం ద్వారా రాష్ట్రంలో తమ పట్టును నిరూపించుకోవాలనే పట్టుదలతో ఉంది. వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో విజయం సాధించి అధికార పార్టీకి సవాల్ విసరాలనే ఆలోచనతో ఉంది. ఈ నేపథ్యంలో కొందరు బీఆర్ఎస్ నేతల నుంచి కమ్యూనిస్టు పార్టీలకు కూడా పిలుపు వచ్చినట్లు తెలిసింది. తాము వచ్చి చర్చలు జరుపుతామని, అందుకు సుముఖమేనా అని బీఆర్ఎస్ వర్గాలు అడిగినట్లు కామ్రేడ్లు చెబుతున్నారు. ఇప్పటికే అనధికారికంగా లెఫ్ట్, బీఆర్ఎస్ మధ్య మంతనాలు జరుగుతున్నట్లు కమ్యూనిస్టు వర్గాలు పేర్కొంటున్నాయి.

కాంగ్రెస్‌తో కలిసి వెళ్లాలనుకున్నా..

వాస్తవానికి బీజేపీని ఓడించేందుకు 'ఇండియా' కూటమిలో భాగమైన కాంగ్రెస్‌తో, రాష్ట్రంలోనూ కలిసి వెళ్లాలని కమ్యూనిస్టు పార్టీలు భావించాయి. చెరో సీటు ఇస్తే చాలన్నట్టుగా సంకేతాలు పంపాయి. కానీ దేశవ్యాప్తంగా పొత్తులు కుదుర్చుకుంటూ, రాష్ట్రంలో సైతం ఇప్పటికే అభ్యర్థుల ప్రకటన ప్రారంభించిన హస్తం పార్టీ నుంచి ఇప్పటివరకు ఈ దిశగా ఎలాంటి చొరవా, కదలిక లేకపోవడం వామపక్షాలను ఆగ్రహానికి గురి చేస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్‌తో పొత్తు ఆలోచనలో లెఫ్ట్ పార్టీలు ఉన్నట్టు తెలుస్తోంది.

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ పొత్తు

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌తో కలిసి వెళ్లాలని సీపీఐ, సీపీఎం భావించాయి. అయితే 'ఇండియా'కూటమికి కాంగ్రెస్ నేతృత్వం వహిస్తున్నందున వామపక్షాలతో జట్టు కట్టకూడదని బీఆర్ఎస్ నిర్ణయించింది. దీంతో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవాలని లెఫ్ట్ పార్టీలు నిర్ణయించాయి. అయితే సీట్ల విషయంలో తలెత్తిన వివాదం కారణంగా సీపీఎం ఒంటరిగానే 19 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసింది. సీపీఐ మాత్రం కాంగ్రెస్‌తో జతకట్టింది. ఒకే ఒక్క స్థానం కొత్తగూడెంలో పోటీ చేసి గెలిచింది. దీంతో లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌తో కలిసి వెళ్లాలని సీపీఐ నిర్ణయించుకోగా, ఇండియా కూటమి దృష్ట్యా సీపీఎం కూడా సుముఖంగానే ఉంది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటామని, చెరో స్థానం ఇస్తే చాలని కూడా రెండు పార్టీలు ఎప్పుడో ప్రకటించాయి. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ ఇప్పటివరకు ఈ విషయం పట్టించుకోలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా చివరివరకు పొత్తుపై తేల్చకుండా నాన్చారని, దానివల్ల తాము నష్టపోయామని సీపీఎం వర్గాలు అంటున్నాయి. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితే రావడంతో సీపీఎంతో పాటు సీపీఐ కూడా గుర్రుగా ఉన్నట్టు సమాచారం. అధికారంలోకి వచ్చాక తమ అవసరం లేదన్నట్లుగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని కమ్యూనిస్టు వర్గాలు ఆగ్రహంతో ఉన్నట్టు తెలుస్తోంది.

విజయన్‌పై రేవంత్‌రెడ్డి విమర్శలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల కేరళ వెళ్లారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కొన్ని వ్యాఖ్యలు చేశారు. విజయన్ హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలవడాన్ని, కేంద్రంలోని బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన సభలో కేసీఆర్ ఆహ్వానం మేరకు పాల్గొనడాన్ని రేవంత్ తప్పుపట్టారు. ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతిపరుడని, ఆయనను కలిసిన విజయన్ కూడా అవినీతిపరుడని, అందుకే కేసీఆర్‌ను కలిశారంటూ నోరు పారేసుకున్నారు. ఈ వ్యాఖ్యలపై సీపీఎం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రేవంత్ వ్యాఖ్యలు బాధ్యతారహితమని పేర్కొంటూ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఏకంగా ఒక ప్రకటనే విడుదల చేశారు. 'ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మరొక రాష్ట్రానికి వెళ్ళినప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడం సంప్రదాయమన్న విషయం రేవంత్‌రెడ్డికి తెలియదా? కేంద్ర ప్రభుత్వ విధానాల మీద పోరాడే క్రమంలో కేసీఆర్ ఆహ్వానం మేరకు సభలో పాల్గొని విజయన్ ఏమి మాట్లాడారో సీఎం మరచిపోవడం ఆశ్చర్యకరం. దేశ రాజకీయాల్లో ప్రస్తుతం సీపీఎం పాత్ర ఏమిటో కూడా మరచిపోయి, బాధ్యత మరచి, తప్పుడు ఆరోపణలు చేశారు..'అంటూ ఘాటుగా ధ్వజమెత్తారు. కాగా అప్పట్నుంచే వామపక్షాలు కాంగ్రెస్‌పై వామపక్షాలు ఒకింత అసహనంతో ఉన్నాయి.

ప్రధాని మోదీని ప్రశంసించిన సీఎం

ఇది చాలదన్నట్టు ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రానికి వచ్చినప్పుడు సీఎం రేవంత్ ఆయనతో కలిసి సభలో పాల్గొనడం, అంతేకాకుండా ప్రధానిని ప్రశంసిస్తూ మాట్లాడటం, పెద్దన్న మోదీ అంటూ సంబోధించడాన్ని కామ్రేడ్లు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి మధ్య మంచి సంబంధాలు ఉండొచ్చు కానీ రాజకీయ విభేదాలు మరిచి పొగడడం ఎంతవరకు సమంజసం అని అంటున్నారు. తమతో పాటు బీజేపీతో ప్రధానంగా పోరాడేది కాంగ్రెస్ పార్టీయేనన్న విషయాన్ని మరిచి రేవంత్‌రెడ్డి వ్యవహరించారని కమ్యూనిస్టులు అంటున్నారు. రేవంత్ రెడ్డి సైతం బీజేపీపై గట్టిగా పోరాడాల్సింది పోయి మెతక వైఖరితో ఉన్నారని భావిస్తున్నారు. ఈ పరిస్థితులన్నీ పరిగణనలోకి తీసుకుని బీఆర్ఎస్‌తో కలిసి వెళ్లే ఆలోచనలో లెఫ్ట్ పార్టీలు ఉన్నట్టు సమాచారం. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మునుగోడు ఉప ఎన్నికలో కూడా ఈ మూడు పార్టీల శ్రేణులు కలిసి పని చేసిన విషయాన్ని కొందరు నేతలు గుర్తు చేస్తున్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్

- జూన్ 1న ఇచ్చే మేనెల జీతంతో చెల్లింపు
- ఏడేళ్ల బకాయిలు మాత్రం పదవీ విరమణ సమయంలో
- వడ్డీ లేకుండా ఆ బకాయిలు చెల్లింపు
- తాజాగా ప్రకటించిన ప్రభుత్వం



పీఆర్సీ ప్రకటన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలుపుతున్న ఆర్టీసీ ఉద్యోగులు. చిత్రంలో సజ్జనార్, పొన్నం ప్రభాకర్

సాక్షి, హైదరాబాద్: ఆర్టీసీ ఉద్యోగులకు అమలు చేయాల్సిన రెండు వేతన సవరణ బకాయిల్లో ఒకదాన్ని ప్రభుత్వం క్లియర్ చేసింది. 2017లో జరగాల్సిన వేతన సవరణకు సంబంధించి అప్పట్లో ప్రభుత్వం ఫిట్‌మెంట్ కాకుండా మధ్యంతర భృతితో సరిపెట్టింది. ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత దాన్ని అమలు చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం 21 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించింది. జూన్ ఒకటో తేదీన అందుకోబోయే మే నెల వేతనంతో దీని చెల్లింపు ప్రారంభం కానుంది. ఈ ఏడేళ్లకు సంబంధించిన బకాయిలను పదవీ విరమణ సమయంలో చెల్లించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. వడ్డీ లేకుండా బకాయిలను మాత్రమే చెల్లించనున్నట్టు స్పష్టం చేసింది.

ఇలా పేరుకుపోయి: రాష్ట్ర విభజనకు ముందు 2013లో వేతన సవరణ జరగాల్సి ఉండగా, నాటి విభజన హడావుడిలో ఉమ్మడి ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. రాష్ట్రం విడిపోయిన తర్వాత 2015లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని అమలు చేసింది. అప్పట్లో నాటి సీఎం కేసీఆర్ ఏకంగా 44 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆర్టీసీలో ప్రతి నాలుగేళ్లకోసారి వేతన సవరణ జరగాల్సి ఉంటుంది. 2013 వేతన సవరణ తర్వాత 2017లో, మళ్లీ 2021లో జరగాల్సి ఉంది. ఈ రెండూ అప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. 2017 వేతన సవరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మిక సంఘాలు 2018లో సమ్మె నోటీసు ఇచ్చాయి. అప్పటి ఆర్థిక పరిస్థితి సరిగా లేదన్న ఉద్దేశంతో ప్రభుత్వం దాన్ని అమలు చేయలేదు. కార్మిక సంఘాలతో చర్చించేందుకు నాటి మంత్రి కడియం శ్రీహరి ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది. పలు దఫాల చర్చల అనంతరం 16 శాతం మధ్యంతర భృతిని కమిటీ ప్రకటించింది. 2018 జూన్ నుంచి అది కొనసాగుతోంది. ఈలోపు 2021లో మరో వేతన సవరణ గడువు దాటిపోయింది. గత కొన్ని రోజులుగా కార్మిక సంఘాల నేతలు ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనంతోపాటు బకాయిల చెల్లింపుపై ఒత్తిడి చేస్తూ వస్తున్నారు. త్వరలో పార్లమెంటు ఎన్నికలు కూడా ఉండటంతో ప్రభుత్వం, ఒక వేతన సవరణను అమలు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం బస్‌భవన్‌లో ప్రకటించారు.

ఎంత పెరుగుతుందంటే..: గత ఆరేళ్లుగా 16 శాతం ఐఆర్‌ను లెక్కగడుతూ ఆర్టీసీ చెల్లిస్తోంది. ఇప్పుడు దాన్ని తొలగించి 21 శాతం ఫిట్‌మెంట్‌ను లెక్కగట్టి చెల్లిస్తారు. ఉద్యోగుల మూల వేతనంపై మాత్రమే ఐఆర్‌ను లెక్కిస్తారు. దీంతో ఆ పెరుగుదల తక్కువ గా ఉంటుంది. ఫిట్‌మెంట్‌ను మూలవేతనంతో పా టు కరువు భత్యం, ఇంక్రిమెంట్లపై లెక్కిస్తారు. దీంతో ఈ పెరుగుదల ఎక్కువగా ఉంటుంది. మొత్తంగా ఆర్టీసీపై రూ.418.11కోట్ల భారం పడనుందని అంచనా. కాగా, ఆర్టీసీ ఉద్యోగుల్లో 41.47 శాతం మంది కండక్టర్లు, 35.20 శాతం మంది డ్రైవర్లు, 5 శాతం మంది మెకానిక్‌లు, 3.34 శాతం మంది శ్రామిక్‌లున్నారు. వీరి వేతనాల్లో పెరుగుదల ఎలా ఉండబోతుందో పరిశీలిద్దాం.

	పదేళ్ల సర్వీసు	20 ఏళ్లు	30 ఏళ్లు
కండక్టర్	రూ.6,329	రూ.8,398	రూ.11,163
డ్రైవర్	రూ.6,846	రూ.9,193	రూ.12,387
మెకానిక్	రూ.6,756	రూ.8,304	రూ.9,624
శ్రామిక్	రూ.5,851	రూ.7,083	రూ.9,540
సూపర్‌వైజర్	రూ.8,467	రూ.12,011	రూ.14,314

డిపో మేనేజర్, ఆపైస్థాయి అధికారులకు రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు పెరుగుతుంది.

స్వాగతిస్తున్నాం: టీఎంయూ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి తెలిపారు. కార్మికులకు సంబంధించిన పే స్కేలు, బాండ్స్ డబ్బులు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్‌కు శనివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

గొప్ప నిర్ణయం: ఎన్ఎంయూ

ఆర్టీసీ ఉద్యోగుల వేతన సవరణ చేయడం గొప్ప నిర్ణయమని టీఎస్ఆర్టీసీ ఎన్ఎంయూ అధ్యక్షుడు పి.కమల్‌రెడ్డి, నరేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పీఎఫ్ వెంటనే చెల్లించాలని, డీఏ బకాయిల సమస్యను పరిష్కరించాలని కోరారు.

'30 శాతం అనుకుంటే.. 21 శాతమే ఇచ్చారు'

వేతన సవరణ 30 శాతం చేస్తుందనుకుంటే 21శాతంతో సరిపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణగౌడ్, సుద్దాల సురేశ్ ఆరోపించారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి పునరాలోచన చేయాలని కోరారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీగా నష్టం వాటిల్లింది

- ఎన్‌డీఎస్‌ఏ ద్వారా నష్టాన్ని అంచనా వేస్తున్నాం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్



సూర్యాపేట రూరల్: కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీ నష్టం వాటిల్లిందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నష్టం గుర్తించినప్ప టికీ అప్పుడు స్పందించలేదని, ఇప్పుడేమో నష్ట నివారణ, నీటి సరఫరాపై ఉచిత సలహా లు ఇస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. ఆయన శనివా రం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీసు భరోసా సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కాళేశ్వ రం ప్రాజెక్టుకు జరిగిన నష్టంపై రాజ్యాంగబద్ధ సంస్థ ఎన్‌డీఎస్‌ఏ (నేషనల్ డ్యాం సేఫ్టీ ఏజె న్సీ)తో విచారణ జరిపిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఎన్‌డీఎస్‌ఏ ఆధ్వర్యంలోని నిపుణుల బృందం ప్రాజెక్టు బ్యారేజీలను పరిశీలిస్తున్న దని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున వారికి కావాల్సి న సమాచారాన్ని అందించి పూర్తిగా సహకరిస్తున్నామన్నారు. త్వరలోనే ఎన్‌డీఎస్‌ఏ విచారణ అంశాలను వెల్లడిస్తామన్నారు.

కాళేశ్వరం ఇంజనీర్లకు.. క్రాస్ ఎగ్జామినేషన్!

- ఆమోదించిన డిజైన్ల ప్రకారమే బ్యారేజీలు కట్టారా?
- నిర్మాణంలో డిజైన్లను మార్చితే అప్రూవల్స్ తీసుకున్నారా?
- బ్యారేజీల డిజైన్, క్వాలిటీ, నిర్మాణంలోని ఇంజనీర్లు, కాంట్రాక్టర్లతో విడివిడిగా అయ్యర్ కమిటీ భేటీ
- సమాచారంలోని నిజాల నిర్ధారణ కోసం వేర్వేరు విభాగాలతో క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహణ

సాక్షి, హైదరాబాద్: 'బ్యారేజీలను డిజైన్ల ప్రకారమే కట్టారా. డిజైన్లను ఉల్లంఘించి ఏమైన పనులు చేశారా? నిర్మాణంలో డిజైన్లు మార్చితే ఆమోదం తీసుకున్నారా? సరైన ఇన్వెస్టిగేషన్లు చేశారా ? భూసార పరీక్షల కోసం డైమండ్ డ్రిల్లింగ్ చేశారా ? ప్లానింగ్ ఏ విధంగా చేశారు ? క్వాలిటీ సర్టిఫికెట్ల జారీకి ముందు పరీక్షలు జరిపారా? క్వాలిటీ, ఎగ్జిక్యూషన్ విభాగాలు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాయా? ..అంటూ కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణాల్లో పాల్గొన్న ఇంజనీర్లపై కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) రిటైర్డ్ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల డిజైన్లు, నిర్మాణంపై అధ్యయనం కోసం జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) ఈ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. గత రెండు రోజులుగా క్షేత్ర స్థాయిలో బ్యారేజీలను పరిశీలించిన నిపుణుల కమిటీ శనివారం మూడో రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6:40 గంటల వరకు జలసౌధలో నిర్మాణం(ఎగ్జిక్యూషన్), క్వాలిటీ కంట్రోల్, డిజైన్స్ విభాగాల ఇంజనీర్లతో పాటు నిర్మాణ సంస్థతో విడివిడిగా సమావేశమై బ్యారేజీల నిర్మాణంలో వారి పాత్రపై ప్రశ్నలను సంధించింది. ఒక విభాగం ఇంజనీర్లు అందించిన సమాచారంలో నిజానిజాలను నిర్ధారించుకోవడానికి మరో విభాగం ఇంజనీర్లకు సంబంధిత ప్రశ్నలు వేసి క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమైన 2016 నుంచి ఇప్పటి దాకా వాటి నిర్మాణంలో పాలుపంచుకున్న ఇంజనీర్లు, రిటైర్డ్ ఇంజనీర్లు, బదిలీ అయిన ఇంజనీర్లను కమిటీ ప్రశ్నించింది. కమిటీ ఇంజనీర్లను ప్రశ్నిస్తున్న సమయంలో నీటిపారుదల శాఖ ఈఎన్‌సీలు, ఇతర ఉన్నత స్థాయి అధికారులను సైతం లోపలికి అనుమతించలేదు.

డిజైన్లపై మరింత లోతుగా అధ్యయనం..

బ్యారేజీల నిర్మాణంలో కీలకమైన డిజైన్లపై మరింత లోతుగా అధ్యయనం చేయాల్సి ఉన్నందున వాటితో సంబంధం ఉన్న వారంతా సంబంధిత ఫైళ్లతో ఢిల్లీకి రావాలని చంద్రశేఖర్ అయ్యర్ ఆదేశించారు. భారీ సంఖ్యలో ఫైళ్లు, ఉద్యోగులను ఢిల్లీకి పంపించడం సాధ్యం కాదని, నిపుణుల కమిటీలో నుంచి ఎవరైనా మళ్లీ హైదరాబాద్‌కు వస్తే ఇంజనీర్లందరినీ పిలిపించి అవసరమైన ఇతర సమాచారాన్ని అందిస్తామని నీటిపారుదల శాఖ విజ్ఞప్తి చేయగా, అయ్యర్ సానుకూలంగా స్పందించారు.

కమిటీకి ఈఆర్టీ, జీపీఆర్ టెస్టుల నివేదికలు..

మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన 7వ బ్లాక్‌కి సంబంధించిన 20 రకాల సమాచారాన్ని గతంలో ఎన్డీఎస్ఏ కోరింది. తాజాగా నిపుణుల కమిటీ మొత్తంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన ఇదే 20 రకాల సమాచారాన్ని సమర్పించాలని కోరగా, నీటిపారుదల శాఖ అందించింది. దాదాపు 90శాతం సమాచారాన్ని వెంటనే నాలుగు బ్యాగుల్లో నింపి అప్పగించామని, వాటి బరువు 100 కేజీల కంటే ఎక్కువే ఉంటుందని అధికారవర్గాలు తెలిపాయి.

సాధ్యమైనంత త్వరగా మధ్యంతర నివేదిక ఇవ్వండి: ఈఎన్సీ(జనరల్) అనిల్

ప్రాణహిత నదికి ఏటా మే నుంచే వరదలు ప్రారంభమవుతాయని, బ్యారేజీలకి మరింత నష్టం జరగకుండా ఆ లోపే తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, మరమ్మతులను సూచిస్తూ సాధ్యమైనంత త్వరగా మధ్యంతర నివేదికను అందించాలని నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ(జనరల్) అనిల్‌కుమార్ నిపుణుల కమిటీకి విజ్ఞప్తి చేయగా, కమిటీ సానుకూలంగా స్పందించింది. నీటిపారుదల శాఖ అందించిన సమాచారంపై లోతుగా అధ్యయనం జరపడానికే కమిటీకి కనీసం నెల రోజుల సమయం పట్టనుందని అధికారులు అంటున్నారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ చట్టం ప్రకారం వేసిన డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానల్(డీఎస్ఆర్పీ) తయారుచేసిన నివేదికను ఎన్డీఎస్ నిపుణుల కమిటీకి అందించారు. అన్నారం, సుందిళ్లలో సీపేజీల కట్టడికి గ్రౌటింగ్ చేయాలని, మేడిగడ్డ బ్యారేజీ అప్/ డౌన్ స్ట్రీమ్ సీసీ బ్లాకులతో పాటు బ్యారేజీ కుంగిన చోట అదనంగా సీకెంట్ పైల్స్, స్టీల్ పైల్స్ వేసి... తాత్కాలికంగా మరమ్మతులు చేయాలని ఆ కమిటీ నివేదిక ఇచ్చింది. ఇక వానాకాలంలో బ్యారేజీల గేట్లన్నీ తెరిచే ఉంచాలని, వరదలన్నీ పూర్తిస్థాయిలో తగ్గాకే గేట్లు దించాలని కమిటీ గుర్తు చేసింది.

మాజీ ఈఎన్సీలు దూరం..

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములైన రిటైర్డ్ ఇంజనీర్లు సైతం నిపుణుల కమిటీ ముందుకు హాజరు కావాలని నీటిపారుదల శాఖ ఆదేశించగా, ఇద్దరు మాజీ ఈఎన్సీలు సి. మురళీధర్, నల్లా వెంకటేశ్వర్లు దూరంగా ఉన్నారు. నిపుణుల కమిటీ పిలిస్తే వస్తానని పూర్వ ఈఎన్సీ (జనరల్) సి.మురళీధర్ సమ్మతి తెలిపి... హైదరాబాద్‌లోనే అందుబాటులో ఉండగా, ఆరోగ్యం బాగాలేదని మాజీ రామగుండం ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు హాజరు కాలేదు.

కాంగ్రెస్‌ను ప్రశ్నించే హక్కు కవితకు లేదు: పుష్పలీల

సాక్షి, హైదరాబాద్: పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ప్రజల మేలును పట్టించుకోని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఇప్పుడు కాంగ్రెస్‌ను ప్రశ్నించే హక్కు లేదని మాజీ మంత్రి పుష్పలీల ధ్వజమెత్తారు. శనివారం గాంధీభవన్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ...లోక్‌సభ ఎన్నికల కోసం మహిళలకు సమాన హక్కులు కల్పించాలని కవిత కోరడం వింతగా ఉందన్నారు. జీవో నంబర్ 3పై కొంగ దొంగ జపం లాగా..మహాశివరాత్రి రోజు అబద్ధాల ధర్నా చేశారని ఆరోపించారు. దీనిపై కవిత సలహాలు తీసుకునే కర్మ కాంగ్రెస్‌కి పట్టలేదని పుష్పలీల చెప్పారు.

ఈసీ గోయల్ రాజీనామా



వెంటనే రాష్ట్రపతి ఆమోదం

- త్వరలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్
- ఆ ఏర్పాట్లలో గోయల్‌దే చురుకైన పాత్ర
- 2027 డిసెంబర్ దాకా పదవీకాలం
- అయినా అనూహ్య నిర్ణయం
- ఇటీవలే రిటైరైన మరో కమిషనర్ పాండే
- ఈసీలో మిగిలింది సీఈసీ రాజీవ్ కుమారే

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలు సమీపించిన వేళ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ ఆకస్మికంగా రాజీనామా చేశారు. శనివారం సాయంత్రం ఆయన రాజీనామా చేయడం, ఆ వెంటనే దాన్ని రాష్ట్రపతి ఆమోదించడం చకచకా జరిగిపోయాయి. గోయల్ పదవీకాలం 2027 డిసెంబర్ దాకా ఉంది. పైగా 2025 ఫిబ్రవరిలో కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ రిటైరయ్యాక గోయలే సీఈసీ కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మూడున్నరేళ్ల ముందే ఆయన రాజీనామా చేయడానికి కారణాలేమిటన్నది తెలియరాలేదు. మరో కమిషనర్ అనూప్ చంద్ర పాండే గత ఫిబ్రవరిలోనే రిటైరయ్యారు. ముగ్గురు సభ్యులతో కూడిన కేంద్ర ఎన్నికల సంఘంలో అప్పటినుంచీ ఒక స్థానం ఖాళీగానే ఉంది. ఇప్పుడు గోయల్ కూడా తప్పుకోవడంతో కేంద్ర ఎన్నికల సంఘంలో సీఈసీ కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే మిగిలారు.

కేంద్ర ఎన్నికల కమిషనర్లు రాజీనామా చేయడం ఇది తొలిసారేమీ కాదు. 2019 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన పలు కేసుల్లో ఈసీ తీసుకున్న నిర్ణయాలపై నాటి ఎన్నికల కమిషనర్ అశోక్ లావాసా తీవ్ర అసమ్మతి తెలిపారు. అనంతరం 2020 ఆగస్టులో రాజీనామా చేశారు.

తొలుత ఒక్కరే...

ఎన్నికల సంఘంలో తొలుత సీఈసీ ఒక్కరే ఉండేవారు. ఆయన అపరిమిత అధికారాలు చలాయిస్తున్నారన్న అభిప్రాయాల నేపథ్యంలో ఈసీలో మరో ఇద్దరు కమిషనర్లను నియమిస్తూ 1989లో కేంద్రం నిర్ణయం తీసుకుంది. అప్పట్నుంచి ఈసీ తీసుకునే నిర్ణయాల్లో మెజారిటీ అభిప్రాయమే చెల్లుబాటవుతూ వస్తోంది.

గోయల్ నియామకమూ వివాదమే...

అరుణ్ గోయల్ 1985 పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా ఆయన నియామకమూ వివాదాస్పదంగానే జరిగింది. 2022 నవంబర్ 18న గోయల్ స్వచ్ఛంద పదవీ విరమణ చేయగా అదే రోజు కేంద్రం ఆమోదించింది. ఆ మర్నాడే ఈసీగా నియమించింది. దీన్ని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఇదేం నియామకమంటూ విచారణ సందర్భంగా కోర్టు కూడా ఆశ్చర్యపోయింది. గోయల్ స్వచ్ఛంద పదవీ విరమణ, ఈసీ నియామక ఫైళ్లు మెరుపు వేగంతో కదలడం, మొత్తం ప్రక్రియ 24 గంటల్లోపే పూర్తవడంపై విస్మయం వెలిబుచ్చింది. అంత వేగంగా ఎందుకు నియమించాల్సి వచ్చిందని కేంద్రాన్ని నిలదీసింది కూడా.

ఈసీ సభ్యుల ఎన్నిక ప్రక్రియకు అనుసరిస్తున్న 1991 నాటి చట్టానికి కీలక మార్పుచేర్పులు చేస్తూ కేంద్రంలోని మోదీ సర్కారు ఇటీవల కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్, కమిషనర్ల (నియామకం,

ఇప్పుడేం జరగనుంది...?

పదవీ నిబంధనలు, పదవీకాలం) చట్టం తెచ్చింది. దీని ప్రకారం ఎన్నికల కమిషనర్ పదవికి కేంద్ర న్యాయ మంత్రి సారథ్యంలోని సెర్చ్ కమిటీ ముందుగా ఐదు పేర్లను షార్ట్ లిస్ట్ చేస్తుంది. వారిలోంచి ఒకరిని ప్రధాని సారథ్యంలోని కమిటీ ఎంపిక చేస్తుంది. కమిటీలో ప్రధానితో పాటు ఒక కేంద్ర మంత్రి, లోక్‌సభలో విపక్ష నేత సభ్యులుగా ఉంటారు. దీనిపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం తెలిపాయి. ప్రధాని తనకు అనుకూలమైన వారినే ఎన్నికల కమిషనర్లుగా నియమించుకునేందుకు ఇది వీలు కల్పిస్తోందంటూ దుయ్యబట్టాయి. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణ జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈసీలో రెండు ఖాళీల భర్తీ అనివార్యంగా మారింది. ఈ నేపథ్యంలో మోదీ సర్కారు ఏం చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. కొత్త చట్టం ప్రకారమే ముందుకు వెళ్లవచ్చన్న అభిప్రాయాలు విన్పిస్తున్నాయి.

13 తర్వాత ఏ క్షణమైనా షెడ్యూల్!



సాక్షి, న్యూఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 13వ తేదీ తర్వాత ఏ క్షణమైనా విడుదలయ్యే అవకాశం ఉందని కేంద్ర ఎన్నికల సంఘం వర్గాల ద్వారా తెలుస్తోంది. ఎన్నికల సంసిద్ధతను పరిశీలించడానికి ఈసీ బృందం ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో పర్యటిస్తోంది. ఈ నెల 12, 13వ తేదీల్లో జమ్మూకశ్మీర్‌లో పర్యటించనుంది. ఈ పర్యటన ముగిసిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతుందని ఈసీ వర్గాలు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల తరలింపు, భద్రతా బలగాల మోహరింపు, సరిహద్దుల్లో పటిష్ట నిఘా వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వంతో ఎన్నికల కమిషన్ సమీక్షలు పూర్తి చేసింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతోపాటు జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల సాధ్యాసాధ్యాలపై ఎన్నికల సంఘం అధికారులు కేంద్రం హోం శాఖ అధికారులతో శుక్రవారం చర్చలు జరిపారు. దాదాపు 97 కోట్ల మంది ఓటర్ల కోసం దేశమంతటా దాదాపు 12.5 లక్షల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసేలా కసరత్తు జరుగుతోంది. ఆరు నుంచి ఏడు విడతల్లో లోక్‌సభ ఎన్నికలను నిర్వహించేలా షెడ్యూల్ ఉంటుందని అంచనా వేస్తున్నారు.

కుల గణన, ఆర్థిక మ్యాపింగ్‌తో రిజర్వేషన్ల పరిమితి కూడా ఉండదు: రాహుల్



న్యూఢిల్లీ: కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులగణన చేపడుతుందని ఆ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ మరోసారి స్పష్టం చేశారు. కులగణన, ఆర్థిక మ్యాపింగ్ ఆధారంగా రిజర్వేషన్లపై ప్రస్తుతం ఉన్న 50 శాతం పరిమితి కూడా మాయమవుతుందని తెలిపారు. శనివారం ఆయన 'ఎక్స్'లో..''ఎవరు పేదలనే విషయం ఎప్పుడైనా ఆలోచించామా? పేదరికంలో ఎందరున్నారు, ఏ పరిస్థితిలో ఉన్నారు? ఇదంతా లెక్కించాల్సిన అవసరం లేదా? బిహార్ కుల గణనలో 88 శాతం మంది పేదలు దళిత, గిరిజన, వెనుకబడిన, మైనారిటీ వర్గాల వారేనని తేలింది'అని చెప్పారు. ఇది కేవలం చిన్న ఉదాహరణ మాత్రమే. దేశమంతటా ఇలాంటి సర్వే చేపడితేనే పేదరికం తీవ్ర ఏంతో వెల్లడవుతుందన్నారు. 'కుల గణన, ఎకనామిక్ మ్యాపింగ్ అనే రెండు కీలక నిర్ణయాలు అమలు చేస్తాం. వీటి ఆధారంగా రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితి మాయమవుతుంది. రిజర్వేషన్లు సరిగ్గా అందుతాయి. ప్రతి ఒక్కరికీ హక్కులు, వనరుల్లో తగు న్యాయం జరుగుతుంది'అని రాహుల్ తెలిపారు. కులగణన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు.

'ఈశాన్యం'లో అభివృద్ధి వేగవంతం



కజిరంగా నేషనల్ పార్క్‌లో గజరాజుకు చెరుకు గడలు తినిపిస్తున్న ప్రధాని మోదీ

మేము ఐదేళ్లలో చేసిన అభివృద్ధి చేయాలంటే కాంగ్రెస్‌కు 20 ఏళ్లు పట్టేది

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడి
- అరుణాచల్‌ప్రదేశ్‌లో రూ.55,600 కోట్ల ప్రాజెక్టులు ప్రారంభం

ఈటానగర్/జోర్హాట్: ఈశాన్య రాష్ట్రాల్లో తమ ప్రభుత్వం గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని చేయాలంటే కాంగ్రెస్ పార్టీకి 20 సంవత్సరాలు పట్టేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆయన శనివారం అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించారు. ఈశాన్య భారతదేశానికి సంబంధించి రూ.55,600 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం ఈటానగర్‌లో 'వికసిత్ భారత్–వికసిత్ నార్త్‌ఈస్ట్' బహిరంగ సభలో ప్రసంగించారు. ఇండియాకు.. దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలకు మధ్య వాణిజ్యం, టూరిజంతోపాటు ఇతర సంబంధాల విషయంలో ఈశాన్య రాష్ట్రాలు బలమైన అనుసంధానంగా మారబోతున్నాయని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో ఈ ప్రాంతంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టామని, అభివృద్ధిని వేగవంతం చేశామని పేర్కొన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌ను సందర్శించేవారికి 'మోదీ గ్యారంటీ' స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు.

ఈశాన్య ప్రజలంతా నా కుటుంబ సభ్యులే

మోదీకి కుటుంబం ఉందా అని ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారని ప్రధాని అన్నారు. ''వారికి ఒక్కటే చెబుతున్నా. ఈశాన్య రాష్ట్రాల ప్రజలంతా నా కుటుంబ సభ్యులే'' అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరికీ సురక్షిత తాగునీరు, సొంతిల్లు, వంట గ్యాస్ కనెక్షన్, విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. అప్పుడే 'వికసిత్ భారత్' కల నెరవేరుతుందన్నారు.

సేలా టన్నెల్ జాతికి అంకితం

ప్రపంచంలో అత్యంత పొడవైన రెండు వరుసల సొరంగం 'సేలా టన్నెల్'ను మోదీ వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో భారత్–చైనా సరిహద్దు ఎల్ఏసీ సమీపంలో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ రూ.825 కోట్లతో సముద్ర మట్టానికి 13 వేల అడుగుల ఎత్తున ఈ టన్నెల్ నిర్మించింది. ఈ ప్రాజెక్టులో రెండు సొరంగాలున్నాయి. ఒకటి సింగిల్ ట్యూబ్ టన్నెల్. దీని పొడవు 1,003 మీటర్లు. ఎస్కేప్ ట్యూబ్‌తో కూడిన రెండో టన్నెల్ పొడవు 1,595 మీటర్లు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో బలిపారా–చారిదువార్–తవాంగ్ మార్గం మూతపడుతోంది. సేలా టన్నెల్‌తో ఆ ఇక్కట్లు తప్పాయి.

లచిత్ బోర్పుకన్ విగ్రహావిష్కరణ

అస్సాంలోని జోర్హాట్‌లో 125 అడుగుల ఎత్తయిన అహోం జనరల్ లచిత్ బోర్పుకన్ కంచు విగ్రహాన్ని ప్రధాని మోదీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అస్సాం సంప్రదాయ దుస్తులు, తలపాగా ధరించి, అహోం ఆచారంలో పాలుపంచుకున్నారు. అస్సాంలో 1228 నుంచి 1826 వరకు అహోం రాజవంశం పరిపాలన సాగించింది. 1671లో జరిగి న సరాయ్‌ఘాట్ యుద్ధంలో అహోం సైనికాధికారి లచిత్ బోర్పుకన్ అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించారు. బలీయమైన మొఘల్ సైన్యాన్ని వెనక్కి తరిమికొట్టారు. అహోం రాజ్యాన్ని కాపాడారు. ఆయనను అస్సాం ప్రజలు ఇప్పటికీ స్మరించుకుంటూ ఉంటారు.

డీఎంకే కూటమిలోకి కమల్ హసన్ పార్టీ



చెన్నై: ప్రముఖ సినీ నటుడు కమల్ హసన్ సారథ్యంలోని మక్కల్ నీది మయ్యమ్(ఎంఎన్ఎం)పార్టీ తమిళనాడులోని అధికార డీఎంకే, కాంగ్రెస్ తదితర పార్టీలతో కూడిన కూటమిలో చేరింది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కూటమి తరఫున ఎంఎన్ఎం పోటీ చేయదు. కానీ, 2025లో జరిగే రాజ్యసభ ఎన్నికల్లో ఆ పార్టీకి కూటమి తరఫున ఒక సీటు కేటాయిస్తారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు, పుదుచ్చేరిల్లో కూటమి తరఫున ఎన్ఎంఎం ప్రచారం చేయనుంది. డీఎంకే కార్యాలయంలో జరిగిన చర్చల్లో ఆ పార్టీ చీఫ్, సీఎం స్టాలిన్, కమల్ హాసన్‌ల మధ్య ఈ మేరకు అంగీకారం కుదిరింది. అనంతరం కమల్ మీడియాతో మాట్లాడుతూ..పదవుల కోసం కాకుండా, కేవలం దేశ సంక్షేమం కోసం కూటమిలో చేరినట్లు వివరించారు. 2018లో అట్టహాసంగా కమల్ హసన్ ప్రారంభించిన ఎంఎన్ఎం 2019 లోక్‌సభ ఎన్నికలతోపాటు 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేసింది. కానీ, ఒక్క సీటూ గెలవలేకపోయింది.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు భారీ కుదుపు

బీజేపీలో చేరిన సీనియర్ నేత సురేశ్ పచౌరీ తదితరులు



భోపాల్: మధ్యప్రదేశ్‌లో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సురేశ్ పచౌరీ(71) కాంగ్రెస్‌తో అయిదు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకుని బీజేపీలో చేరారు. ఆయనతోపాటు మాజీ ఎంపీ గజేంద్ర సింగ్ రాజుఖేడీ, కాంగ్రెస్‌కే చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యేలు, నేతలు కాషాయ కండువా కప్పుకున్నారు. శనివారం భోపాల్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎం మోహన్ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీడీ శర్మ, మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. లోక్‌సభ ఎన్నికల వేళ భారీ సంఖ్యలో కీలక నేతలు అధికార పక్షంలోకి వెళ్లడం కాంగ్రెస్‌కు భారీ కుదుపుగా భావిస్తున్నారు. గాంధీ కుటుంబంతో సుదీర్ఘ కాలం సన్నిహితంగా ఉన్న సురేశ్ పచౌరీ నాలుగు పర్యాయాలు రాజ్యసభకు ఎన్నికయ్యారు. కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు.

కాంగ్రెస్‌కు 10 సీట్లిచ్చిన డీఎంకే

సాక్షి, చెన్నై: రానున్న లోక్‌సభ ఎన్నికలకు గాను తమిళనాడు, పుదుచ్చేరిలో డీఎంకే, కాంగ్రెస్‌ల మధ్య సీట్ల పంపకంపై ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం..పుదుచ్చేరిలోని ఏకైక స్థానంతోపాటు తమిళనాడులోని తొమ్మిది సీట్లలో కాంగ్రెస్ పోటీ చేయనుంది. డీఎంకే అధ్యక్షుడు, సీఎం స్టాలిన్, తమిళనాడు కాంగ్రెస్ చీఫ్ కె.సెల్వపెరుంతగై మధ్య శనివారం ఈ మేరకు అంగీకారం కుదిరింది.

బారామతి బరిలో సుప్రియ

పుణె: మహారాష్ట్రలోని బారామతి లోక్‌సభ నియోజకవర్గం సిట్టింగ్ ఎంపీ సుప్రియా సూలేను ఎన్‌సీపీ(ఎస్‌పీ)చీఫ్ శరద్ పవార్ అభ్యర్థిగా ప్రకటించారు. పుణె జిల్లా భోర్ తహశీల్‌లో శనివారం ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అఘాడీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో శరద్ పవార్ ఈ విషయం వెల్లడించారు. ఇదే స్థానం నుంచి ఎన్‌సీపీ అజిత్ పవార్ వర్గం తరఫున డిప్యూటీ సీఎం అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ పోటీ చేయనున్నారనే వార్తల నేపథ్యంలో ఆయనీ ప్రకటన చేయడం గమనార్హం. లోక్‌సభ ఎన్నికలకు గాను ఎన్‌సీపీ శరద్ పవార్ వర్గానికి ఎన్నికల సంఘం 'కొమ్ముబూర ఊదుతున్న వ్యక్తి' గుర్తును కేటాయించింది.

కజిరంగా నేషనల్ పార్కులో మోదీ విహారం

జోర్హాట్: అస్సాంలోని ప్రఖ్యాత కజిరంగా నేషనల్ పార్క్, టైగర్ రిజర్వ్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సందర్శించారు. శుక్రవారం సాయంత్రం అస్సాం చేరుకున్న మోదీ శనివారం ఉదయం ఈ పార్కులో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ప్యాంట్, షర్టు, జాకెట్, హ్యాట్ ధరించారు. 'ప్రద్యుమ్న' అనే ఏనుగుపై స్వయంగా విహరించారు. ఇక్కడి ప్రకృతి అందాలను, వన్యప్రాణులను ప్రత్యక్షంగా తిలకించి పరవశించిపోయారు. వాటిని తన కెమెరాలో బంధించారు. దాదాపు రెండు గంటలపాటు పార్కులో గడిపారు. ఎలిఫెంట్ సఫారీ, జీపు సఫారీని ఆనందించారు. 'యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్' అయిన కజిరంగా జాతీయ ఉద్యానవనాన్ని మోదీ సందర్శించడం ఇదే మొదటిసారి. ఏమాత్రం అలసట లేకుండా వనంలో ఉత్సాహంగా కలియదిరిగారు. జీపుపై విహరిస్తూ అధికారులను ఇక్కడి విశేషాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చాలా జంతువులు ఆయన కంటబడ్డాయి. మూడు ఏనుగులకు మోదీ తన చేతులతో చెరుకు గడలు తినిపించారు. ఫారెస్టు గార్డులు 'వనదుర్గల'తో, ఏనుగు మావటీలతో, అటవీ శాఖ అధికారులతో మాట్లాడారు. ఖడ్గ మృగాలకు ప్రసిద్ధి చెందిన కజిరంగా నేషనల్ పార్కులో పెద్దసంఖ్యలో గజరాజులు, ఇతర అరుదైన వన్యప్రాణులు ఉన్నాయని మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. సంబంధిత చిత్రాలను కూడా పంచుకున్నారు. వనదుర్గలు అందిస్తున్న సేవలను ప్రశంసించారు.



కజిరంగా నేషనల్ పార్కులో ప్రధాని మోదీ జీప్ సఫారీ

బీఎస్‌పీ ఒంటరి పోరు: మాయావతి



లక్నో: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) సొంతంగానే బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత్రి మాయావతి మరోసారి స్పష్టం చేశారు. శనివారం ఆమె 'ఎక్స్'లో 'బీఎస్‌పీ లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తుంది. అందుకు పూర్తిగా సిద్ధమై ఉంది. బీఎస్‌పీ కూటమినిగానీ, మూడో ఫ్రంట్‌ను గానీ ఏర్పాటు చేయనుందంటూ వస్తున్నవన్నీ ఊహాగానాలే. తప్పుదోవ పట్టించే ఇటువంటి వార్తలను మీడియా ప్రచురించవద్దు. ప్రజలు ఇటువంటి వార్తలపై జాగ్రత్తగా ఉండాలి. బహుజన వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు తీసుకున్న ఈ నిర్ణయానికి బీఎస్‌పీ కట్టుబడి ఉంటుంది'అని తెలిపారు. బీఎస్‌పీ ఒంటరిగా బరిలోకి దిగనుండటంతో యూపీలోని ప్రతిపక్ష పార్టీలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందన్నారు.

మధ్యప్రదేశ్ సెక్రటేరియట్‌లో మంటలు

భోపాల్: మధ్యప్రదేశ్ సెక్రటేరియట్‌లో శనివారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. సెక్రటేరియట్ భవన సముదాయం 'వల్లభ భవన్'లోని మూడో అంతస్తులో మొదలైన మంటలు 4, 5 అంతస్తులకు కూడా వ్యాపించాయి. ఆయా అంతస్తుల్లోని ఫైళ్లు, ఇతర ఫర్నిచర్ పూర్తిగా కాలిపోయాయి. నీళ్ల ట్యాంకర్లతోపాటు సుమారు 50 అగ్ని మాపక శకటాలతో వచ్చిన సిబ్బంది దాదాపు ఏడు గంటల పాటు శ్రమించి మంటలను సాయంత్రం 4 గంటల సమయానికి అదుపులోకి తెచ్చారు. శనివారం సెలవు కావడంతో ప్రభుత్వ కార్యాలయాలన్నీ మూతబడి ఉన్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో భవన సముదాయంలో దాదాపుగా ఎవరూ లేరని అధికారవర్గాలు పేర్కొన్నాయి. ఘటనపై సవివర దర్యాప్తు కోసం సీఎం మోహన్ యాదవ్ అదనపు చీఫ్ సెక్రటరీ మహ్మద్ సులెమాన్ సారథ్యంలో ఏడుగురు సభ్యులతో కమిటీ వేశారు. 15 రోజుల్లోగా నివేదిక అందించాలని ఆదేశించారు. 2003లో బీజేపీ అధికారంలోకి వచ్చాక వల్లభ్ భవన్ జరిగిన అయిదో అగ్ని ప్రమాదమని కాంగ్రెస్ ఆరోపించింది. అవినీతి సాక్ష్యాలు బయటపడకుండా చేసేందుకే సెక్రటేరియట్‌లో అగ్ని ప్రమాదం అంటూ బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నిందని విమర్శించింది. ఘటనపై సీబీఐ దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేస్తూ ఆపార్టీ నేతలు సెక్రటేరియట్ వెలుపల రెండు గంటలపాటు నిరసన చేపట్టారు.

పాక్ అధ్యక్షుడిగా జర్దారీ

ఇస్లామాబాద్: పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) చైర్‌పర్సన్ ఆసిఫ్ అలీ జర్దారీ(68) పాక్ అధ్యక్షుడిగా మరోమారు ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఓటింగ్‌లో పీపీపీ, పాకిస్తాన్ ముస్లిం లీగ్–నవాజ్(పీఎంఎల్–ఎన్) ఉమ్మడి అభ్యర్థి జర్దారీకి 255 ఓట్లు, ఎస్ఐసీ బలపరిచిన మహ్మూద్ ఖాన్‌కు 119 ఓట్లు పోలయ్యాయి.

జాతీయ ఎస్సీ కమిషన్ చైర్‌పర్సన్‌గా కిశోర్ మక్వానా

న్యూఢిల్లీ: షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ చైర్‌పర్సన్‌గా బీజేపీ నేత కిశోర్ మక్వానా, సభ్యులుగా వడ్డేపల్లి రామ్‌చందర్, లవ్ కుశ్ కుమార్ నియమితులయ్యారు. కేంద్ర సామాజిక సాధికారత శాఖ శనివారం ఒక ప్రకటనలో ఈ మేరకు పేర్కొంది.

సీఏ పరీక్షలు ఇకపై ఏటా మూడుసార్లు

న్యూఢిల్లీ: ఏటా రెండుసార్లు జరిగే చార్టర్డ్ అకౌంటెన్సీ(సీఏ) పరీక్షలను ఇకపై ఏటా మూడు సార్లు జరపాలని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. 2024–25 విద్యా సంవత్సరం నుంచి ఏటా మూడు సార్లు పరీక్షలు జరుగబోతున్నాయి. జనవరి, మే/జూన్, సెప్టెంబర్ నెలల్లో ఇవి జరుగుతాయి.



మిస్ వరల్డ్‌గా చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిజ్‌కోవా

మిస్ వరల్డ్-2024 కిరీటాన్ని చెక్ రిపబ్లిక్ సుందర్ క్రిస్టినా పిజ్‌కోవా గెలుచుకున్నారు. ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం ఫైనల్స్ జరిగాయి. విజేతగా నిలిచిన క్రిస్టినాకు పోలండ్‌కు చెందిన ప్రస్తుత మిస్ వరల్డ్ కరోలినా కిరీటం ధరింపజేశారు. రన్నరప్‌గా మిస్ లెబనాన్ యాస్మినా జెటౌన్ ఎంపికయ్యారు. భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ముంబై వాసి ఫెమినా మిస్ ఇండియా సిని షెట్టి(22) అయిదో స్థానంతో సరిపెట్టుకున్నారు. మిస్ వరల్డ్ పోటీలకు 28 ఏళ్ల తర్వాత భారత్ ఆతిథ్యమిచ్చింది.

అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్.. డీఎంకే మాజీ నేత అరెస్ట్

- తమిళ, హిందీ చిత్ర పరిశ్రమతోనూ సంబంధాలు
- పార్టీలకూ నిధులిచ్చిన వైనం
- డీఎంకే ముఖ్య నేతకు సమన్లు?

న్యూఢిల్లీ: అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్ కీలక సూత్రధారిగా, డీఎంకే బహిష్కృత నేత జాఫర్ సాదిక్ (36)ను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సీబీ)అధికారులు శనివారం అరెస్ట్ చేశారు. ఇటీవల ఎన్‌సీబీ సుమారు రూ.2 వేల కోట్ల విలువైన అంతర్జాతీయ డ్రగ్ రాకెట్‌ను బ్యూరో ఛేదించడం తెలిసిందే. సాదిక్ పలు తమిళ సినిమాలకు నిర్మాతగా వ్యవహరించాడు. తమిళ, హిందీ సినీ రంగ ప్రముఖులతో అతనికి సంబంధాలున్నాయని ఎన్‌సీబీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ జ్ఞానేశ్వర్ సింగ్ తెలిపారు. ''పార్టీలకు నిధులిచ్చినట్టు దొరికిన ఆధారాలపై దర్యాప్తు జరుపుతున్నాం. సాదిక్ నుంచి ముడుపులందుకున్న డీఎంకే ముఖ్య నేతకు నోటీసులిచ్చి ప్రశ్నిస్తాం'' అని చెప్పారు. అతనిపై త్వరలో మనీ లాండరింగ్ కేసు కూడా నమోదు చేయనున్నట్లు ఈడీ వర్గాలు తెలిపాయి.

మూడు దేశాలకు స్మగ్లింగ్

భారత్ నుంచి కొబ్బరి పొడి, మిక్స్ ఫుడ్ పౌడర్‌లో కలిపిన సూడోఎఫెడ్రిన్ తమ దేశాల్లోకి పెద్ద మొత్తాల్లో దొంగచాటుగా రవాణా అవుతోందంటూ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ 2023 డిసెంబర్‌లో ఎన్‌సీబీకి ఉప్పందించాయి. ఢిల్లీలో సాదిక్‌కు చెందిన అవెంటా కంపెనీలో ఫిబ్రవరిలో జరిపిన సోదాల్లో 50 కిలోల సూడోఎఫెడ్రిన్ దొరికింది. దీన్ని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, మలేసియాకు తరలిస్తున్న రాకెట్‌లో సాదిక్ కీలక సూత్రధారిగా తేలాడు.

పైరేటెడ్ సీడీల నుంచి మొదలైన దందా

సాదిక్ దందా పైరేటెడ్ సీడీలతో మొదలైంది. కెటమైన్ డ్రగ్‌ను అంతర్జాతీయ మార్కెట్‌కు స్మగ్లింగ్ చేసే స్థాయికి విస్తరించింది. మూడేళ్లలో 45 దఫాలుగా సుమారు రూ.2 వేల కోట్ల విలువైన 3,500 కిలోల సూడోఎఫెడ్రిన్‌ను అంతర్జాతీయ మార్కెట్‌లోకి పంపాడు. ఇది అత్యంత ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్. దీని సాయంతో తయారు చేసే మెథాంఫెటమైన్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో కిలో రూ.కోటి నుంచి కోటిన్నర వరకు ధర పలుకుతుంది!

హిట్లర్ అధికారం పదేళ్లకే ముగిసింది


మన దేశంలోనూ నాయకుడు ఇంటికెళ్లడం ఖాయం: అఖిలేశ్



లక్నో: 2014లో అధికారంలోకి వచ్చిన నాయకుడు 2024లో పదవి నుంచి దిగిపోతాడని సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ పరోక్షంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. జర్మనీ నియంత హిట్లర్ కేవలం 10 సంవత్సరాలే అధికారంలో ఉన్నాడని గుర్తుచేశారు. మన దేశంలోని నాయకుడు పదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నాడని, ఇక ఆయన ఇంటికి వెళ్లే సమయం వచ్చేసిందని తేల్చిచెప్పారు. ఆ నాయకుడికి ఉత్తరప్రదేశ్ ప్రజలు ఘన స్వాగతం పలికారని, రెండు సార్లు గెలిపించారని, ఇప్పుడు అంతే ఘనంగా వీడ్కోలు చెబుతారని అన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలు దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి జరుగుతున్న ఎన్నికలు అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను, మన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకోవడానికి ఈ ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. అఖిలేశ్ యాదవ్ శనివారం మీడియాతో మాట్లాడారు.

బీజేపీలో చేరకపోతే రాముడికి శిక్ష పడేది

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్



న్యూఢిల్లీ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ తీరుపై ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ భగవాన్ శ్రీరాముడు ఇప్పుడు బతికి ఉండి బీజేపీలో చేరకపోతే ఆయన ఇంట్లో సోదాలు చేయడానికి ఈడీ, సీబీఐలను పంపించేవారని అన్నారు. బీజేపీలో చేరుతావా? లేక జైలుకు వెళ్తావా? అంటూ బీజేపీ పెద్దలు బెదిరించేవారని చెప్పారు. బీజేపీలో చేరకపోతే రాముడికి కచ్చితంగా జైలుశిక్ష పడేదని వ్యాఖ్యానించారు. ఢిల్లీ శాసనసభలో 2024–25 బడ్జెట్‌ను ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బడ్జెట్‌పై సభలో శనివారం జరిగిన చర్చ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడారు.

సాక్షి
హైదరాబాద్
ఆదివారం । 10 । మార్చి । 2024



నో వాటర్... నో ఎంట్రీ

- తాగునీటి సమస్య తీర్చని నేతలపై అసంతృప్తి
- మణికొండ ఖిజ్రాకాలనీలో వెలసిన ఫ్లెక్సీలు

మణికొండ: అసలే ఎండలు మండుతున్నాయి. గొంతులు తడారుతున్నాయి. తాగునీరు ఇచ్చి దాహార్తి తీర్చండని ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా నాయకులు జరసన్నా పట్టించుకోవడంలేదు. దీంతో త్వరలో పార్లమెంటు ఎన్నికలు రానున్న నేపథ్యంలో అదను చూసి ఓటు చైతన్యాన్ని ప్రదర్శించారు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఖిజ్రాకాలనీవాసులు. ఖిజ్రాకాలనీ ఓ గుట్టపై ఉంటుంది. దీంతో మున్సిపాలిటీ సరఫరా చేసే తాగునీరు కొన్ని గృహాలకు సరిపడా అందడం లేదు. పైగా నీటిలభ్యత లేదనే కారణంతో ప్రెషర్‌ను తగ్గించి సరఫరా చేస్తుండటంతో దాహార్తి సమస్య తీవ్రతరమైంది. ఈ విషయాన్ని జల మండలి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి కాలనీవాసులు పలుమార్లు తీసుకెళ్లారు. అయినా వారిలో ఉలుకూపలుకూలేదు. దీంతో కాలనీవాసులు వినూత్న నిరసనకు దిగారు. 'ఇదా డిజిటల్ ఇండియా.. మేం పన్నులు చెల్లించేవాళ్లం.. మాకు సరిపడా తాగునీరు కావాలి.. నీరు ఇవ్వని రాజకీయ నాయకులకు కాలనీలోకి ప్రవేశం లేదు' అని ఫ్లెక్సీలను తయారు చేసి ప్రవేశద్వారం వద్ద ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి.


బైరామల్‌గూడ ఫ్లై ఓవర్‌ను ప్రారంభిస్తున్న సీఎం

నలువైపులా అభివృద్ధి

సాక్షి, మేడ్చల్ జిల్లా/ మేడ్చల్ రూరల్: గ్రేటర్ హైదరాబాద్ నలువైపులా ఒకే విధమైన అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నగరాభివృద్ధిలో అగ్రగామిగా ఉన్న ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో, ఐటీ హబ్‌లను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే చేపట్టడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ ప్రజాదీవెన సభలో ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్య ధోరణి వల్ల హైదరాబాద్ పశ్చిమాన ఉన్న కోకాపేట్‌లో ఎకరా రూ.100 కోట్లు ధర పలికితే..మేడ్చల్ వంటి ప్రాంతాల్లో రూ.10 కోట్లు మాత్రమే పలికిందన్నారు. అభివృద్ధి సమానంగా జరిగితే అన్ని ప్రాంతాల్లో ఒకే డిమాండ్ ఉంటుందన్నారు. అందుకే తాము నగర ఉత్తర ప్రాంత అభివృద్ధి కోసం అల్వాల్, బోయిన్‌పల్లిలలో ఎలివేటెడ్ కారిడార్లకు శంకుస్థాపన చేశామన్నారు. త్వరలోనే ఈ ప్రాంతాలకు ఫ్లై ఓవర్లు, స్కై ఓవర్లు వస్తాయని తెలిపారు. మేడ్చల్ జిల్లా సమస్యలపై తాను ఎంపీగా ఉన్న సమయం నుంచే పూర్తి అవగాహన ఉందని, ప్రతీ సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు, ఆస్పత్రులు, మేడ్చల్ వరకు మెట్రో, ఇంటి స్థలాలు, ఐటీ కంపెనీలు, కళాశాలల వంటివి సాధ్యం కావాలంటే మల్కాజిగిరి ఎంపీ సీటు కాంగ్రెస్ గెలవాలని కోరారు.

రేవంత్ గెలిస్తే..ఈటల గెలుస్తాడా...

తాను పాలమూరు జిల్లాలో ఓటమి చెందినా ప్రశ్నించే గొంతు మూగబోవద్దని మల్కాజిగిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని, తాను గెలిచినట్టే బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్ మల్కాజిగిరిలో గెలుస్తానని భ్రమ పడుతున్నాడని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మల్కాజిగిరి ప్రజల ఆశీస్సులతోనే నేడు సీఎం స్థాయిలో ఉన్నానని, ఈ ప్రాంత ప్రజలను ఎన్నటికీ మరువనని, లెక్కలు వేసి అభివృద్ధి చేసి చూపుతానని తెలిపారు. మేడ్చల్ ప్రాంతంలో ఉంటున్న ఈటల రాజేందర్ మంత్రిగా ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఏనాడూ ఇక్కడి ప్రజలను పట్టించుకోలేదన్నారు. ఆయన ఇప్పుడు ఎంపీ అభ్యర్థిగా ఏ మొహంతో ప్రజల మధ్యకు వెళ్తాడని ప్రశ్నించారు. మల్కాజిగిరి ప్రజలు మరోసారి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థిని ఆశీర్వదించాలని, ఈ నెల 15 లోపు తమ అభ్యర్థిని ప్రకటిస్తామని తెలిపారు.


నల్లచెరువు ఎస్టీపీ మ్యాప్ పరిశీలిస్తూ..

బైరామల్‌గూడ ఫ్లైఓవర్-2 ప్రారంభం

- ఉప్పల్ నల్లచెరువు వద్ద ఎస్టీపీ సైతం...
- కండ్లకోయ వద్ద ఎలివేటెడ్ కారిడార్ పనులకు శంకుస్థాపన
- మహిళలతో ముఖాముఖి
- మేడ్చల్ ప్రజాదీవెన సభలో ప్రతిపక్షాలపై ఫైర్
- లోక్‌సభ ఎన్నికల శంఖారావం పూరించిన కాంగ్రెస్

రేవంత్.. ధనాధన్.. దౌడ్!

గ్రేటర్‌లో సీఎం సుడిగాలి పర్యటన

గ్రేటర్‌లో ఎన్నికల వేడి రాజుకుంటోంది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సమరశంఖం పూరించింది. సీఎం రేవంత్ రెడ్డి శనివారం సుడిగాలి పర్యటనలతో హోరెత్తించారు. మొదట ఆయన ఎల్‌బీనగర్ పరిధిలోని బైరామల్‌గూడ ఫ్లై ఓవర్-2ను..ఉప్పల్ నల్లచెరువు వద్ద ఎస్టీపీని ప్రారంభించి మాట్లాడారు. నగరాభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే జరిగిందని నొక్కి వక్కాణించారు. అనంతరం మేడ్చల్ జిల్లా కండ్లకోయ వద్ద ఎలివేటెడ్ కారిడార్ల పనులకు శంకుస్థాపన చేసి ప్రజాదీవెన సభలో ప్రసంగించారు. ప్రతిపక్షాలపై నిప్పులు చెరుగుతూ కాంగ్రెస్ గెలుపు ఆవశ్యకతను వివరించారు. ప్రతిపక్షాలు ఎన్నిక జిమ్మిక్కులు చేసినా..పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. – సాక్షి, సిటీబ్యూరో

ఎల్‌బీనగర్‌లో సీఎంకు కార్యకర్తల అభివాదం


కబ్జాలపై ఉక్కుపాదం

- లండన్ థేమ్స్ నది తరహాలో మూసీని అభివృద్ధి చేస్తాం
- హైదరాబాద్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- నగరంలో ఎస్టీపీల ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

ఉప్పల్: ప్రభుత్వస్థలాలు, చెరువుల కబ్జాలను ఉపేక్షించబోమని, అక్రమ నిర్మాణాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం నగర శివారులోని ఉప్పల్ నల్లచెరువు, పెద్ద చెరువు ఎస్టీపీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వస్థలాలు, చెరువులపై సంబంధిత అధికారులు దృష్టి సారించి ప్రత్యేక కార్యాచరణతో పరిరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మూసీనదిని అంతర్జాతీయ ప్రమాణాలతో లండన్ థేమ్స్ నది తరహాలో సుమారు 55 కిలోమీటర్ల మేర అద్భుతంగా అభివృద్ధిపర్చాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. మూసీలో కలుషిత నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని, బస్తీ, కాలనీల మురికినీళ్లు సైతం శుద్ధి చేసి మూసీలోకి వదిలేందుకు మురుగుశుద్ధి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని, ఆ తర్వాత అన్ని ప్రాంతాలను అభివృద్ధి వైపు నడిపించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.

నగరానికి కృష్ణా, గోదావరి జలాల చలువ వైఎస్సార్‌దే..

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే నగరానికి కృష్ణా, గోదావరి జలాలను తెచ్చి ప్రజల దాహార్తి తీర్చారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఆనాడు అవుటర్ రింగ్ రోడ్ పాటు అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, ఐటీ కంపెనీలను నగరానికి తీసుకొని రావడంతోపాటు మెట్రో రైలుకు అంకురార్పణ చేసి హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయస్థాయిలో అభివృద్ధి పథం వైపు తీసుకెళ్లారని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో హైదరాబాద్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ప్రకటించారు.

వైబ్రెంట్ తెలంగాణ -2050

హైదరాబాద్ నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు వైబ్రెంట్ తెలంగాణ-2050 పేరుతో రాబోవు 25 ఏళ్లకు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని సీఎం ప్రకటించారు. దీనివల్ల హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలో ప్రగతి వెలుగులు విరజిమ్ముతుందని పేర్కొన్నారు. మన నగరం అంతర్జాతీయస్థాయిలో పోటీ పడేవిధంగా అభివృద్ధి చెందేందుకు అందరూ సహకరించాలన్నారు. పదేళ్ల క్రితం కాంగ్రెస్ హయాంలో నగర విస్తరణ, అభివృద్ధి జరిగిందని, ఆ తర్వాత నిర్లక్ష్యం కొనసాగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం నగరానికి జనం పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో ఎన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినా సరిపోవడంలేదని, అందుకే ప్రత్యేక కార్యాచరణ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి, ఈడీ సత్యనారాయణ, డైరెక్టర్లు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్ రాస్, కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, జలమండలి ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి ఊసెత్తని వైనం..

మేడ్చల్/మేడ్చల్‌రూరల్: రాష్ట్ర రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్‌గా ఉండి..అధికారంలో ఉన్న సమయంలో సీఎం రేవంత్‌రెడ్డిపై తొడ కొట్టి సవాల్ చేసిన మాజీ మంత్రి మల్లారెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మేడ్చల్ జిల్లా పర్యటనలో ఏ మాత్రం పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి అయ్యాక రేవంత్‌రెడ్డి తొలిసారి మేడ్చల్ పర్యటనకు రాగా..ఐటీ కారిడార్‌లో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొన్నప్పటికీ కనీసం ఆయన వైపు కూడా తిరిగి చూడలేదు. సభ ఏర్పాటు సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరతారని జోరుగా ప్రచారం జరిగింది. అయితే స్థానిక కాంగ్రెస్ నాయకులు మాత్రం మల్లారెడ్డిని పార్టీలోకి రానివ్వమని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగానే మల్లారెడ్డి సీఎం సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డిని కలవడంతో మరోసారి చర్చ తలెత్తింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి తన ప్రసంగంలో మల్లారెడ్డి ఊసే ఎత్తకపోవడంతో ఇటు కాంగ్రెస్..అటు మల్లారెడ్డి వర్గీయులు ఆశ్చర్యానికి గురయ్యారు.




ప్రజాదీవెన సభకు హాజరైన సీఎం, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, కార్యకర్తల కోలాహలం(దిగువన)



సీఎం వస్తే ప్రారంభమే..

ఓయూలో నిర్మించిన సెంటినరీ పైలాన్ ప్రారంభానికి సీఎం రేవంత్‌రెడ్డి కోసం ఎదురు చూస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో 2017లో జరిగిన ఓయూ వందేళ్ల శతాబ్ది ఉత్సవాల గుర్తింపుగా పైలాన్‌ను నిర్మించాలని నిర్ణయించారు. వివిధ కారణాలతో పైలాన్ నిర్మాణంలో జాప్యం జరిగింది. మీడియా కథనాలతో వీసీ ప్రొ.రవీందర్ గతేడాది పైలాన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఓయూ చరిత్రలో నిలిచిపోయేలా రూ.1.58 కోట్లతో నిర్మించిన పైలాన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని అధికారులను విద్యార్థి నేతల కోరగా సీఎంను కలిసేందుకు అనుమతి కోసం ప్రత్నిస్తున్నారు. నిరంతర కార్యక్రమాలతో సీఎం రేవంత్‌రెడ్డి బిజీబిజీగా ఉండటంతో ఓయూ అధికారులు కలవలేకపోతున్నారు. ఈ లోపు పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైతే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తే పైలాన్ ప్రారంభం మరింత జాప్యం జరిగే అవకాశం ఉంటుందని త్వరితగతిన ప్రారంభించాలని విద్యార్థి నేతలు కోరుతున్నారు.

–ఉస్మానియా యూనివర్సిటీ

రాష్ట్రపతి నిలయం సందర్శనకు స్లాట్ బుకింగ్..



రసూల్‌పురా: పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధి చెందుతున్న రాష్ట్రపతి నిలయంలో ఇకపై వారాంతపు రోజుల్లో సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల వరకు సందర్శించవచ్చు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాల మేరకు పరిపాలనాధికారులు స్లాట్ బుకింగ్స్ ప్రారంభించారు. సాయంత్రం వేళల్లో రంగురంగుల విద్యుత్‌తో కూడిన మ్యూజికల్ ఫౌంటెయిన్, ప్రకాశవంతమైన నంది, శివుడు విగ్రహాలతో పాటు చరిత్రాత్మక విశేషాలను తెలుసుకోవచ్చని పరిపాలన అధికారి రజనీప్రియా తెలిపారు.

మోదీ హయాంలో ఖాదీకి ఖ్యాతి

ఉత్పత్తులు, అమ్మకాలు భారీగా పెరిగాయన్న ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చైర్మన్


సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న మనోజ్‌కుమార్

అబిడ్స్: ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో ఖాదీఉత్పత్తి, అమ్మకాలు భారీగా పెరిగాయని, వృత్తిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని, ఖాదీ ఉత్పత్తులకు ప్రపంచ ఖ్యాతి కూడా దక్కిందని ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చైర్మన్ మనోజ్‌కుమార్ అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో మోదీ సర్కార్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గ్రామోద్యోగ్ వికాస్ యోజనలో భాగంగా చేతివృత్తులలో శిక్షణ పొందినవారికి ఉచితంగా యంత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మనోజ్‌కుమార్ మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా ఖాదీ వేతనాన్ని 33 శాతానికిపైగా పెంచడం వల్ల వృత్తిదారులు ఖాదీ ఉత్పత్తివైపు మళ్లారన్నారు. ప్రధాని మోదీ ఓకల్ ఫర్ లోకల్, మేక్ ఇన్ ఇండియా పిలుపుతో ఖాదీకి యువత ఆదరణ లభించిందని పేర్కొన్నారు. తొమ్మిదేళ్లలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల టర్నోవర్ రూ.1.34 లక్షల కోట్లను దాటిందని, రూ.9.50 లక్షల కంటే ఎక్కువ మందికి ఉపాధి లభించిందని తెలిపారు. కార్యక్రమంలో ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గొంతుకోసి రౌడీషీటర్ హత్య



పహాడీషరీఫ్: ఓ రౌడీషీటర్‌ను గొంతుకోసి దారుణంగా హత్య చేసిన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కాలాపత్తర్‌కు చెందిన రౌడీషీటర్ మహ్మద్ ఉస్మాన్(36) ఏడాదికాలంగా పహాడీషరీఫ్ ఉమర్ కాలనీలోని మీరాష అబూ అల్ కలాం దర్గాలో నివసిస్తూ కూలీపనులు చేసుకుంటున్నాడు. శనివారం మధ్యాహ్నం దర్గాలోంచి పెద్దఎత్తున కేకలు వినిపించడంతో స్థానికులు లోనికి వెళ్లి చూడగా ఉస్మాన్ రక్తపు మడుగులో పడి ఉన్నాడు. అక్కడి నుంచి ఇద్దరు దుండగులు పారిపోతుండటం వారు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకునేసరికి ఉస్మాన్ మృతి చెందాడు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి నిందితుల కోసం గాలించారు. మహేశ్వరం ఏసీపీ పి.లక్ష్మీకాంత్‌రెడ్డి, పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఉస్మాన్‌ను తీవ్రంగా కొట్టి, గొంతు కోసినట్లు పోలీసులు తెలిపారు. పాతకక్షలే ఈ హత్యకు కారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. 2009-2011 మధ్యకాలంలో చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అతడిపై బెదిరింపులు, దోపిడీ, దాడి, హత్యాయత్నం వంటి పలు కేసులు నమోదై ఉన్నాయి. నిందితులను పట్టుకునేందుకు ఒక బృందాన్ని రంగంలోకి దింపినట్టు ఏసీపీ వెల్లడించారు.

మేడిపల్లి 'శాంతివనం'లో అగ్ని ప్రమాదం



మేడిపల్లి: మేడిపల్లి మండలం చెంగిచెర్ల రోడ్డులో శాంతివనం పార్కులో గుర్తుతెలియని ఆకతాయిల చేష్టలకు పార్కులో మంటలు చెలరేగాయి. స్థానికులు, సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం పార్కులో ఓవైపు మంటలు వ్యాపించాయని సిబ్బందికి సమాచారం అందడంతో వెంటనే అప్రమత్తమైన సిబ్బంది మంటలు ఇతర ప్రాంతానికి వ్యాపించకుండా ఆర్పేశారు. ఎండాకాలం కావడంతో అధికారులు ఇలాంటి ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

ట్రాఫిక్ పోలీస్

ఇక 24/7 రోడ్ల మీదే



- ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు సమగ్ర ప్రణాళిక
- అదనంగా 2,500 మంది సిబ్బంది నియామకానికి నిర్ణయం
- ఫ్రీ లెఫ్ట్ బ్లాక్‌లు, వాహనాల బ్రేక్ డౌన్‌ల పరిష్కరించడమే వీరి పని
- సాధ్యమైనంత వరకు ప్రజా రవాణా వినియోగించేలా అవగాహన

సాక్షి, సిటీబ్యూరో: నగరవాసికి నిత్యం నరకప్రాయంగా మారిన ట్రాఫిక్ నియంత్రణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గంటల తరబడి నగరరోడ్లపై చిక్కుకుపోయి తిప్పలు పడుతున్న వాహనచోదకులకు ఊరట కలిగించేందుకు, పనిలో పనిగా వాయు, శబ్ద కాలుష్యానికి చెక్ పెట్టేందుకు పోలీసు శాఖ సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తోంది. అదనపు సిబ్బందితోనే వాహనాల రద్దీని అదుపు చేయడం సాధ్యమవుతుందని గుర్తించింది. ఈ మేరకు అదనపు ట్రాఫిక్ సిబ్బందిని సమకూర్చుకోవాలని నిర్ణయించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ట్రై కమిషనరేట్లకు కలిపి అదనంగా 2,500 మంది ట్రాఫిక్ సిబ్బంది అవసరమని గుర్తించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. 24/7 రోడ్ల మీదనే ఉంటూ వాహనాలు, ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించడమే ఈ అదనపు సిబ్బంది పని.

- ఇటీవల పోలీసుఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించి నగర ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ మేరకు హైదరాబాద్ పోలీసు కమిషనరేట్‌కు 1,000, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్లకు 1,500 మంది అదనపు ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు.

ట్రాఫిక్ రద్దీ ఇలా..

ప్రధానంగా రహదారులపై ఫ్రీ లెఫ్ట్ బ్లాక్‌లు, వాహనాల బ్రేక్ డౌన్‌లే నగరంలో ట్రాఫిక్ సమస్యలకు ప్రధాన కారణాలని పోలీసులు గుర్తించారు. దీంతో ఆయా అంశాలపై తక్షణమే స్పందించేందుకు ఈ అదనపు ట్రాఫిక్ పోలీసులు రోజంతా రోడ్లపైనే ఉండాలని నిర్ణయించారు. ఈ సిబ్బంది ప్రత్యేక ప్రణాళికలతో వర్షాకాలంలో రోడ్లపై ఎదురయ్యే సమస్యలను కూడా పరిష్కరించనున్నారు. ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా ఇప్పటికే రాంగ్ సైడ్ డ్రైవింగ్‌లపై గ్రేటర్ ట్రాఫిక్ విభాగం కఠినంగా వ్యవహరించడం ప్రారంభించింది. ద్వి, మూడు చక్రాల వాహనాలకు రూ.200, నాలుగు, అంతకంటే ఎక్కువ చక్రాల వాహనాలకు రూ.700 చొప్పున జరిమానాలు విధిస్తోంది. అలాగే ట్రావెల్ బస్సులు, భారీ వాహనాలు నగర రోడ్లపై నిర్దేశిత సమయాల్లోనే వచ్చేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. దీంతో రోడ్లపై వాహనాల కదలికలు సాఫీగా, వేగంగా జరుగుతాయని ఓ పోలీసు ఉన్నతాధికారి తెలిపారు.

వ్యక్తిగత కార్ల వినియోగాన్ని తగ్గించేలా..

వాహనదారులు, కాలనీవాసుల సూచనల మేరకు అవసరమైన చోట యూ టర్న్‌లు, కూడళ్లను ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఇవి స్వల్ప కాలిక పరిష్కారం మాత్రమేనని, రోజూ నగర రోడ్లపైకి వస్తున్న వందలాది వాహనాలను తగ్గిస్తేనే శాశ్వత పరిష్కారం ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఈ క్రమంలో వ్యక్తిగత కార్ల వినియోగాన్ని తగ్గించి, సాధ్యమైనంత వరకు ప్రజారవాణా వ్యవస్థను వినియోగించేలా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ఎక్కువమంది ప్రజలు మెట్రో, బస్సులలో ప్రయాణిస్తే రోడ్లపై వాహనాల రద్దీ తగ్గడంతోపాటు వాతావరణ కాలుష్యం కూడా తగ్గుతుందని వివరించనున్నారు.



దోస్త్ మేరా దోస్త్..?



- కాంగ్రెస్‌తో చెలిమి దిశగా మజ్లిస్ అడుగులు
- పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముందుజాగ్రత్తలు
- హైదరాబాద్ పార్లమెంటరీ స్థానం తమదేనని ధీమా.
- అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ డమ్మీల కోసం ఎంఐఎం పావులు

చార్మినార్: పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పాతబస్తీ రాజకీయం రసవత్తరంగా మారనున్నదా... సరికొత్త ఎత్తులు, పొత్తులకు రంగం సిద్ధమవుతున్నదా... కాంగ్రెస్ పార్టీకి మజ్లిస్ స్నేహహస్తం అందించనున్నదా.. మెట్రోరైలు పనుల శంకుస్థాపన వేదిక సరికొత్త రాజకీయ పరిణామాలకు అంకురార్పణ చేసిందా... అంటే అవుననే అంటున్నాయి తాజా రాజకీయ పరిణామాలు. ఇటీవల పాతబస్తీలో మెట్రో రైలు పనుల శంకుస్థాపన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు ఈ ఊహాగానాలకు ఊతమిస్తున్నాయి. ఇవి ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఓటమి ఎరుగని మజ్లిస్ పార్టీ ఈసారీ నూటికి నూరు శాతం విజయం సాధిస్తాననే ధీమాతో ఉన్నప్పటికీ ఇటు బీజేపీని, అటు ఎంబీటీని ఎదుర్కోవడానికి ఎత్తుగడలను మారుస్తోంది. విరించి ఆసుపత్రి చైర్‌పర్సన్ మాధవీలతను బీజేపీ అధిష్టానం హైదరాబాద్ నుంచి ఎన్నికల బరిలో దింపుతుండటంతో మజ్లిస్ పార్టీ అప్రమత్తమైంది. దీనికి శుక్రవారం పాతబస్తీ ఫలక్‌నుమాలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్న మెట్రో రైలు పనుల శంకుస్థాపన సభలో ఎంఐఎం సిట్టింగ్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యవహరించిన తీరే నిదర్శనమని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

కాంగ్రెస్‌తో స్నేహం కలిసి వస్తుందని...

కాంగ్రెస్ పార్టీతో కొన్నేళ్లుగా ఎడమొహం పెడమొహంగా ఉన్న అసదుద్దీన్ దోస్తానా కోసం స్వరం మార్చారు. ఆయన తాజా బహిరంగ సభలో మాట్లాడుతూ 'సీఎం రేవంత్‌రెడ్డి మొండి ఘటం. ఆ మొండితనమే ఆయనను సీఎం పదవి వరకు తెచ్చింది. అయితే నేను, నా పార్టీవాళ్లు కూడా తలతిక్కోళ్లం. అయినప్పటికీ ఐదేళ్లపాటు హాయిగా ప్రభుత్వాన్ని నడిపేటట్లు పూర్తిగా సహకరిస్తాం' అని ప్రకటించడం గమనార్హం. అసద్ మాటలపై సీఎం రేవంత్ స్పందిస్తూ 'మజ్లిస్ పార్టీని ఓడించడానికి నేను కూడా ప్రయత్నించా. కానీ, వీలు కాలేదు. ఎన్నికలప్పుడే రాజకీయాలు. ఆ తర్వాత అభివృద్ధిపైనే దృష్టి సారిస్తా' అని పేర్కొంటూ పరోక్షంగా స్నేహహస్తం అందించారు.

డమ్మీలతో డబుల్ గేమ్...

ఒకవేళ ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి దగ్గరైతే హైదరాబాద్ పార్లమెంటరీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరఫున డమ్మీ అభ్యర్థిని ఎన్నికల బరిలోకి దించేటట్లు పావులు కదుపుతుందా..? అదే నిజమైతే మరి బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఏమిటని చర్చ పాతబస్తీలో జోరుగా జరుగుతోంది. బీఆర్ఎస్‌తో కూడా దోస్తానా కొనసాగించి హైదరాబాద్ వరకు తమకు అనుకూలంగా ఉండే అభ్యర్థిని ఎన్నికల బరిలోకి దించేటట్లు చేస్తుండొచ్చని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల నుంచి డమ్మీ అభ్యర్థులు ఎన్నికల బరిలోకి దిగితే తమకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని మజ్లిస్ పార్టీ భావిస్తోంది.

ఎంబీటీకి చెక్ పెట్టే దిశగా...

హైదరాబాద్ పార్లమెంటరీ స్థానం నుంచి బరిలో నిలిచేందుకు ప్రయత్నిస్తున్న మజ్లిస్ బచావో తెహ్రీక్(ఎంబీటీ) పార్టీ కాంగ్రెస్ పార్టీ నుంచి తనకు పూర్తిస్థాయిలో మద్దతు లభిస్తుందని గంపెడాశతో ఉంది. ఇటీవలి శాసనసభ ఎన్నికలలో యాకుత్‌పురా నియోజకవర్గం నుంచి కేవలం 878 ఓట్ల తేడాతో పరాజయం పొందినా, మజ్లిస్ పార్టీకి చుక్కలు చూపించిన ఆ పార్టీ అధికార ప్రతినిధి అంజదుల్లాఖాన్ ఈసారి హైదరాబాద్ పార్లమెంటరీ స్థానంపై కన్నేశారు. స్థానిక ప్రజాసమస్యలను తెలుసుకుని ప్రజలకు దగ్గరవుతున్నారు. అటు ఎంబీటీతోపాటు ఇటు బీజేపీ అభ్యర్థిని ఎన్నికల బరిలో ఎదుర్కోవాలంటే కాంగ్రెస్ పార్టీకి దగ్గరవడమే రాజకీయంగా కలిసి వస్తుందని భావించిన మజ్లిస్ పార్టీ ఆ దిశగా ముందుకెళుతూ తన ఎన్నికల వ్యూహాన్ని మార్చినట్లు కనిపిస్తోంది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచి

యూనియన్ బ్యాంక్ Union Bank of India

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792/82, మొబైల్ : 7979920517, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

మెసర్స్ సన్‌షైన్ ఇన్ఫ్రా ఇంజినీర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించి (ప్రస్తుతం ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్ రప్టసీ కోడ్ 2016 ప్రకారం లిక్విడేషన్ ప్రక్రియలో ఉన్నది) 5-42-32ఎ, 2వ అంతస్తు, 6/13-14, బ్రాడీపేట, గుంటూరు - 52202.

స్థిరాస్థుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) / 6(2) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్థి/ చరాస్థి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తనఖాపెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు మెసర్స్ సన్‌షైన్ ఇన్ఫ్రా ఇంజినీర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు సంబంధించి (ప్రస్తుతం ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్ రప్టసీ కోడ్ 2016 ప్రకారం లిక్విడేషన్ ప్రక్రియలో ఉన్నది) మరియు హామీదారు (లు) / తనఖాదారు / లు (1) శ్రీమతి గుడిపల్లి లలితా కుమారి, భర్త జి.వి. సుబ్బారావు, 5-42-32-ఎ, రెండవ అంతస్తు, 6/13-14, బ్రాడీపేట, గుంటూరు-522002. (2) శ్రీ చల్లా నాగ ఏకాంబరేశ్వరరావు తండ్రి వెంకటేశ్వర్లు, నెహ్రూ వీధి దగ్గర, పందిల్లపల్లి, చీరాల, వేటపాలెం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. (3) శ్రీ కుందూరు నాగార్జున రెడ్డి తండ్రి కొండారెడ్డి, 6-292/3, వడ్డే బజార్, మార్కాపురం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523316.(4) శ్రీ రావి శివారెడ్డి తండ్రి వెంకటరెడ్డి, 2-161, దొడ్డవారి వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523316. (5) శ్రీ మక్కెన సురేష్, తండ్రి వెంకట కోటయ్య, డోర్ నెం. 28/71, లోయర్ వీధి, కొత్తపేట, వినుకొండ, గుంటూరు జిల్లా-522647, ఆంధ్రప్రదేశ్. (6) శ్రీమతి మన్నెం పద్మాలయ, భర్త సోమేశ్వరరావు, జి.ఎస్.పాలెం, ఖాజీపాలెం గ్రామం, పిట్టలవానిపాలెం మండలం, గుంటూరు జిల్లా-522001. (7) శ్రీ దొడ్డ శ్యామ్ సుందర్ రెడ్డి, తండ్రి వెంకటరెడ్డి, నిర్మల గ్రామర్ స్కూల్, ఉదయ్ డిష్ లేన్, 10వ వార్డు, విజయ్ టాకీస్ దగ్గర, మార్కాపురం, ప్రకాశం జిల్లా - 523316, ఆంధ్రప్రదేశ్. (8) శ్రీమతి దిగ్గంపూడి కల్పన భర్త డి. భాస్కరరెడ్డి, 1-216/171, కార్తికేయనగర్, నాదారం, హైదరాబాద్-500076, తెలంగాణ స్టేట్.(9) శ్రీ దిగ్గంపూడి భాస్కరరెడ్డి, 1-216/171, కార్తికేయనగర్, నాదారం, హైదరాబాద్-500076, తెలంగాణ స్టేట్. (10) శ్రీ చెన్నుపల్లి భాస్కరరెడ్డి తండ్రి రమణమూర్తి, 8-1-5241, సుమిత్రానగర్, బద్వేల్, కడప జిల్లా-516227, ఆంధ్రప్రదేశ్ (11) శ్రీ కుక్కపల్లి రామారావు తండ్రి శ్రీ పాపారావు, ఫ్లాట్ సి 103, హెచ్.నెం.8-3-324, క్రిష్ణా అపార్ట్‌మెంట్స్, యెల్లారెడ్డిగూడ, అమీర్‌పేట, హైదరాబాద్ - 500073 (తెలంగాణ) (12) శ్రీమతి తిమ్మారెడ్డి వెంకట రమ, భర్త టి. దుర్గిరెడ్డి, డోర్ నెం. 8-3-228/219/ఎ, 4వ అంతస్తు, రెహ్మత్‌నగర్, యూసఫ్‌గూడ-50045, తెలంగాణ. (13) శ్రీమతి కుక్కల రెడ్డి ప్రవంతి భర్త కె. చంద్రమోహన్‌రెడ్డి, డోర్ నెం. 8-3-228/219/ఎ, 4వ అంతస్తు, రెహ్మత్‌నగర్, యూసఫ్‌గూడ-50045, తెలంగాణ. (14) శ్రీ గుడిపల్లి వెంకట సుబ్బారావు తండ్రి వెంకట నారాయణ, 5-8-6, మొదటి లేన్, 7వ క్రాస్, బ్రాడీపేట, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్. (15) శ్రీమతి మక్కెన రమాదేవి, భర్త యమ్. వెంకట కోటయ్య, హెచ్.నెం. 28-72, సి.పి.ఐ. ఆఫీస్ వెనుక ప్రక్క, కొత్తపేట, వినుకొండ, గుంటూరు-522647, ఆంధ్రప్రదేశ్. (16) శ్రీమతి సి.హెచ్. వెంకటేశ్వరమ్మ భర్త సి.హెచ్. ఎన్. ఏకాంబరేశ్వరరావు, నెహ్రూ వీధి దగ్గర, పందిల్లపల్లి, చీరాల, వేటపాలెం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523184. (17) శ్రీమతి కుందూరు శ్రీలత, భర్త కె.కృష్ణమోహన్ రెడ్డి, 1-202, జిబిఎ, చెన్నకేశవనగర్, మార్కాపురం, ప్రకాశం జిల్లా-523316, ఆంధ్రప్రదేశ్. (18) శ్రీ మక్కెన వెంకట కోటయ్య, హెచ్.నెం. 28-72, సి.పి.ఐ. ఆఫీస్ వెనుక ప్రక్క, కొత్తపేట, వినుకొండ, గుంటూరు-522647, ఆంధ్రప్రదేశ్ నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తేది.31-12-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 103,25,73,399.20 పై॥ (అక్షరములా నూట మూడు కోట్ల ఇరవై ఐదు లక్షల డెబ్బై మూడు వేల మూడు వందల తొంబై తొమ్మిది రూపాయల ఇరవై పైసలు మాత్రమే) దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిలో తేది.27-03-2024న ఆన్‌లైన్ ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.

స్థిరాస్థి వివరములు : రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, గచ్చిబౌలి గ్రామం, జనార్దన్ హిల్స్ వద్ద సర్వే నెం. 50 లోని ప్లాట్ నెంబర్లు 5,6,7,8,9,10 నందు "తిరుమల ప్లాటినం" పేరిట మొత్తం 2929 చ॥గ॥లు విస్తీర్ణంలో నిర్మించిన భవన సముదాయం యొక్క పశ్చిమ భాగంలో 270 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా భూమితో పాటు రెండవ ఫ్లోర్‌లోని 3బి(బి3) కలిగిన 9000 చ॥అ॥ల కామన్ ఏరియాతో కలుపుకొని ప్రత్యేకంగా వెండర్ వాడకం కొరకు సబ్ సెల్లార్ నందు ఐదు కార్ పార్కింగ్‌లు మరియు సెల్లార్ నందు ఐదు కార్ పార్కింగ్‌లు కలిగిన ఆస్థి శ్రీ గుడిపల్లి వెంకట సుబ్బారావు తండ్రి వెంకటనారాయణకు చెందినది. హద్దులు : తూర్పు : లిఫ్ట్, మెట్లు, వరండా మరియు భూమి యజమానికి చెందిన పోర్షన్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై మరియు రోడ్, దక్షిణం : ఓపెన్ టు స్కై మరియు భూమి (ఆస్థి వివరణ క్రయదస్తావేజు నెం. 9309/2015/SRO, కూకట్‌పల్లి, తేది. 14-10-2015) నందు సూచించబడినది.

రిజర్వుధర : రూ॥ 5,96,70,000/- (అక్షరములా ఐదు కోట్ల తొంబై ఆరు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ॥ 59,67,000/- (అక్షరములా యాభై తొమ్మిది లక్షల అరవై ఏడు వేల రూపాయలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 5,96,700/- (అక్షరములా ఐదు లక్షల తొంబై ఆరు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే)
వేలం సమయం : మ॥ 12గం॥ల నుండి సా॥ 5గం॥ల వరకు సంప్రదించవలసిన బ్రాంచి అధికారి ఫోన్ నెం. : 9441409063

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్థిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : www.mstcecommerce.com
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది. 05-03-2024
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి & ఛీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

కర్రతో బాది యువకుడి హత్య

- మద్యం తాగిన అనంతరం ఘర్షణ
- సోదరి పట్ల అసభ్యంగా మాట్లాడడమే కారణం


మృతి చెందిన విశాల్ సింగ్

గచ్చిబౌలి: మద్యం తాగిన అనంతరం తన సోదరి పట్ల అసభ్యంగా మాట్లాడటంతో ఓ యువకుడిని కర్రతో బాది హత్య చేసిన సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ వెంకన్న తెలిపిన మేరకు.. టోలీచౌకీకి చెందిన విశాల్ సింగ్(32) మణికొండకు చెందిన ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. వేధింపుల నేపథ్యంలో యువతి కుటుంబ సభ్యులు మందలించడంతో సంవత్సర కాలంగా దూరంగా ఉన్నాడు. సోదరిని వేధించాడని మనసులో పెట్టుకొని విశాల్ సింగ్‌ను అతని బంధువైన అర్జున్‌సింగ్ ద్వారా యువతి సోదరుడు శ్యామ్ శుక్రవారం రాత్రి 8 గంటలకు మణికొండకు పిలిపించాడు. అర్ధరాత్రి మద్యం తాగిన అనంతరం యువతి ప్రస్తావన రావడంతో విశాల్ సింగ్ ఆమెను అసభ్య పదజాలంలో దూషించాడు. దీంతో శ్యామ్ కర్రతో తలపై కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఉస్మానియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 2 గంటలకు మృతి చెందాడు. యువతి సోదరుడు శ్యామ్ అలియాస్ షాను, అర్జున్‌తో పాటు బయ్యా, యువతి కుటుంబ సభ్యులైన సుమెన్, రాజేష్, సోనీ, అరుణ్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు. నిందితులంతా పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. రెండు ప్రత్యేక బృందాలు నిందితుల కోసం గాలిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

మేడ్చల్ పరిధిలో ఇద్దరు, పోచారం పరిధిలో ఒకరు మృత్యువాత

మేడ్చల్ రూరల్: మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు అక్కడికక్కడే మరణించగా పలువురు గాయాలపాలయ్యారు. దైవదర్శనానికి ఆటోలో వెళుతూ ప్రమాదానికి గురై ఒకరు ప్రాణాలు కోల్పోయి, ఐదుగురు గాయాలపాలు కాగా మరో ఘటనలో బైక్ పై వెళ్తున్న వ్యక్తి అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొల్తూర్ గ్రామానికి చెందిన చింతల బాబుశంకర్(40) గత శుక్రవారం శామీర్‌పేటకు వెళ్లి సాయంత్రం తిరిగి వస్తుండగా మార్గమధ్యలోని మేడ్చల్ మండలం సోమారం గ్రామ సమీపంలో అతని బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. ప్రమాదంలో బాబు శంకర్ అక్కడికక్కడే మరణించాడు.

దైవ దర్శనానికి వెళుతూ....
నగరంలోని బండ్లగూడకు చెందిన మల్లేశ్(40) తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం కొమురవెల్లి మల్లన్న దర్శనం చేసుకునేందుకు ఆటోలో బయలుదేరారు. మేడ్చల్ చెక్‌పోస్ట్ నుండి కిష్టాపూర్ రోడ్డులో వెళ్తున్న వీరి ఆటో హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన ఉన్న పిల్లర్‌ను ఢీ కొట్టడంతో ఆటో నడుపుతున్న మల్లేశ్ అక్కడికక్కడే మరణించగా కుటుంబ సభ్యులు ఐదుగురు గాయాలపాలయ్యారు. మేరకు కేసు నమోదు చేసుకున్న మేడ్చల్ పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం కుటుంబీకులకు అప్పగించారు.

జాతీయ రహదారిపై..
పోచారం: రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ రాజు తెలిపిన మేరకు.. శనివారం మధ్యాహ్నం ఓ గుర్తుతెలియని వ్యక్తి తూలుకుంటూ వచ్చి అన్నోజిగూడలోని జాతీయ రహదారి పైన పడుకున్నాడు. అటువైపు వెళ్తున్న వాహనదారులు గమనించి అతన్ని రోడ్డు పక్కన పడుకోబెట్టారు. కొద్దిసేపటి తర్వాత అతను మేల్కొని మళ్లీ జాతీయ రహదారిపైకి వచ్చి పడుకున్నాడు. ఆ సమయంలో వేగంగా వెళ్తున్న కారు ఢీ కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడిగా శరత్‌చంద్రారెడ్డి

ఘట్‌కేసర్: రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడిగా మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి నియమితులయ్యారు. పీసీబీ చైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి .శాంతకుమారిని నియమించగా, స్థానిక సంస్థల ప్రతినిధుల సభ్యుడిగా జెడ్పీ చైర్మన్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ కాలుష్యాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని, పీసీబీ మండలి సభ్యుడిగా నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ధన్యావాదాలన్నారు.

'కాకా'కు నేను శిష్యుడిని

మంత్రి పొన్నం ప్రభాకర్


విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హిమాయత్‌నగర్: కాంగ్రెస్ సీనియర్ నేత దివంగత వెంకటస్వామి (కాకా)కి తాను శిష్యుడినని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం ఎల్బీస్టేడియంలో నిర్వహించిన వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం క్రికెట్ టీ -20 టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు వివేక్ వెంకట స్వామి, గడ్డం వినోద్‌లతో కలిసి విజేతలకు ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ వెంకటస్వామి ఆలోచనలు వారి కుమారులు వివేక్ వెంకటస్వామి ముందుకు తీసుకెళ్తున్నారన్నారు.

కానిస్టేబుల్‌పై దాడి కేసులో ముగ్గురి అరెస్టు

రాంగోపాల్‌పేట్: కానిస్టేబుల్ దాడి కేసులో ముగ్గురిని గోపాలపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. పోలీసులు తెలిపిన మేరకు.. రామంతపూర్‌కు చెందిన చరణ్ మహంకాళి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. ఈ నెల 7వ తేదీ రాత్రి 9గంటల సమయంలో విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతున్నారు. ఆయన వాహనం రెజిమెంటల్‌బజార్ వద్దకు రాగానే ముగ్గురు వ్యక్తులు యాక్టివా వాహనంపై వచ్చి ఆయన ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. చూసుకుని వాహనాన్ని నడపాలని చరణ్ సూచించారు. దీంతో వీరి మధ్య మాటమాటా పెరిగి గొడవ పెద్దది కాగా ముగ్గురు వ్యక్తులు కలిసి కానిస్టేబుల్‌పై దాడి చేశారు. దీంతో ఆయన ముఖానికి తీవ్ర గాయాలు కావడంతో పాటు చేయి విరిగింది. దీంతో అదే రోజు గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసికున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించి దాడికి పాల్పడింది యాకుత్‌పురాకు చెందిన మహ్మద్ ఫైజల్ అహ్మద్ (19), మహ్మద్ రాజ్ అలీఖాన్ (20), మహ్మద్ షకీబ్ ఎర్ రెహ్మాన్ (20)లుగా గుర్తించి శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

నేడు నాగోలులో బ్రాహ్మణ శంఖారావం

నాగోలు: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైష్ణవి ప్రసాద్‌కు సంఘీభావంగా, జంటనగరాల అన్ని బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 4.00 గంటలకు నాగోల్‌లోని అనంతుల అంజిరెడ్డి గార్డెన్స్‌లో బ్రాహ్మణ శంఖారావం నిర్వహిస్తున్నట్లు భాగ్యనగర్ బ్రాహ్మణ సొసైటీ అధ్యక్షుడు దుడ్డు సుబ్రమణ్యం తెలిపారు. శంఖారావం సభకు బ్రాహ్మణులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు శనివారం కొత్తపేట మారుతి నగర్‌లో శంఖారావం సభ సన్నాహక సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశం బ్రాహ్మణ సంఘాల నాయకులు వంశీ, వెంట్రా ప్రగడ సుబ్బారావు, రాజేశ్వరరావు, తులసి శ్రీనివాస్, మునిపల్లె శ్రీనివాస్, మంగు రాఘవరావు, బందా విశ్వేశ్వర్ రావు, చంద్రమౌళి, ఎంవీఆర్ శాస్త్రి, ఏవీఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 1.. 18 ఏళ్లు నిండితే...
ఓటు నమోదుకు మరో అవకాశం

ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు
ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకోవచ్చు


ఓటరు జాబితాలో బూత్ లెవల్ ఆఫీసర్లు

బంజారాహిల్స్: త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల నాటికి అర్హులైన వారందరినీ ఓటరు జాబితాలో చేర్చేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. ఇందుకు ఏప్రిల్ 1.. 2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారంతా కొత్తగా ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని మరో అవకాశం కల్పించింది. ఇందుకోసం పోలింగ్ బూత్‌ల వారీగా జీహెచ్ఎంసీ అధికారులు ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి అర్హులైన వారందరి నుంచి దరఖాస్తులు తీసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించింది.

- ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధి కిందికి వచ్చే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్, హిమాయత్‌నగర్ డివిజన్ల పరిధిలో ఉన్న 245 పోలింగ్ బూత్‌ల పరిధిలో అర్హులైన కొత్త ఓటర్ల నమోదు కోసం అధికారులు సమాయత్తం అవుతున్నారు.
- వచ్చే ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం చేస్తున్న కసరత్తులో భాగంగా ఓటు నమోదుకు తుది అవకాశం కల్పించారు.
- ఇటీవలే నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ శాతం తగ్గిన నేపథ్యంలో ఈ సారి 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు వేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. యువత ఓటుహక్కుతో సమర్థులైన నాయకులను పార్లమెంట్‌కు పంపించవచ్చన్నది కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఉద్దేశం. ఇందుకోసం కొత్త ఓటర్లను, యువతీయువకులను ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌లకు రప్పించేందుకు ప్రోత్సహించే కార్యక్రమాలను కూడా పోలింగ్ రోజున నిర్వహిస్తున్నారు.
- మరోవైపు అర్హులైన యువతీయువకుల పేర్లు నమోదు చేయడంతో పాటు మార్పులు, చేర్పులు, పేర్ల తొలగింపునకు అవకాశం కల్పించారు.
- ఆన్‌లైన్‌తో పాటు జీహెచ్ఎంసీ కార్యాలయాల్లో సంబంధిత ఫారాలను పూర్తిచేసి ఓటు నమోదు చేసుకోవచ్చు.
- ఓటు నమోదు కోసం ప్రభుత్వ, ప్రైవేటు, డిగ్రీ, ఇంటర్, ఇంజనీరింగ్ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.
- 2024 ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఉంటే వారి ఓటు కోసం పేర్లు అక్కడికక్కడే నమోదు చేస్తారు.
- ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగం గురించి, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యత గురించి, దేశ భవిష్యత్తు కోసం ఓటు అవసరాన్ని గుర్తించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.
- గత అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ఈ సారి కూడా గుర్తించిన కళాశాలల్లో స్వీప్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

ఖైరతాబాద్‌లో 2,96,383 మంది ఓటర్లు...

ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో ఆరు డివిజన్లలో 245 పోలింగ్ బూత్‌లు ఉండగా ఫిబ్రవరి 8న విడుదల చేసిన ఓటరు తుది జాబితా ప్రకారం 2,96,383 మంది ఓటర్లు నమోదయ్యారు.

- ఇందులో పురుషులు 153833, మహిళలు 142516, థర్డ్ జెండర్ 34 మంది ఉన్నారు. అప్పుడు ఇచ్చిన అవకాశంలో అర్హులైన యువత కొత్తగా 3209 మంది ఓటర్లుగా నమోదయ్యారు.
- తాజాగా ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారంతా ఓటరుగా నమోదు చేసుకుంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వీరంతా ఓటు వేసేందుకు అర్హులు కానున్నారు.

యువత ఓటు నమోదు చేసుకోవాలి



ఇటీవల రెండు సార్లు ఓటరు నమోదుకు అవకాశం కల్పించారు. ఆ రెండు సమయాల్లోనూ అర్హులైన యువత ఓటు నమోదుకు పెద్ద సంఖ్యలో ముందుకువచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం 18 ఏళ్లు నిండిన వారంతా వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసేవిధంగా మరోసారి కల్పించిన అవకాశాన్ని అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలి. ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరిగింది. ఓటరుగా నమోదయ్యేందుకు మరోసారి అవకాశం ఇచ్చిన దృష్ట్యా యువత స్పందించి నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉంది. యువతను ఇందుకోసం సన్నద్ధం చేస్తున్నాం. పార్లమెంట్ ఎన్నికలు ఏప్రిల్‌లో జరిగే అవకాశం ఉండడంతో ప్రతి వయోజనుడిని ఓటరు జాబితాలో చేర్చి ప్రస్తుతం విడుదలైన తుది జాబితాకు అదనంగా కొత్త అనుబంధ జాబితాను విడుదల చేస్తారు. కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. ఎన్నికల సంఘం గత ఏడాది నుంచి జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ నెలల్లో ఓటు నమోదుకు అవకాశం కల్పిస్తుంది. దరఖాస్తుల ప్రక్రియ అనంతరం ఓటరు జాబితా విడుదల చేస్తున్నారు.

– ప్రశాంతి, ఉప కమిషనర్, జీహెచ్ఎంసీ జూబ్లీహిల్స్ సర్కిల్–18

నేడు డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల కృతజ్ఞతాభినందన సభ

పంజగుట్ట: ప్రభుత్వ డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చేర్చి, పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతాభినందన సభ రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డిగ్రీ లెక్చరర్స్ ఫోరం అధ్యక్షులు డాక్టర్ సి.హెచ్.కిషోర్ కుమార్ తెలిపారు. ఈ నెల 10వ తేదీ ఆదివారం (నేడు) ఖైరతాబాద్ లోని రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శనివారం ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఆయన మాట్లాడుతూ... సమావేశానికి రాష్ట్రంలోని 132 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలల్లో పనిచేస్తున్న 1940 మంది గెస్ట్ లెక్చరర్స్ హాజరౌతారని తెలిపారు. ముఖ్య అతిథులుగా ఐటీ శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్, కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి, గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌లు పాల్గొంటారని తెలిపారు.

ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

లిబర్టీ: రాష్ట్ర ప్రగతి కోసం ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రజా పాలన అందిస్తుందని కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్ అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారంటీలు అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధి నిరూపించుకుందని పేర్కొన్నారు. లిబర్టీ ప్లాజాలోని జన సంక్షేమ సంఘం కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిగా మార్చిందని, ప్రభుత్వం నడపడానికి కష్టంగా ఉందన్నా అయినా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజాహితం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. జన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకటనారాయణ మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన హామీలకు ప్రభుత్వం నిర్దిష్ట గడువులో అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.

నేత్రోత్సవం.. శ్రీవారి బ్రహ్మోత్సవం


చిన్న శేషవాహనంపై ఊరేగుతున్న స్వామివారు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ టీటీడీ శ్రీ వెంకటేశ్వరస్వామి నాల్గవ బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు ఉదయం చిన్న శేష వాహనంపై తిరువీధుల్లో ఊరేగగా, సాయంత్రం, హంస వాహన సేవను నిర్వహించారు. వాహన సేవల్లో ఊరేగుతున్న శ్రీవారిని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఆలయ పరిసరాలన్నీ గోవింద నామస్మరణతో మార్మోగాయి. డప్పు చప్పుళ్ళు, కోలాటాల నడుమ స్వామివారి వాహన సేవలు అంగరంగ వైభవంగా జరిగాయి.

పరవశింపజేసిన శివతాండవం


శివతాండవం చేస్తున్న యువశ్రీ


శివలింగానికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

బంజారాహిల్స్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బంజారాహిల్స్ రోడ్డు నెంబర్–14లోని నందినగర్ బ్రహ్మకుమారీ సెంటర్‌లో అర్ధరాత్రి లింగోద్భవ సమయాన నిర్వహించిన శివ తాండవం భక్తులను తన్మయత్వానికి గురిచేసింది. నృత్యకారిణి యువశ్రీ వేదికపై శివతాండవంతో శివరాత్రి పర్వదినానికే వన్నెలద్దారు. శివ పరమాత్మకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి పూజలు నిర్వహించారు. గాయని అభిజ్ఞ ఆలాపించిన భక్తి గీతాలు భక్తులను పరవశింపజేశాయి. బ్రహ్మకుమారీస్ ఈ కార్యక్రమంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐఏఎస్ అధికారి జయేష్‌రంజన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అన్ని పార్టీలు బీసీలకు సీట్లు కేటాయించాలి

లిబర్టీ: అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు సముచితమైన లోక్‌సభ సీట్లు కేటాయించాలని బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి కోరారు. రాజకీయంగా వెనుకబడిన బీసీ కులాలకు రాజకీయంగా మరింత పెద్దపీట వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ భారతీయ రాష్ట్ర సమితి బీజేపీ తదితర పార్టీలు లోక్‌సభ ఎన్నికల సందర్భంగా సీట్లు కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... బీసీల అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. అదే క్రమంలో రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ కనీసం ఏడు స్థానాలు కేటాయించి బీసీల మనస్సును దోచుకోవాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం బీజేపీ, బీఆర్ఎస్ సముచితమైన టికెట్లు కేటాయించి బీసీల రాజకీయ అభివృద్ధికి తోడ్పడాలని కుమారస్వామి విన్నవించారు.

నిబంధనలు పాటించని వాహనదారులపై కొరడా


అవగాహన కల్పిస్తున్న పంజగుట్ట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

బంజారాహిల్స్: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ దూసుకుపోతున్న వాహనదారులపై పంజగుట్ట ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝళిపించారు. శనివారం బంజారాహిల్స్ రోడ్డు నెంబర్–3లోని ముఫకంజా కాలేజ్ రోడ్డులో రాంగ్‌రూట్‌లో వస్తున్న ద్విచక్ర వాహనాలకు భారీగా జరిమానా విధించారు. పంజగుట్ట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ గౌస్‌ఖాన్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టి హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న వారిని ఆపి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి జరిమానా విధించారు. అలాగే నెంబర్‌ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి కూడా జరిమానాలు విధించి నెంబర్ ప్లేట్ ఏర్పాటుచేసుకునే వరకు వదిలిపెట్టలేదు. కొంతమంది వాహనదారులు సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తూ బైక్‌లను నడుపుతున్నారని, ఇలా నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్రమాదం పొంచి ఉంటుందని, వీరి వల్ల ఇతరులకు కూడా ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు.

నేడు బీజేపీ ఓబీసీ మోర్చా సమావేశం

రహమత్‌నగర్: బోరబండ డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా కమిటీ సమావేశం దేవయ్య బస్తీ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం నిర్వహించనున్నట్లు డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్ తెలిపారు. బోరబండలో శనివారం ఆయన మాట్లాడుతూ... ఓబీసీ సామాజిక సమ్మేళన్ పేరుతో జరుగునున్న సమావేశంలో ఓబీసీలను ఏకతాటిపైకి తీసురావడమే లక్ష్యం అన్నారు. నగర బీజేపీ ఓబీసీ మోర్చా నాయ కులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీజేపీ నాయకులు పాల్గొంటారని చెప్పారు.

విదేశీ విద్యపై అవగాహన


ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి మల్లారెడ్డి

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్డు నెంబర్–1లోని హయత్‌ప్లేస్ హోటల్‌లో శనివారం ది గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్–2024ను నిర్వహించారు. గ్లోబల్ ట్రీ సంస్థ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల ప్రతినిధులు ఇందులో పాల్గొని తమ సంస్థల్లో విద్యావకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ ఫెయిర్‌ను మాజీ మంత్రి మల్లారెడ్డి, సీబీఐటీ ప్రొఫెసర్ ఎస్ఎల్ఎస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సీవీ నర్సింహులు ప్రారంభించారు. గ్లోబల్ ట్రీ, మల్లారెడ్డి యూనివర్శిటీలు పరస్పర సహకారం అందిస్తున్నాయన్నారు. యూకే, యూఎస్ఏ, ఆస్ట్రేలియా, యూరప్ తదితర దేశాలకు చెందిన 50 యూనివర్శిటీలు ఇందులో పాలుపంచుకున్నాయి. 1100 మందికి పైగా విద్యార్థులు ఈ ఫెయిర్‌ను సందర్శించి ఆయా విశ్వవిద్యాలయాల్లో చదువులు, స్కాలర్‌షిప్‌లు, వసతి తదితర అంశాలపై అవగాహన పెంచుకున్నారు. కార్యక్రమంలో శ్రీకర్ అలపాటి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న విజయారెడ్డి


పంజగుట్ట: ఎండలు, వేడి తీవ్రం అవుతున్న నేపథ్యంలో వీలున్న చోట చలివేంద్రాలు ఏర్పాటు చేసి పాదచారులు, వాహనదారుల దాహార్తిని తీర్చాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బీఎస్ మక్తాలో కాంగ్రెస్ నాయకుడు షేక్ ఇబ్రహీం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. పరిశుభ్రమైన మంచినీరు, చలివేంద్రం పరిసరాల్లో శుభ్రత పాటించాలని ఈ సందర్భంగా విజయారెడ్డి నిర్వాహకులకు సూచించారు. సోమాజిగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నారికెల నరేష్, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం


శివగంగానగర్ ఆలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

రహమత్‌నగర్: రహమత్‌నగర్, బోరబండ డివిజన్లలో శివపార్వతుల కల్యాణోత్సవాలు శుక్రవారం రాత్రి కనుల పండువగా జరిగాయి. ఎస్పీఆర్‌హిల్స్‌లోని గోరఖ్‌నాథ్ పశుపతి శివాలయం, బ్రహ్మంగారి ఆలయం, శివగంగా ఆలయం, ఇందిరానగర్ ఫేజ్–2 సాయిబాబా ఆలయం, రహమత్‌నగర్ మార్కండేయ ఆలయాల్లో నిర్వహించిన శివ పార్వతుల కల్యాణోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, నవయుగ నిర్మాణ్ సంస్థ వ్యవస్థాపకుడు నవీన్ యాదవ్, నగర కాంగ్రెస్ నాయకుడు భవానీశంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఆయా ఆలయాల్లో ఉపవాస దీక్ష చేపట్టిన శివ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శ్రీవారికి ప్రత్యేక పూజలు


కల్యాణోత్సవంలో పాల్గొన్న రవిశేఖర్‌రెడ్డి

వెంగళరావునగర్: జూబ్లీహిల్స్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం బ్రహ్మోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం జరిగిన పూజా కార్యక్రమాల్లో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నేతలు ఆయనను సన్మానించారు.

భక్తిశ్రద్ధలతో లింగోద్భవ పూజలు


పూజల్లో దేదీప్య విజయ్ దంపతులు

వెంగళరావునగర్: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం తెల్లవారు జాము నుంచి అర్ధరాత్రి వరకు వివిధ శివాలయాల్లో పూజలు జరిగాయి. ఆయా ఆలయాలు భక్తజనంతో పోటెత్తాయి, కాగా మధురానగర్‌కాలనీలోని శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయం, వెంగళరావునగర్‌కాలనీలోని శ్రీరామాంజనేయ స్వామి దేవస్థానం, జీటీఎస్ కాలనీలోని జీటీఎస్ టెంపుల్ తదితర ప్రాంతాల్లోని ఆలయాల్లో రాత్రి 9 గంటల నుంచి నంది వాహనసేవలు ప్రారంభించారు. అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలను నిర్వహించారు. ఆయా పూజా కార్యక్రమాల్లో వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ దంపతులు పాల్గొన్నారు. వెంగళరావునగర్, సిద్ధార్థనగర్, మధురానగర్, కళ్యాణ్‌నగర్, రాజీవ్‌నగర్, యూసుఫ్‌గూడ, యాదగిరినగర్, జవహర్‌నగర్ ప్రాంతాల్లోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు.

ఎమ్మెల్యే దృష్టికి బస్తీ ఎన్నికల వివాదం

రహమత్‌నగర్: బోరబండ డివిజన్ మధురానగర్ బస్తీ ఎన్నికల వివాదం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చెంతకు చేరింది. కొత్త కమిటీ చెల్లదంటూ, తదుపరి ఎన్నికలు జరిగే వరకూ తానే అధ్యక్షుడిగా కొనసాగుతానంటూ బస్తీ వాసులతో కలిసి ఆనంద్ శనివారం ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి మధురానగర్ బస్తీలో పర్యటించనున్నారు. బస్తీవాసులు ఫక్రుద్దీన్, నరసింహగౌడ్, తిరుపతయ్య, నసీర్, హనీఫ్, యూసుఫ్, శివకుమార్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి


అవార్డులు స్వీకరించిన మహిళలతో అడ్వకేట్ జేఏసీ ప్రతినిధులు

హిమాయత్‌నగర్: మహిళలు విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎదిగినప్పుడే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది డాక్టర్ ఉపాధ్యాయ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో సౌత్ ఇండియా అడ్వకేట్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళా శక్తిని గుర్తించి గౌరవించినప్పుడే సమాజం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్నారు. హైకోర్టు న్యాయవాది నవీన్ రాజ్ మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అఘాత్యాలను ఎదుర్కొనేందుకు ప్రతి బాలికా తప్పనిసరిగా కరాటే, కర్ర సాము, పలు విద్యల్లో శిక్షణ తీసుకోవాలని సూచించారు. సౌత్ ఇండియా అడ్వకేట్స్ జేఏసీ అధ్యక్షులు సుధా నాగేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం నాగేందర్ మాట్లాడుతూ... తమ సంస్థ సుప్రీంకోర్టు బెంచ్‌ను హైదరాబాద్ తరలించేందుకు కృషి చేస్తుందని త్వరలోనే ఇది ఫలిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేజర్ డాక్టర్ డి.జయసుధ చౌదరి, డాక్టర్ రుమిలా సీతారాం కుమార్, పరమేశ్వరి జగారిలకు మహిళా రత్న అవార్డు 2024లను ప్రదానం చేస్తూ శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, హైకోర్టు న్యాయవాదులు శ్రీధర్, ఫ్రాంక్లీ వెంకటేశ్వర్లు, పి.సతీష్‌తో పాటు హైకోర్టు, సుప్రీం కోర్టు, జిల్లా కోర్టు న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

ముగ్గుతో శివపార్వతుల చిత్రం



శ్రీనగర్‌కాలనీ: ఎల్లారెడ్డిగూడకు చెందిన లత అనే యువతి ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన మహోత్సవాల్లో భాగంగా ముగ్గులతో శివ పార్వతుల చిత్రాన్ని గీసి తన భక్తిని చాటుకుంది. శివ భక్తులను ఈ చిత్రం అమితంగా ఆకట్టుకుంది. చిత్రకళలో మెళకువలు నేర్చుకుంటున్న లత ఇలా తన ప్రతిభనకు కనబరిచారు. చిత్రకారిణి ప్రతిభను నిర్వాహకులు అభినందించారు.

కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ జీఓ–16ను రద్దు చేయాలి

పంజగుట్ట: రాజ్యాంగ విరుద్ధమైన కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ జీవో 16ను రద్దుచేసి నేరుగా నియామకాలు చేపట్టి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యలో నాణ్యత, ప్రమాణాలు పాటించాలని ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కాంట్రాక్ట్ లెక్చరర్‌లను క్రమబద్ధీకరిస్తే జరిగే నష్టలపై రూపొందించిన పుస్తకాన్ని కమిటీ అధ్యక్షుడు సైదుల్ రెడ్డి, ప్రతినిధులు శంకర్, ఖలీల్, సంపత్ కుమార్, ఏడుకొండలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ నియామకాల్లో ఎలాంటి నోటిఫికేషన్లు లేకుండా, రూల్ ఆఫ్ రిజర్వేషన్, రాత పరీక్ష, మెరిట్ లిస్టు, ఇంటర్వ్యూ లాంటివి ఏమీ పాటించలేదన్నారు. ఇలా నేరుగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చెయ్యడం రాజ్యాంగ విరుద్ధమని పలు రాష్ట్రాల అత్యున్నత న్యాయ స్థానాలు స్పష్టమైన తీర్పు ఇచ్చిన విషయం గుర్తుచేసుకోవాలన్నారు. తాము కూడా తెలంగాణ అత్యు న్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించామని హైకోర్టు గత సంవత్సరం మే 4వ తేదీన తుది తీర్పు వచ్చే వరకు కాంట్రాక్ట్ ఉద్యోగులకు నియామక ఉత్తర్వులు ఇవ్వరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ క్రమబద్ధీకరణలో సుమారు వెయ్యి మంది అర్హత లేకున్నా నకిలీ సర్టిఫికెట్లు, దొంగ డాక్టరేట్ పట్టాలతో నియామకాలు పొందారని ఆరోపించారు.

స్థలం ఖాళీ చేయాలంటూ బెదిరింపు: పోలీసులకు బాధితుడి ఫిర్యాదు

బంజారాహిల్స్: గత 25 సంవత్సరాలుగా తాము ఉంటున్న స్థలాన్ని ఖాళీ చేయించాల్సిందిగా గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపులకు గురిచేస్తున్నారని, వీరి నుంచి తమకు ప్రాణ హాని ఉందని కంచర్ల సీతారామారావు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంజారాహిల్స్ రోడ్డునెంబర్–13లోని వైట్‌హౌస్ వెనుకన ప్లాట్‌లో గత పాతికేళ్లుగా కుటుంబంతో కలిసి ఉంటున్నామని, తమకు ఆధార్‌కార్డు, ఓటరు గుర్తింపు కార్డు కూడా ఉన్నాయని, ఈ నేపథ్యంలోనే మూడు రోజుల నుంచి కొంతమంది ఈ ప్లాట్ ఖాళీ చేయాలని వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. బుల్డోజర్లు, ట్రాక్టర్లు తీసుకువచ్చి తమను బలవంతంగా బయటకు పంపించే ఏర్పాటుచేస్తున్నారన్నారు. ఈ స్థలంపై హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, ఎలా తమను ఖాళీ చేయిస్తారని ప్రశ్నించారు. తమను బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని వారు కోరారు.

ప్రమాదకరంగా నాలా ప్రహరీ


బంజారాహిల్స్ రోడ్ నెం. 13 అంబేద్కర్‌నగర్ బస్తీలో ప్రమాదకరంగా ఉన్న నాలా ప్రహరీ

బంజారాహిల్స్: నాలాల్లో పూడిక తొలగించిన తర్వాత సంబంధిత కాంట్రాక్టర్, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో బస్తీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెం. 13లోని అంబేద్కర్‌నగర్ బస్తీలో కొద్ది రోజుల క్రితం జేసీబీ సహాయంతో నాలాలోని పూడిక వ్యర్థాలను తొలగించారు. జేసీబీ నాలాలోకి వెళ్ళే విధంగా నాలా గోడను కూల్చివేసి పనులు చేశారు. పనులు పూర్తయి చాలా రోజులు గడుస్తున్నప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ నాలా ప్రహరీని నిర్మించలేదు. దీంతో ఇక్కడ చిన్న పిల్లలు, పెద్ద వారు నాలాలో పడిపోయే ప్రమాదం ఉంది. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సాయిబాబాకు అన్నాభిషేకం



బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెంబర్–12లోని విశ్వ సాయి మందిరంలో కొలువు దీరిన సాయిబాబాకు శనివారం మాఘ మాస మహోత్సవంలో భాగంగా అన్నాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకున్నారు.

సొంత వ్యాపారంతో ఉజ్వల భవిష్యత్



సాక్షి, సిటీబ్యూరో: ఉజ్వల భవిష్యత్తు కోసం కలలు కనే వారికి సొంత వ్యాపారంతో అది సాధ్యం అవుతుందని ఫ్రాంచైజ్ బ్రిగేడ్ సీఈవో ప్రవీణ్ తెలిపారు. తాజ్ కృష్ణలో శనివారం భారతదేశపు ప్రీమియర్ మల్టీసిటీ ఫ్రాంచైజ్ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ప్రముఖ ఫ్రాంచైజ్ బిజినెస్ కన్సల్టేషన్ సంస్థ ఫ్రాంఛైజ్ బ్రిగేడ్ అన్నారు. ఫ్రాంచైజీ విస్తరణ, ఫ్రాంచైజ్ కన్సల్టింగ్, మార్కెటింగ్ వ్యూహాలు, విభిన్న పరిశ్రమలలో బ్రాండ్ బిల్డింగ్‌లో దశాబ్ద కాలంగా ముందంజలో ఉందన్నారు. దేశ, విదేశాలలో 1500పైగా ఫ్రాంచైజీలను విజయవంతంగా నియమించామన్నారు. ఫ్రాంచైజ్ బ్రిగేడ్తో కనెక్ట్ అవ్వడం అంటే సొంత యజమానిగా మారడమేనన్నారు. మీ నగరంలో మీ సొంత వ్యాపారాన్ని ప్రారంభించడం ద్వారా మీ భవిష్యత్తుకు బాధ్యత వహించవచ్చని తెలిపారు.

కాళ్ల బేరం ఓకే

ఎట్టకేలకు బీజేపీతో కుదిరిన చంద్రబాబు పొత్తు

సాక్షి, న్యూఢిల్లీ/సాక్షి, అమరావతి: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు మూడు రోజుల పాటు ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇంటి ముందు పడిగాపులు పడిన అనంతరం ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీతో టీడీపీ – జనసేన పొత్తు కుదిరింది. ఈ మేరకు శనివారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌లు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల సంపూర్ణ మద్దతు తమకు ఉంటుందని ఆశిస్తున్నట్లు వారు ఆకాంక్షించారు. పొత్తుల వ్యవహారంలో బీజేపీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు మూడు రోజుల పాటు హస్తినలో మకాం వేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు శనివారం మరోసారి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పొత్తుల అంశంపై అసంపూర్తిగా ఆగిపోయిన అంశాలపై, బీజేపీ డిమాండ్లపై చర్చించారు. రాష్ట్రంలోని 25 లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీ, జనసేన పార్టీలకు కలిపి 8 స్థానాలను, 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 30 అసెంబ్లీ సీట్లను కేటాయించేందుకు ముగ్గురి మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని టీడీపీ వర్గాల సమాచారం. కాగా, లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల కేటాయింపునకు సంబంధించిన విధివిధానాలపై చర్చించేందుకు ఒకటి రెండు రోజుల్లో మరోసారి మూడు పార్టీల నాయకులు భేటీ అవుతారని ఆయా పార్టీలు ప్రకటించాయి. కాగా, ఎన్డీఏలో చేరాలన్న టీడీపీ, జనసేనల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు జేపీ నడ్డా తెలిపారు.

చకోర పక్షుల్లా ఎదురు చూపు

చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లకు బీజేపీతో పొత్తు విషయంలో ఎదురుచూపులు తప్పలేదు. వైఎస్సార్‌సీపీని ఒంటరిగా ఎదుర్కొనేందుకు ధైర్యం లేని టీడీపీ.. జనసేనతో పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. అయినా వైఎస్ జగన్‌పై పోటీకి బలం సరిపోదని కొద్ది రోజులుగా బీజేపీ సాయం కోరుతూ వస్తోంది. ఇందులో భాగంగా మూడు రోజుల క్రితం బీజేపీ పెద్దలను ప్రసన్నం చేసుకోవాలని ఢిల్లీకి వచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు గురువారం మొదటి దఫా కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోపాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. అయితే బీజేపీ, జనసేనలకు కలిపి కేటాయించే సీట్ల విషయంలో జరిగిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. తమ డిమాండ్లకు తగ్గట్లుగా 8 నుంచి 10 లోక్‌సభ స్థానాలను కేటాయించాలని బీజేపీ డిమాండ్ చేసింది. అంతేగాక పార్టీలో అంతర్గతంగా తాము చర్చించుకున్న తర్వాత మరోసారి కలుద్దామని బాబు ద్వయానికి స్పష్టం చేసింది. శుక్రవారం మొత్తం బీజేపీ పెద్దల నుంచి కబురు వస్తుందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు చకోర పక్షుల్లా ఎదురు చూశారు. అయితే శనివారం ఉదయం పొత్తుల వ్యవహారంపై చర్చించేందుకు అమిత్ షా, నడ్డాలను కలవాలని అమిత్ షా కార్యాలయం నుంచి పిలుపు రాగానే ఉదయం 11:10 గంటలకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు షా నివాసానికి చేరుకున్నారు. అక్కడ కొద్దిసేపు జరిగిన చర్చల అనంతరం బాబు ద్వయం అక్కడి నుంచి వెనుదిరిగారు. అనంతరం కలిసి పోటీ చేసే విషయంపై మూడు పార్టీల మధ్య అవగాహన కుదిరిందని సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.

నీతిలేని బాబు.. అనైతిక పొత్తు

రాష్ట్ర ప్రయోజనాల పేరు చెప్పి సొంత వ్యవహారాలను చక్కదిద్దుకోవడంలో నేర్పరి అయిన చంద్రబాబు మరోసారి అదే బాట ఎంచుకుని బీజేపీతో పొత్తు కుదుర్చుకున్నారు. తద్వారా తాను నీతి లేని రాజకీయ నాయకుడినని, తనకు రాజకీయ అవసరాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలతో పని ఉండదని నిరూపించారు. పైకి రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు అని బిల్డప్ ఇచ్చుకుంటున్నా, అవినీతి కేసుల నుంచి తనను రక్షించుకోవడమే లక్ష్యంగా ఆయన బీజేపీ పెద్దల ఎదుట సాగిలపడినట్లు స్పష్టమవుతోంది. మూడు రోజులపాటు ఢిల్లీలోనే తన పార్ట్‌నర్ పవన్ కళ్యాణ్‌తో కలిసి మకాం వేసి.. అమిత్ షా కరుణ కోసం పాకులాడటం స్పష్టంగా కనిపించింది. తనను కేసుల నుంచి బయట పడేయాలని, అందుకోసం తాను దేనికైనా సిద్ధమని కాళ్లావేళ్లాపడి పొత్తుకు ఒప్పించారని తెలుస్తోంది. దీంతో టీడీపీ, జనసేనతో కలిసి పోటీ చేయనున్నట్లు బీజేపీ కేంద్ర కార్యాలయం శనివారం సాయంత్రం అధికారికంగా ఓ ప్రకటన విడుదల చేసింది. సీట్ల సర్దుబాటు మాత్రం ఇంకా కొలిక్కి రాలేదు. త్వరలో ఏ సీట్లలో ఎవరు పోటీ చేస్తారో తేలుతుందని బీజేపీ ప్రకటించినా, చంద్రబాబు మాత్రం బీజేపీకి 6 ఎంపీ, 6 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చినట్లు ఎల్లో మీడియాకు లీకులిచ్చారు. జనసేన, బీజేపీకి కలిపి 30 ఎమ్మెల్యే, 8 ఎంపీ స్థానాలు కేటాయించినట్లు ఎల్లో మీడియాలో అదేపనిగా ప్రచారం చేయిస్తుండడం గమనార్హం.

పైకి బీజేపీ, జనసేన.. లోపల కాంగ్రెస్‌తో..

గతంలో నోటికొచ్చినట్లు తిట్టిపోసి, విడిపోయిన ఎన్డీఏతో మళ్లీ కలిసి ప్రయాణించేందుకు చంద్రబాబు సిగ్గు విడిచి చేతులు కలపడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని మోదీని వ్యక్తిగతంగా దూషించి, ఎన్డీఏ ప్రభుత్వాన్ని అనరాని మాటలు అని.. ఇప్పుడు ఆ విషయాన్నే మరచిపోయినట్లు నటిస్తూ రాజకీయ లబ్ధే పరమావధిగా ఇప్పుడు మళ్లీ పొత్తు కుదుర్చుకున్నారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఒకవైపు అధికారికంగా బీజేపీ, జనసేనతో పొత్తు కుదుర్చుకుని.. తెరవెనుక లోపాయికారిగా కాంగ్రెస్‌తోనూ అవగాహనతో ఉన్నారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిల.. చంద్రబాబు స్క్రిప్ట్ ప్రకారమే మాట్లాడుతుండడం, ఆమెకు బాబు మద్దతుగా నిలిచి మాట్లాడుతుండడం తెలిసిందే. ఇలా అపవిత్ర పొత్తులు, అవగాహనల ద్వారా తనకంటూ ఒక విధానం, ఒక పద్ధతి లేదనే విషయాన్ని చంద్రబాబు నిస్సిగ్గుగా చాటి చెబుతున్నారని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

వైఎస్ జగన్‌ను ఒంటరిగా ఎదుర్కోలేకే..

సీఎం వైఎస్ జగన్‌ను ఒంటరిగా ఎదుర్కోలేక చంద్రబాబు ఇప్పటికే జనసేనతో బంధాన్ని కొనసాగిస్తున్నారు. జగన్‌కు పోటీ ఇవ్వడానికి అది సరిపోదనే భావనతో కేంద్రంలో బీజేపీ మద్దతు కోసం చాలా కాలంగా ప్రాధేయ పడుతున్నారు. సరికొత్త గిమ్మిక్కులతో ఎట్టకేలకు ఆ కూటమితో జట్టుకట్టారు. మూడు రోజులు అమిత్‌షా ఇంటి వద్దే పడిగాపులు పడి, చివరికి బీజేపీ ఏం చెప్పినా చేసేందుకు సిద్ధపడి ఎన్డీఏలో చేరుతున్నారు. బీజేపీ, జనసేనతో కలిసి నడిస్తేనే ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి కనీస పోటీ అయినా ఇవ్వగలనని మొదటి నుంచి బాబు భావిస్తున్నారు. టీడీపీని బతికించుకోవడంతోపాటు తన కొడుకు రాజకీయ భవిష్యత్తుకు ఇబ్బంది లేకుండా ఉండాలంటే బీజేపీతో సయోధ్య తప్పదనే ఆలోచనతోనే సిగ్గు విడిచి ఆ పార్టీతో జట్టు కట్టారని స్పష్టమైంది.

మోదీని తిట్టి.. ఎన్డీఏపై అవిశ్వాసం పెట్టి..

ఇదే చంద్రబాబు 2018లో ఎన్డీఏ నుంచి నిష్క్రమించాక బీజేపీ పెద్దలను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టారు. 2014లో తన ప్రయోజనం కోసం ఎన్డీఏతో కలిసి పోటీ చేశారు. గెలిచాక కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీతో అధికారాన్ని పంచుకున్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా ప్రత్యేక ప్యాకేజీకి అంగీకరించి రాష్ట్రాన్ని కేంద్రం వద్ద తాకట్టు పెట్టారు. దానిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడం, వైఎస్ జగన్ ప్రత్యేక హోదా కోసం అలుపెరుగని పోరాటం చేయడంతో భయపడి 2018లో యూటర్న్ తీసుకుని ఎన్డీఏ నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్‌తో కలిశారు. ఆ తర్వాత చంద్రబాబు ఎన్డీఏను టార్గెట్ చేసుకుని చేసిన విమర్శలు, ఆరోపణలు అన్నీ ఇన్నీ కావు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రానికి నమ్మకద్రోహం చేసిందని, హోదా ఇవ్వకుండా మోసం చేసిందని, ప్రధాని మోదీది విఫల ప్రభుత్వమని, ఆయన దేశాన్ని ముంచేశాడని, దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని రకరకాల ఆరోపణలు గుప్పించారు. ప్రధాని మోదీ తనకంటే జూనియర్ అని, అదృష్టం బాగుండి ప్రధాని అయ్యారని, ఆయన వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారంటూ లెక్కలేనన్ని విమర్శలు చేశారు. చివరికి ప్రధానిని ఉగ్రవాది అని కూడా దూషించారు. ఆయన తల్లిని, భార్య పేర్లను ప్రస్తావించి మరీ దిగజారుడు ఆరోపణలకు దిగారు. ప్రధాని రాష్ట్ర పర్యటనకు వస్తే నల్ల చొక్కాలు, నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసనలు తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తిరుపతి పర్యటనకు వస్తే టీడీపీ నేతలతో రాళ్ల దాడి చేయించారు. అంతటితో ఆగకుండా లోక్‌సభలో ఎన్డీఏకు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి మోదీని అధికారం నుంచి దించేయాలనేంత వరకూ వెళ్లారు. ధర్మపోరాట దీక్షల పేరుతో నానా హడావుడి చేశారు. కానీ ఆయన వ్యూహాలు, రాజకీయాలు తల్లకిందులై ప్రజలు చంద్రబాబును వదిలించుకున్నారు. చరిత్రలో ఏ రాజకీయ పార్టీకి ఇవ్వనంత ఘోర వైఫల్యాన్ని కట్టబెట్టారు.

కోవర్టుల సాయంతో బీజేపీ చెంతకు

2019 ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయాక కాంగ్రెస్‌ను వదిలేసిన చంద్రబాబు.. వెంటనే నిస్సిగ్గుగా బీజేపీని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఓడిపోయిన మరుసటి రోజు నుంచే బీజేపీ ప్రాపకం కోసం పరితపిస్తూనే ఉన్నారు. కానీ చంద్రబాబు గుంట నక్క రాజకీయాలు గ్రహించిన ప్రధాని మోదీ ఆయన్ను ఇన్నాళ్లూ దరి చేరనీయలేదు. అయినా చంద్రబాబు పట్టు విడవకుండా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇందుకోసం తన బినామీలైన సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారిని అధికారం పోగానే బీజేపీలోకి పంపారు. వారు బీజేపీలో ఉంటూనే చంద్రబాబు కోవర్టులుగా పనిచేస్తూ ప్రస్తుతం పొత్తు కుదర్చడంలో కీలక భూమిక పోషించారు. రాష్ట్ర బీజేపీలోని ముఖ్య నాయకులను తన గుప్పిట్లో పెట్టుకుని వారి ద్వారా బీజేపీతో కలిసేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేశారు. మరోవైపు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ద్వారా బీజేపీతో పొత్తు కలిపేలా చేసి ఆయన్ను కూడా తన కోసం పని చేయించుకున్నారు. జనసేన బీజేపీతో పొత్తులో ఉండగానే, తాను జనసేనతో పొత్తు పెట్టుకుని మూడు పార్టీలు కలిసి పని చేయాలనే దిక్కుమాలిన వ్యూహాన్ని అమలు చేశారు. అందులో భాగంగా టీడీపీతో పొత్తు పెట్టుకోవాలని పవన్ కళ్యాణ్ కూడా బీజేపీ పెద్దల కాళ్లావేళ్లా పడ్డారు. ఈ విషయాన్ని ఆయనే ఇటీవల స్వయంగా బయటపెట్టారు. పొత్తు కుదిర్చే క్రమంలో బీజేపీ పెద్దలతో తాను చీవాట్లు తిన్నట్లు కూడా చెప్పారు. దీన్నిబట్టి చంద్రబాబు బీజేపీతో కలిసేందుకు తెర వెనుక ఎందరిని ప్రయోగించారో, ఎన్ని కుయుక్తులు పన్నారో అర్థమవుతోంది. మొత్తంగా చంద్రబాబు కాళ్ల బేరానికి రావడంతో బీజేపీ పెద్దలు పొత్తుకు అంగీకరించినట్లు స్పష్టమవుతోంది. రాజకీయ స్వార్థం కోసం చంద్రబాబు రెండవసారి బీజేపీతో కలవడంపై రాష్ట్ర ప్రజలు నివ్వెరపోతున్నారు.

జైత్రయాత్రకు 'సిద్ధం'

నేడు బాపట్ల జిల్లా మేదరమెట్ల వేదికగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల సన్నాహక సభ

సాక్షి, అమరావతి/సాక్షి ప్రతినిధి, గుంటూరు: రాష్ట్రంలో 175కు 175 శాసనసభ, 25కు 25 లోక్‌సభ స్థానాల్లో విజయమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడానికి బాపట్ల జిల్లా మేదరమెట్ల సమీపంలోని పి.గుడిపాడు వద్ద ఆదివారం జరగనున్న 'సిద్ధం' ఆఖరి సభకు సర్వంసిద్ధమైంది. చరిత్రలో నిలిచిపోయేలా పార్టీ అధ్యక్షులు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగసభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అద్దంకి నియోజకవర్గంలో మేదరమెట్ల వద్ద కోల్‌కతా–చెన్నై జాతీయ రహదారి పక్కనే వందలాది ఎకరాల సువిశాల మైదానంలో ఈ సభను నిర్వహించడానికి భారీ ఏర్పాట్లుచేశారు. దక్షిణ కోస్తాలోని గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లోని 44 నియోజకవర్గాల నుంచి పార్టీ కార్యకర్తలు, నేతలు, అభిమానులు భారీ సంఖ్యలో కదలిరానున్నారు. వీరిని ఎన్నికలకు సన్నద్ధం చేయడానికి సీఎం జగన్ ఇప్పటికే భీమిలి, దెందులూరు, రాప్తాడులలో నిర్వహించిన సిద్ధం సభలు ఒకదానికి మించి మరొకటి గ్రాండ్ సక్సెస్ అయిన విషయం తెలిసిందే. రాప్తాడు సభ ఉమ్మడి రాష్ట్రం, తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే అతిపెద్ద ప్రజాసభగా నిలిచిందని రాజకీయ పరిశీలకులు విశ్లేషించారు. మూడు సిద్ధం సభలు గ్రాండ్ సక్సెస్ కావడం.. టైమ్స్‌నౌ–ఈటీజీ, జీన్యూస్ మ్యాట్రిజ్ వంటి ప్రముఖ జాతీయ మీడియా సంస్థలు నిర్వహించిన సర్వేల్లో వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ సునామీ సృష్టించడం ఖాయమని తేలడంతో చివరి 'సిద్ధం' సభకు కూడా ఉరిమే ఉత్సాహంతో కార్యకర్తలు, నేతలు, అభిమానులు భారీ ఎత్తున తరలివెళ్లడానికి సంసిద్ధమయ్యారు.

పొత్తుల లెక్కతేలినా నైరాశ్యం..

ఇక టీడీపీ–జనసేన పొత్తుల లెక్క తేలాక రెండు పార్టీలు మొదటిసారిగా ఉమ్మడిగా తాడేపల్లిగూడెంలో నిర్వహించిన 'జెండా' సభకు జనం మొహం చాటేశారు. 'రా కదలిరా' పేరుతో చంద్రబాబు నిర్వహిస్తున్న సభలకు ప్రజలు తరలిరావడంలేదు. టీడీపీ–జనసేన పొత్తును ఆదిలోనే జనం ఛీకొట్టడం.. వైఎస్సార్‌సీపీ సిద్ధం సభలు గ్రాండ్ సక్సెస్ కావడంతో ఆ రెండు పార్టీల శ్రేణులు నైతికస్థైర్యాన్ని కోల్పోయాయి. అలాగే, టీడీపీ–జనసేన పొత్తు కుదిరాక టైమ్స్‌నౌ–ఈటీజీ సంస్థ నిర్వహించిన సర్వేలోనూ 49% ఓట్లతో వైఎస్సార్‌సీపీ 21–22 లోక్‌సభ స్థానాల్లో ఘనవిజయం సాధిస్తుందని.. టీడీపీ–జనసేన కూటమి 45% ఓట్లతో 3–4 లోక్‌సభ స్థానాలకే పరిమితమవుతుందని తేల్చి చెప్పింది. ఇది ఆ 2 పార్టీ శ్రేణులను తీవ్ర షాక్‌కు గురిచేసింది. దీంతో ఎన్నికలకు ముందే శ్రేణులు కకావికలమవుతుండటంతో ఉనికి చాటుకునేందుకు చంద్రబాబు ఢిల్లీలో బీజేపీ పెద్దల కాళ్లా వేళ్లా పడి.. ఆ పార్టీతోనూ పొత్తు ఖరారు చేయించుకున్నారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

మళ్లీ ఎన్డీఏలో చేరాం

- బీజేపీతో పొత్తు కుదిరింది.. సహకరించండి
- టీడీపీ నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు
- పలు సమస్యలకు 'పొత్తు' పరిష్కారం : పవన్ కళ్యాణ్

సాక్షి, అమరావతి: బీజేపీతో పొత్తు కుదిరిందని, రాష్ట్ర ప్రయోజనాల కోసం మళ్లీ ఎన్డీఏలో చేరుతున్నట్లు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు చెప్పారు. శనివారం ఢిల్లీ నుంచి ఆయన టీడీపీ నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. బీజేపీతో పొత్తు ఖరారైన నేపథ్యంలో కొన్ని సీట్లను వదులుకోక తప్పదన్నారు. పరిస్థితులను అర్థం చేసుకోవాలని నేతలకు సూచించారు. సీట్ల పంపకం చివరి దశకు చేరుకుందని, మరో సమావేశం తర్వాత పూర్తి స్పష్టత వస్తుందని తెలిపారు. పొత్తులో భాగంగా ప్రస్తుతానికి 30 అసెంబ్లీ, 8 పార్లమెంట్ స్థానాలను బీజేపీ, జనసేనలకు ఇస్తున్నట్లు నేతలకు తెలిపారు. టీడీపీ–బీజేపీ–జనసేన మధ్య పొత్తుపై ఎలాంటి గందరగోళం లేదని తెలిపారు. టీడీపీకి కేంద్రం సహకారం చాలా అవసరమని, పొత్తుకు ఇదే కారణమని చెప్పారు. ఈ నెల 17న టీడీపీ–జనసేన నిర్వహించే ఉమ్మడి భారీ బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించామని తెలిపారు. మూడు పార్టీలు కలిసి ఉమ్మడి సభ నిర్వహిస్తామని చెప్పారు. మోదీ పాల్గొనే అవకాశం ఉందని, ఇందుకు అనువైన ప్రదేశం ఎంపిక చేయాలని నేతలకు సూచించారు. ఈ నెల 17 లేదా 18 తేదీల్లో బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఇదిలా ఉండగా 'తిరిగి ఎన్డీఏలో చేరినందుకు సంతోషిస్తున్నా. పవన్ కళ్యాణ్‌తో కలిసి, ఏపీలో ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి, అభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలికేందుకు, మోదీతో కలిసి పని చేయడం కోసం ఎదురుచూస్తున్నా' అని ఎక్స్‌లో చంద్రబాబు పోస్ట్ చేశారు. ఇది మూడు పార్టీల మధ్య పొత్తు మాత్రమే కాదని, దేశానికి సేవ చేయడానికి కట్టుబడి ఉన్న ముగ్గురి భాగస్వామ్య మని పేర్కొన్నారు. కాగా, రాష్ట్ర విభజన కారణంగా రాష్ట్ర సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాల్లో పదేళ్లుగా కొనసాగుతున్న గందరగోళంతో పాటు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ కారణంగా ఐదేళ్లుగా తలెత్తిన సమస్యలు బీజేపీ, టీడీపీ, జనసేన కలయికతో తీరబోతున్నాయని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ తెలిపారు. ఎన్డీయేలో భాగస్వామిని చేసినందుకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు ధన్యవాదాలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

నగర వార్తలు

నేడు 'కాకర్ల' జీవితకాల సాఫల్య పురస్కారం ప్రదానం

లక్డీకాపూల్ : ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు బెస్ట్ సైంటిఫిక్ పేపర్ అవార్డు–2024పై ఆదివారం జాతీయ స్థాయి సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు భారతీయ రేడియోగ్రాఫర్స్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసులు శిరందాస్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని నిమ్స్‌మేలో జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారన్నారు. నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ జయలత నేతగానిలు పాల్గొనే ఈ సెమినార్‌లో ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు జీవితకాల సాఫల్య పురస్కారాన్ని నిమ్స్‌లో రిటైర్డ్ సీనియర్ రేడియోగ్రాఫర్ శ్రీశైలానికి ప్రదానం చేస్తారన్నారు.

ఆలిండియా ఓపెన్ బ్రిడ్జ్ టోర్నమెంట్ ప్రారంభం



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సినీ హీరో నిఖిల్

ఫిలింనగర్: ఎఫ్ఎన్‌సీసీ నిర్వహించే 12వ ఆలిండియా ఓపెన్ బ్రిడ్జ్ టోర్నమెంట్‌ను శనివారం సినీ హీరో నిఖిల్ శనివారం ప్రారంభించారు. సౌత్ ఇండియాలోనే ఇది అతిపెద్ద టోర్నమెంట్ కాగా, ఇందులో 68 టీమ్‌లు పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా హీరో నిఖిల్ మాట్లాడుతూ..ప్రస్తుత యువత బ్రిడ్జ్ టోర్నమెంట్ గురించి తెలుసుకోవాలన్నారు. దీని ద్వారా ఇంకా ఎక్కువ మంది యువకులు ముందుకువచ్చి ఉత్సాహంగా పాల్గొంటారన్నారు. నవయుగ ఇంజినీరింగ్ సహకారంతో జరిగిన కార్యక్రమంలో హీరో నిఖిల్‌తో పాటు ఎఫ్ఎన్‌సీసీ వైస్ ప్రెసిడెంట్ తుమ్మల రంగారావు, సెక్రటరీ ముళ్లపూడి మోహన్, జాయింట్ సెక్రటరీ వీఎస్ఎస్ పెద్దిరాజు, ఏడిద సతీష్, మాజీ క్రికెటర్, ఇండియన్ బ్యాడ్మింటన్ లీగ్ ఫ్రాంచైజీ కో ఓనర్ చాముండేశ్వరీనాథ్‌లు పాల్గొన్నారు.

16, 17 తేదీల్లో పికిల్ బాల్ చాంపియన్ షిప్

సాక్షి, సిటీబ్యూరో: హైటెక్ సిటీలోని గేమ్ పాయింట్ ఆధ్వర్యంలో ఈనెల 16, 17 తేదీల్లో పికిల్ బాల్ ఛాంపియన్ షిప్ జరగనుంది. ఈ చాంపియన్ షిప్‌లో భాగంగా గేమ్ పాయింట్ కోర్టుల్లో మెన్స్ డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్, 35 ప్లస్ మెన్స్ డబుల్స్ అనే మూడు కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు గేమ్ పాయింట్ సహ వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులకు నిర్వాహకులే పికిల్ బాల్ రాకెట్లు అందిస్తారని, ఈ టోర్నీలో పాల్గొనేందుకు ఈనెల 13వ తేదీ లోపు వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. పూర్తి వివరాలకు 70327 77333 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

బోరు బావురుమంటోంది!

- వేసవి ప్రారంభంలోనే పడిపోతున్న భూగర్భజలాలు
- ఏడాదిలో భారీగా పెరిగిన బోర్ల తవ్వకాలు



సాక్షి, సిటీబ్యూరో: విశ్వనగరిగా విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరంలో వేసవి ప్రారంభంలోనే భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. పెరుగుతున్న ఎండలకు జలమండలి సరఫరా చేస్తున్న నల్లా నీరు ఏ మూలకూ సరిపోని పరిస్థితి నెలకొంది. బోరు బావుల నీటి వినియోగం అనూహ్యంగా పెరగడంతో జలాలు అథఃపాతాళంలోకి చేరుతున్నాయి. నగరంలో రోజు వారి అవసరమైన నీటి వినియోగం కోసం విచక్షణా రహితంగా బోరు బావుల తవ్వకాలు భూగర్భజలాలలను మరింత లోతుకు నెట్టేస్తున్నాయి.కేవలం గత రెండు నెలలతో పోలిస్తే పలు ప్రాంతాల్లో సగటున రెండునుంచి నాలుగు మీటర్ల మేర భూగర్భజల మట్టం తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. నగరంలోని అపార్ట్‌మెంట్స్, శివారు ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీలు, ఇండిపెండెంట్ గృహాలు, బహుళ అంతస్తుల భవంతులు నిర్మాణాలు ఊపందుకోవడంతో భూగర్భజలాల వినియోగం బాగా పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది బోర్ల తవ్వకాలు సంఖ్య బాగా పెరిగినట్లు తెలుస్తోంది.

42 చోట్ల తగ్గిన నీటి మట్టం

హైదరాబాద్ పరిధిలోని 12, రంగారెడ్డి జిల్లాలోని 20, మేడ్చల్– మల్కాజిగిరి లోని 10 ప్రాంతాల్లో నీటి మట్టాలు తగ్గిపోయినట్లు తాజా అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గత రెండు నెలలతో పోల్చితే సగటున రెండు నుంచి మూడుమీటర్ల లోతుకు భూగర్భజలాలు పడిపోయినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ పరిధిలో సగటున 1.33 మీటర్ల మేర,రంగారెడ్డి జిల్లాలో సగటున 2.93 మీటర్లు, మేడ్చల్ మల్కాజిగిరి పరిధిలో 1.78 మీటర్ల మేరతగ్గాయి. శేరిలింగంపల్లిలో అత్యధికంగా 4.07 మీటర్ల మేర నీటిమట్టాలు పడిపోయాయి. గత సంవత్సరం ఇక్కడ 8.62 మీటర్ల లోతులో నీరు ఉండగా ప్రస్తుతం 12.69మీటర్ల లోతులోకి నీరు చేరింది. అయితే ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టడంతో బోర్లు ఎండిపోతున్నాయి. మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలోని అల్వాల్ లో 9.13, దుండిగల్ 13.74, కూకట్‌పల్లిలో 13.53నుంచి 16.88, మల్కాజిగిరిలో 15.26, ఉప్పల్ లో 13 మీటర్ల లోతులోకి భూగర్భ జలాలు పడిపోయాయి. ఇక హైదరాబాద్ నీటిమట్టాలను గమనిస్తే మాసబ్ ట్యాంక్ లో 7.28 నుంచి 7.34, హుమాయున్ నగర్ 2.83 నుంచి 3.03, చంద్రాయణ గుట్ట 11.95 నుంచి 14.53, బహదూర్ పురా 1.81 నుంచి 2.41, హిమాయత్ నగర్ 5.8 నుంచి 6.14, నాంపల్లి 3.81నుంచి 4.4, లోయర్ ట్యాంక్ బండ్ 2.81 నుంచి 3.29 మీటర్ల మేరకు నీటి మట్టాలు తగ్గాయి.

వెయ్యి అడుగులకు పైనే...

మహానగరంలోని పలు ప్రాంతాల్లో బోర్లు వెయ్యి అడుగులకుపైగా తవ్వకాలు జరపడం మిగతా బోర్లపై ప్రభావం చూపుతోంది. నిబంధనల ప్రకారం 400 అడుగుల లోతు వరకు మాత్రమే తవ్వేందుకు అనుమతి ఉంటుంది. భూగర్భజల శాఖ నుంచి సాధ్యాసాధ్యాల నివేదిక అందిన తర్వాతే రెవెన్యూ శాఖ నూతన బోరుబావుల తవ్వకానికి అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే అనుమతులు లేకుండానే బోర్లతవ్వకాలు, అదికూడా 1000 అడుగులకు పైగా తవ్వకాలు జరుగుతున్నా రెవెన్యూ శాఖ మాత్రం ముడుపులకు అలవాటుపడి ప్రేక్షక పాత్రకు పరిమితమవుతోంది. దీంతో జలాల వినియోగం పెరగానే మిగతా బోర్లపైప్రభావం పడి వట్టిపోతున్నాయి.

30 లక్షలపైనే బోర్లు

గ్రేటర్ పరిధిలో అపార్ట్‌మెంట్స్, ఇండిపెండెంట్ గృహాలు, గేటెడ్ కమ్యూనిటీలు సుమారు 40 లక్షలపైగానే ఉండగా అందులో బోరు బావుల సంఖ్య 30 లక్షలపైనే ఉంటుందన్నది అంచనా. కానీ ఇంకుడు గుంతలసంఖ్య ఐదు లక్షలకు మించిలేవు. మరోవైపు నగరం దక్కన్ పీఠభూమి కావడంతో రాతినేలలోకి వర్షపునీరు ఇంకడం చాలా ప్రాంతాల్లో కష్టంగా మారింది. మరోవైపు రోజువారీగా ఆయా బోరు బావుల నుంచి సుమారు 750 కోట్ల లీటర్ల మేర భూగర్భజలాలు తోడుతున్నట్లు అంచనా. ఇక నగరంలో ఏటా కురుస్తున్న వర్షపాతం నేలగర్భంలోకి ఇంకేందుకు అవసరమైన ఇంకుడుగుంతలు, కుంటలు లేక సుమారు 65 శాతం మేర వృథాగా రహదారులపై ప్రవహించి చివరగా మూసీలో కలుస్తోంది. దీంతో నగరంలో ఏటేటా భూగర్భజలమట్టాలు అధః పాతాళంలోకి పడిపోతున్నాయి.

'పాలనలో పారదర్శకత కోసమే ఆర్‌టీఐ చట్టం'



మాట్లాడుతున్న డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

పంజగుట్ట: దేశంలో కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరమని, దేశం సుభిక్షంగా ఉండాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండాలని ఉమ్మడి ఏపీ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. సమాచార హక్కు సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమాచార హక్కు చట్టం అమలవుతున్న తీరు– ఎదురవుతున్న సవాళ్లు, పరిష్కార మార్గాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సమితి రాష్ట్ర అధ్యక్షులు గాదెపాక మధుకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కాంగ్రెస్ యూపీఏ హయాంలో ఎన్నో చారిత్రాత్మక చట్టాలు రూపొందించిందన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందని, కాని ఆ చట్టాన్ని నేటి పాలకులు తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేధావులు, ప్రజాస్వామ్య వాదులు ఐక్యమై ఓటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ చీఫ్ ఇంజనీర్ ఎం.ఎ.కరీం పాల్గొన్నారు.

బీజేపీకి మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ రాజీనామా



పంజగుట్ట: బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, అవినీతిని సహించదని జాతికి ప్రయోజనం జరుగుతుందని ఆ పార్టీలోకి వెళితే తెలంగాణలో జరిగిన అవినీతిని బయటకు తీయకపోగా, తమ జాతికి కూడా ఎలాంటి ప్రయోజనం జరగలేదని మాజీ మంత్రి, మాజీ ఎంపీ డి.రవీంద్ర నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాజకీయ జీవితం చివరిదశలో ఉన్న తనకు ఈ ఒక్కసారి నల్లగొండ పార్లమెంట్ స్థానం టిక్కెట్ కేటాయించాలని బీజేపీ నాయకత్వాన్ని అభ్యర్థించానని, కాని నాయకత్వం పట్టించుకోలేదని ఆవేదనవ్యక్తం చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. త్వరలోనే ఏ పార్టీలో చేరేది చెపుతానని అప్పటివరకు గిరిజన రిజర్వేషన్లు 12 శాతం పెంచేలా, గిరిజనులకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు, బంజారా బాష గోర్బోలి కి రోమన్ లెటర్స్‌లో లిపి సృష్టించుట కోసం పోరాడతానని తెలిపారు.

గత ప్రభుత్వాల తప్పిదాల వల్లే రైతు ఆత్మహత్యలు



రైతు కుటుంబాలకు చెక్కులను అందజేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి పీఎస్‌ఎం హైస్కూలులో శనివారం వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న 100 మంది పేద రైతు కుటుంబాలకు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోదని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. ప్రజల నుంచి విశేష ఆదరణ కాంగ్రెస్ పార్టీకి వస్తోందని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఆదరణ చూసి తట్టుకోలేక పార్టీపై విష ప్రచారం చేస్తున్నారని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ సహకరించాలన్నారు. ఇన్‌చార్జి బండి రమేష్ మాట్లాడుతూ బీఆర్‌యస్ నాయకులు చేసిన తప్పులను, కబ్జాలను వెలికి తీసి బయట పెడతామన్నారు.

హంస వాహనంపై శ్రీవారు





జూబ్లీహిల్స్ టీటీడీ శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి సేవలో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం శ్రీవారిని హంసవాహనంపై ఊరేగించారు. ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులతో పాటు భక్తులు భారీగా పాల్గొన్నారు.

– బంజారాహిల్స్

ఏఎంరెడ్డి ఆటిజం సెంటర్‌లో మహిళా దినోత్సవం

సాక్షి, సిటీబ్యూరో: డాక్టర్ ఏఎంరెడ్డి ఆటిజం సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హోటల్ దస్పల్లాలో నిర్వహించిన ఈ వేడుకల్లో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పిల్లల మానసిక ప్రవర్తన సవాళ్లు, ఎదుగుదలలో లోపాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రోగ నిరోధక శక్తిని మెరుగుపర్చుకోవడంతో పాటు జీరో మెడిసిన్ సిస్టమ్‌పై డాక్టర్ ఏఎంరెడ్డి పలు సూచనలు సలహాలు అందజేశారు. మెడికల్ ఇంచార్జీ డాక్టర్ ఎం నీరజ తదితరులు పాల్గొన్నారు.



సాక్షి ఫ్యామిలీ
హైదరాబాద్
ఆదివారం ॥ 10-3-2024

వైరల్



డ్రోన్ దీదీ

హరియాణాకు చెందిన షర్మిల యాదవ్ పెద్ద చదువులు చదువుకోవాలని కల కన్నది. అయితే ఇంటర్మీడియేట్ పూర్తికాగానే 'ఇక చాలు' అన్నారు తల్లిదండ్రులు. పెళ్లి అయిన తరువాత కుటుంబ బాధ్యతల్లో తలమునకలైనప్పటికీ షర్మిలకు చదువుపై ఉన్న ఇష్టం మాత్రం పోలేదు. 'డ్రోన్ సిస్టర్' ప్రోగ్రాంలో భాగంగా మహిళలకు డ్రోన్ పైలట్ ట్రైనింగ్ ఇస్తున్నారని తెలుసుకున్న షర్మిల ట్రైనింగ్ కోర్సులో చేరింది. ఫస్ట్ టెస్ట్‌లో ఫెయిల్ అయింది. ఆ సమయంలో కుటుంబ సభ్యులు 'మరో ప్రయత్నం చెయ్యి' అని ప్రోత్సహించారు. సెకండ్ టైమ్ టెస్ట్ పాస్ అయిన షర్మిల ఇప్పుడు సర్టిఫైడ్ డ్రోన్ పైలట్‌గా గుర్తింపు పొందింది. ఎలాంటి టెక్నికల్ బ్యాక్‌గ్రౌండ్ లేకపోయినా మాస్టరింగ్ కంట్రోల్స్, హైట్ అండ్ స్పీడ్ రీడింగ్, స్మూత్ టేక్-ఆఫ్, ల్యాండింగ్స్...మొదలైన సాంకేతిక విషయాలపై అవగాహన ఏర్పర్చుకుంది. ఇప్పుడు ఆమెను అందరూ 'డ్రోన్ దీదీ' అని పిలుస్తున్నారు. వ్యవసాయానికి సంబంధించిన పనుల్లో డ్రోన్ పైలట్‌గా చేతి నిండా పనితో మంచి ఆదాయన్ని అర్జిస్తోంది. వ్యవసాయ భూముల్లో షర్మిల యాదవ్ డ్రోన్ ఆపరేట్ చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

ఈ కార్యక్రమాన్ని మీకు సమర్పిస్తున్నవారు...

యూట్యూబ్ 'సిల్వర్ ప్లే బటన్'ను సొంతం చేసుకోవడం అనేది అంత వీజీ కాదు. లక్ష మంది సబ్‌స్క్రైబర్‌లు ఉన్న కంటెంట్ క్రియేటర్‌లకు యూట్యూబ్ ప్రతిష్ఠాత్మకమైన సిల్వర్ ప్లే బటన్ సొంతం అవుతుంది. అయితే పాకిస్థాన్‌లోని గిల్గిత్-బల్టిస్థాన్ ప్రాంతంలోని ఖప్లూ నగరానికి చెందిన మహ్మద్ సిరాజ్ అనే పిల్లాడు మాత్రం తన యూట్యూబ్ చానల్ 'సిరాజీ విలేజ్ వ్లోగ్స్'తో 'సిల్వర్ ప్లే బటన్'ను అవలీలగా సాధించాడు. సిరాజ్ చానల్‌కు లక్షమంది సబ్‌స్క్రైబర్‌లు ఉన్నారు. చెల్లి ముస్కాన్ ఇతర కుటుంబ సభ్యులతో కలిసి సిరాజ్ చేసిన వీడియోలు పాపులర్ అయ్యాయి. యూట్యూబ్ సిల్వర్ ప్లే బటన్‌ను సిరాజ్ అన్‌బాక్సింగ్ చేస్తున్న వీడియో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వైరల్ అయింది.



ఏ డే ఇన్ మై లైఫ్...



గూగుల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సలోని రకీహోలియా 'ఏ డే ఇన్ మై లైఫ్ ఎట్ గూగుల్' కాప్షన్‌తో పోస్ట్ చేసిన వీడియో 2.4 మిలియన్‌ల వ్యూస్‌ను దక్కించుకుంది. ఉదయం ఇంటి నుంచి బయలుదేరడం నుంచి గూగుల్ ఆఫీసులోకి అడుగు పెట్టడం, చెక్ అప్‌డేట్స్, బ్రేక్ ఫాస్ట్, ప్లాన్ ఫర్ ది డే అండ్ వర్క్, గెట్ సమ్ వాటర్ అండ్ స్నాక్స్, కోడ్ అండ్ అటెండింగ్ మీటింగ్స్, కొద్ది సమయం పుస్తకం చదవడం, టేబుల్ టెన్నిస్ ఆడడం, వర్క్ చేస్తూ స్నాక్స్, కాఫీ ఆస్వాదించడం. వర్క్‌కోడ్, డిజైన్, డిస్కస్, మ్యూజిక్ రూమ్‌లో కొద్దిసేపు గడపడం, జిమ్‌లో కొద్దిసేపు ఎక్సర్‌సైజ్, కోడింగ్ సెషన్‌లు, సాయంత్రం ఆఫీసు నుంచి తిరిగి ఇంటికి వెళ్లడం...ఇలాంటి దృశ్యాలెన్నో ఈ వీడియోలో కనిపిస్తాయి. ఆఫీస్ జిమ్‌లో క్విక్ వర్కవుట్ సెషన్‌లాంటి వెల్-టైమ్‌డ్ బ్రేక్స్‌ను ఈ వీడియో హైలెట్ చేస్తుంది.

అమ్మా, నాన్న ఆనంద విహారం



ఇన్‌స్టాగ్రామ్ యూజర్ వివేక్ వాఘ్ సర్‌ప్రైజ్ ట్రావెల్ ప్లాన్‌తో తల్లిదండ్రులను ఆశ్చర్యానందాలకు గురి చేశాడు. 'ఫ్లైయిట్‌లో మనం జైపూర్‌కు వెళుతున్నాం' అని చెప్పి తల్లిదండ్రులను ఎయిర్‌పోర్ట్‌కు తీసుకెళ్లాడు. పాస్‌పోర్ట్‌లను వారి చేతికి అందిస్తూ ఆఖరులో అసలు విషయం చెప్పాడు. తాము వెళుతున్నది జైపూర్ కాదని సింగపూర్‌కు అని తెలుసుకున్న వివేక్ తల్లిదండ్రులు ఆనందంలో మునిగిపోయారు. ఇది వారికి తొలి అంతర్జాతీయ ప్రయాణం. 'సీ దెయిర్ రియాక్షన్... సర్‌ప్రైజ్ ట్రిప్' కాప్షన్‌తో పోస్ట్ చేసిన ఈ వీడియో మూడు లక్షలకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

సోషల్ మీడియా యూజర్‌లు, సెలబ్రిటీలు ఈ వీడియోను చూసి ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. యాక్టర్ జై భానుశాలి 'ప్రౌడ్ సన్. విషయం తెలిసిన తరువాత మీ తండ్రి ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్ నాకు ఎంతగానో నచ్చింది. మా అబ్బాయి మమ్మల్ని సింగపూర్ తీసుకువెళ్లాడు అని ఆయన గర్వంగా స్నేహితులతో చెప్పుకోవచ్చు' అని కామెంట్ పెట్టారు.

ఇచట డిజిటల్ ఆమ్లెట్ డిజిటల్ పరోటా వేయబడును

అమ్లెట్లు ఎచట వేసెదరు? ఆలూ పరాట ఎక్కడ తయారుచేసెదరు?' అనే ప్రశ్నలకు 'ఇవి కూడా ప్రశ్నలేనా. స్టవ్ మీద ఉన్న పెనంపై వేస్తారు. చేస్తారు' అంటాం. అయితే ఒక టెక్ కంటెంట్ క్రియేటర్ మాత్రం మనం చెప్పే జవాబును మార్చే ప్రయత్నంలో ఉన్నాడు. సదరు ఈ క్రియేటర్ కంప్యూటర్ 'సిపియు'పై ఆమ్లెట్ వేశాడు. ఆ తరువాత మినీ పరోటా తయారుచేశాడు. వైరల్ అవుతున్న ఈ వీడియోను చూసి 'డిజిటల్ ఆమ్లెట్లు-పరోటాలు వచ్చేశాయి' అని మురిసిపోతున్నారు ప్రేక్షకమహాశయులు.





ఆహా...పోహా



ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది బ్లాగర్స్ మన దేశానికి వచ్చి స్థానికులతో హాయిగా కలిసిపోతారు. ఆ జ్ఞాపకాల వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటారు. తాజాగా మన దేశానికి వచ్చిన రష్యన్ బ్లాగర్ చుగురోవా వీడియో వైరల్ అయింది. మహారాష్ట్రలోని చిన్నపాటి హోటల్‌కి వెళ్లిన చుగురోవా అక్కడ ఉన్న సూర్యవన్షి అనే మహిళను 'నమస్తే దీదీ' పలకరించి 'ఏం చేస్తున్నారు?' అని అడిగింది. 'పోహ' (అటుకుల ఉప్మా) అని చెప్పింది సూర్యవన్షి.

'నాకు కూడా నేర్పించరా?' అని చుగురోవా అడగగానే ఓకే చెప్పింది సూర్య. సూర్య డైరెక్షన్‌లో టమాటాలు, ఉల్లిగడ్డలు, పచ్చిమిర్చి...మొదలైనవి తరగడం నుంచి పెనంలో వేడి నూనెలో వేయడం వరకు ఎన్నో చేసి 'పోహ' ప్రాజెక్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసింది చుగురోవా. ఆ తరువాత 'పోహ తినండి....వోస్లీ ఇరవై రూపాయలు మాత్రమే' అని హిందీలో అరిచింది. 'నమస్తే దోస్తో' కాప్షన్స్‌తో 'మేకింగ్ పోహ' వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది చుగురోవా.

మై ఛాయిస్!

భారతీయ మహిళలకు కుర్తాలు ఇష్టమైన దుస్తులు. వృత్తిరీత్యా టీషర్ట్‌లు ధరించడం అందరికీ సౌకర్యం కాకపోవచ్చు. అందుకే 'విమెన్స్ డే' సందర్భంగా జొమాటో తన మహిళా డెలివరీ పార్టనర్లకు ఎర్ర కుర్తాలను బహూకరించింది. ఇకపై వారు డ్యూటీలో నచ్చిన టీ షర్ట్‌గాని, కుర్తా గాని ధరించవచ్చు. ఈ సందర్భంగా చేసిన ప్రమోషన్ యాడ్ ఇంటర్‌నెట్‌లో కుతూహలం రేపుతోంది.

జొమాటోలో దేశమంతా మూడున్నర లక్షల మంది డెలివరీ పార్టనర్లు ఉన్నారు. అంటే ఫుడ్ డెలివరీ చేసే బోయ్‌లు. వీరిలో స్త్రీలు కేవలం 1500 నుంచి 2000 మంది మాత్రమే ఉన్నారు. టూ వీలర్ మీద వేళకాని వేళలో తిరగాల్సి రావడం వల్ల ఇదొక ఛాలెంజింగ్ జాబ్ అయ్యింది మహిళలకు. అయినప్పటికీ సవాలుగా తీసుకుని వందల ఆర్డర్లు డెలివరీ చేస్తున్న జొమాటో మహిళలు ఉన్నారు. వృత్తిరీత్యా వారు టీషర్ట్ ధరించాల్సి ఉంటుంది. అది అందరికీ సౌకర్యం కాకపోవచ్చు. అందుకే జొమాటో మొన్నటి విమెన్స్ డే రోజు కుర్తాలు బహూకరించింది. 'మీ చాయిస్. మీరు టీషర్ట్ వేసుకోవచ్చు లేదంటే కుర్తాలు వేసుకోవచ్చు' అని చెప్పింది. ఇందుకోసం ప్రమోషన్ యాడ్ చేస్తే మహిళా డెలివరీ పార్టనర్‌లు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'జేబులున్న కుర్తా నాకు నచ్చింది' అని ఒక మహిళ చెప్పింది. 'ఫోటోలు బాగా తీయండి' అని మరో మహిళ ఉత్సాహపడింది. 'పదండి అందరం మనాలి వెళ్దాం' అని మరో మహిళ ఉత్సాహ పరిచింది. కొత్త ఉపాధి మార్గంలో వెరవక నడిచే వీరందరినీ చూసి నెటిజన్లు హర్షం వ్యక్తం చేశారు. దేశీయ దుస్తుల్లో బాగున్నారంటూ కితాబిచ్చారు.



హెల్త్

ఈ నెల 14న
వరల్డ్ కిడ్నీ డే



రకరకాల కిడ్నీ సమస్యలూ... పరిష్కారాలు!



ఇది వేసవి. డీ-హైడ్రేషన్‌కు గురయ్యే కాలం. సాధారణంగా మూత్రపిండాల్లో (కిడ్నీల్లో) రాళ్లు వేసవిలో తరచూ బయటపడుతుంటాయి కాబట్టి ఈ సమస్యకు వేసవిని ఓ సీజన్‌గా పరిగణిస్తుంటారు. పైగా ఈనెల 14వ తేదీ 'వరల్డ్ కిడ్నీ డే' సందర్భంగా మూత్రపిండాల్లో రాళ్లలాంటి సాధారణ సమస్యలు మొదలుకొని, సీకేడీ వంటి మూత్రపిండాలకు సంబంధించిన అనేక సమస్యలూ, వాటి పరిష్కారాలపై అవగాహన కోసమే ఈ కథనాలు.

కిడ్నీలలో రాళ్లు...

కిడ్నీలో రాళ్ల ఎంత సాధారణ సమస్య అంటే ఒకరి 70 ఏళ్ల జీవిత కాలంలో 20% మంది పురుషుల్లో, 10% మంది మహిళల్లో ఏదో ఒక దశలో అవి కనిపిస్తాయి. అయితే రాళ్ల రావడమన్నది పురుషుల్లో ఎక్కువ. వాటి వల్ల కిడ్నీ దెబ్బతిని, కిడ్నీ ఫెయిల్యూర్‌కు దారితీసి, జీవితాంతం డయాలసిస్ మీద ఉండాల్సిన పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది. అందుకే వాటి గురించి తెలుసుకుని, కిడ్నీలో రాళ్లు ఏర్పడేందుకు అవకాశమున్నవారు జాగ్రత్త వహించాల్సిన అవసరముంది.

రాళ్లూ... రకాలు...

మన ఆహారంలో, తాగే పానీయాల్లో క్యాల్షియమ్ వంటి అనేక ఖనిజాలూ, లవణాలు ఉంటాయి. జీవక్రియలు జరిగే సమయంలో ఆగ్జలేట్స్, యూరిక్ యాసిడ్, సిస్టయిన్ వంటి స్ఫటికాలు ఏర్పడవచ్చు. అలాగే ఇంకొందరిలో రాళ్ల రూపొందే ప్రక్రియను అరికట్టే సిట్రేట్‌లు తక్కువగా ఉండవచ్చు. అలాంటివారితో పాటు... నీళ్ల తక్కువగా తాగే వారిలో లవణాలన్నీ ఒకేచోట కేంద్రీకృతమై క్రమంగా గట్టిబడి రాయిలా మారేందుకు అవకాశాలు ఎక్కువ. దేహంలోని వడపోత ప్రక్రియ అంతా కిడ్నీలో జరుగుతుంది కాబట్టి ఇక్కడ రాళ్ల ఏర్పడే అవకాశాలెక్కువ.



కిడ్నీరాళ్లలో ప్రధానమైనవి కాల్షియమ్ ఆగ్జలేట్స్ (70 - 80%). మిగతావి క్యాల్షియమ్ ఫాస్ఫేట్, యూరిక్ యాసిడ్, సిస్టైయిన్స్ వంటివి. ఇక ట్రిపుల్ ఫాస్ఫేట్‌గా పేరున్న మెగ్నీషియమ్, అమోనియమ్ ఫాస్ఫేట్‌లతో తయారయ్యే స్ట్రువైట్ అనే రాళ్ల చాలా అరుదుగా, పెద్దగా ఏర్పడతాయి. దాంతో స్ట్రువైట్ రాళ్లతో కిడ్నీ ఫెయిల్యూర్‌కు అవకాశాలు ఎక్కువ. అంతేకాదు... కొన్నిసార్లు యూరిన్ ఇన్ఫెక్షన్ బాధితుల్లో 'ప్రోటియస్ వల్గారిస్' అనే బ్యాక్టీరియా కారణంగా కూడా స్ట్రువైట్ రాళ్ల ఏర్పడి, మరింత సంక్లిష్టతలకూ, ప్రమాదాలకూ దారితీసే అవకాశముంది.

ఎవరిలో ఎక్కువ...?

◆ నీళ్లు చాలా తక్కువగా తాగేవాళ్లలో ◆ ఉప్పు ఎక్కువగా తీసుకునేవారిలో ◆ మాంసాహారాలూ, చక్కెరలు ఎక్కువగా తినేవారిలో ◆ ఉబకాయం ఉన్నవారిలో ◆ డయాబెటిస్, పేగు వ్యాధులు లాంటి సమస్యలు ఉన్నవారిలో ◆ క్రోన్స్ డిసీజ్, ఇన్‌ఫ్లమేటరీ బవెల్ సిండ్రోమ్, యూరిక్ యాసిడ్ మోతాదులు ఎక్కువగా పెరిగే గౌట్, పాలీసిస్టిక్ కిడ్నీ డిసీజ్, రీనల్ ట్యుబ్యులార్ అసిడోసిస్, హైపర్‌పారాథైరాయిడిజమ్ వంటి సమస్యలున్న వారిలో ◆ సిప్రోఫ్లాక్సిన్ వంటి కొన్ని యాంటీబయాటిక్స్, సల్ఫా డ్రగ్స్, హెచ్‌ఐవీ మందులు వాడే వాళ్లతో పాటు, బరువు తగ్గడానికి బేరియాట్రిక్ సర్జరీ (అందులోనూ రూక్స్-ఎన్-వై గ్యాస్ట్రిక్ బైపాస్) చేయించుకున్నవారిలో.

లక్షణాలు...

నడుము లేదా వీపువైపు ఉరఃపంజరం కింది భాగంలో భరించలేనంత తీవ్రమైన నొప్పి. ఒక్కోసారి ఈ నొప్పి పక్కలకూ, కిందివైపునకూ, పొట్ట వైపునకూ, కొందరు పురుషుల్లో వృషణాల సంచివైపునకూ పాకుతుంది. ఇది అలలు అలలుగా వస్తూ పోతూ ఉంటుంది. నొప్పితో పాటు... ◆ వికారం లేదా వాంతులు ◆ జ్వరం ◆ మూత్రంలో రక్తం కనిపించడం ◆ మూత్రవిసర్జనలో మంట ◆ కొందరిలో రాయి కారణంగా మూత్రం వస్తున్న ఫీలింగ్ ఉన్నప్పటికీ, రాయి అడ్డుపడుతుండటం వల్ల మూత్ర విసర్జన జరగకపోవచ్చు. ఇలాంటి వాళ్లలో మూత్రం ఆగి, ఆగి చుక్కలు చుక్కలుగా పడుతుండవచ్చు.

అరుదుగా కొందరిలో ఎలాంటి లక్షణాలూ ఉండవు. కానీ మరేదో సమస్యతో డాక్టర్ దగ్గరికి వచ్చి, పరీక్షలు చేయించినప్పుడు చాలా పెద్దరాయి కారణంగా అప్పటికే కిడ్నీ చాలావరకు చెడిపోయిన సందర్భాలూ ఉన్నాయి.

నిర్ధారణ...

మూత్రపిండాలు, యురేటర్, బ్లాడర్‌ల సీటీ స్కాన్, ఎక్స్-రే, అవసరాన్ని బట్టి అల్ట్రాసౌండ్ స్కానింగ్ వంటి పరీక్షలతో కిడ్నీలో రాళ్లను కనుగొంటారు. కొన్నిసార్లు మూత్రపరీక్ష, కిడ్నీ ఫంక్షన్ పరీక్ష అవసరం కావచ్చు.

చికిత్స...

◆ రోజుకు కనీసం 3 నుంచి 4 లీటర్ల నీరు తాగమని బాధితులకు సూచిస్తుంటారు. దాంతో రాయి రూపొందడానికి వీల్లేకుండా లవణాలు ఎప్పటికప్పుడు మూత్రంలో కొట్టుకుపోవడంతో పాటు... కొన్నిసార్లు రాయి దానంతట అదే బయట పడేందుకు అవకాశముంటుంది. ◆ ఉప్పు, మాంసాహారం తగ్గించమని సూచిస్తుంటారు. అలాగే కొందరిలో రాయి ఏర్పడటానికి దోహదం చేసే పాలకూర, టమాటాకు దూరంగా ఉండమని సూచిస్తారు. ఇది కేవలం కిడ్నీలో రాయి ఏర్పడేందుకు అవకాశమున్నవారికి మాత్రమే. మిగతా ఆరోగ్యవంతులు వీటిని నిరభ్యంతరంగా తీసుకోవచ్చు.

ఇక శస్త్రచికిత్సల విషయానికి వస్తే...

◆ **యురేటరోస్కోపిక్ రిమూవల్ :** ఎండోస్కోప్ సహాయంతో బ్లాడర్‌లోకీ, కిడ్నీ నుంచి బ్లాడర్ వరకు ఉండే నాళాలైన యురేటర్లలోంచి ఈ ప్రక్రియ ద్వారా రాళ్లు తొలగిస్తారు.

◆ **ఎక్స్‌ట్రా కార్పోరియల్ షాక్ వేవ్ లిథోట్రిప్సీ :** రాళ్లు పెద్దవిగా ఉంటే ఈ షాక్ వేవ్స్ సహాయంతో వాటిని చిన్న చిన్న ముక్కలుగా /పౌడర్‌గా పొడిపొడి చేస్తారు. దాంతో రాళ్ల పౌడర్ మూత్రంలో వెళ్లిపోతుంది.

◆ **పర్క్యుటేనియస్ నెఫ్రోలిథోటమీ (పీసీఎన్ఎల్) :** ఈ ప్రక్రియలో నడుం పక్క భాగం నుంచి కిడ్నీలోకి ఒక పైప్‌ను రాయి ఉన్నచోటికి పంపి, ఆ పైప్ ద్వారా రాయిని బయటకు తీసుకొస్తారు.



డాక్టర్ కిరణ్ కుమార్ ముక్కు,
కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్.

క్రానిక్ కిడ్నీ డిసీజ్ -సీకేడీ



డయాలసిస్ ప్రతీకాత్మక చిత్రం

క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ)కి మొదటి కారణం మధుమేహం, రెండోది దీర్ఘకాలిక రక్తపోటు. మూడో కారణం గ్లోమరులార్ డిసీజ్. ఈ సమస్య ఉన్నవారిలో మూత్రంలో ప్రోటీన్ ఎక్కువగా పోతుంటుంది. ఫలితంగా కాళ్లవాపు, ముఖం వాచినట్లుగా ఉండటం, మూత్రం నురగలా రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో కారణాలేమీ లేకుండానే కిడ్నీలు దెబ్బతినవచ్చు. కిడ్నీలోని మూత్రనాళాలను దెబ్బతీసే ఇంటస్టిషియల్ వ్యాధులు, కొన్ని జన్యుపరమైన జబ్బులు, ఇన్ఫెక్షన్లు, కొన్నిసార్లు కిడ్నీలో రాళ్లు కూడా క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ)కి కారణం. అయితే ఈ కారణాలన్నింటిలోనూ డయాబెటిస్, హైబీపీ వల్లనే 70- 80 శాతం కిడ్నీవ్యాధికి దారితీస్తాయి.

ఎవరెవరిలో... ఎందువల్ల : చిన్నపిల్లల్లో సీకేడీ ఉందంటే అది జన్యుపరమైన జబ్బుల వల్ల వచ్చిందేమోనని చూడాలి. మధ్యవయసు వారిలోనైతే... ఇందుకు అదుపులో లేని డయాబెటిస్, అధిక రక్తపోటు కారణమని అనుమానించాలి.

లక్షణాలు : వికారం / ఆగకుండా వాంతులు ◆ ఎప్పుడూ నీరసంగా ఉండటం, ◆ కాళ్లవాపులు, ◆ ముఖం వాపు, ◆ ఆకలి తగ్గడం ◆ ఊపిరి అందకపోవడం / ఆయాసం ◆ రాత్రివేళ మూత్రం కోసం ఎక్కువగా నిద్రలేవాల్సి రావడం, మూత్రం చుక్కలు చుక్కలుగా తక్కువగా రావడం, ◆ మూత్రంలో రక్తస్రావం... వంటి లక్షణాలు ఉంటాయి. ఇవన్నీ కిడ్నీలు 50 శాతం దెబ్బతిన్న తర్వాతే బయటపడవచ్చు.

చికిత్స : క్రమం తప్పకుండా డయాలసిస్ చేయించుకోగలిగినప్పుడు కిడ్నీ బాధితులు ఓ సాధారణ వ్యక్తి జీవించినంత కాలం జీవించవచ్చు. డయాలసిస్‌లో రెండు రకాలు. మొదటిది హీమో డయాలసిస్; రెండోది పెరిటోనియల్ డయాలసిస్.

హీమో డయాలసిస్ : ఇది యంత్రం ద్వారా రక్తాన్ని శుద్ధి చేసే ప్రక్రియ. వారానికి మూడు సార్లు రోజు విడిచి రోజు డయాలసిస్ కేంద్రానికి వెళ్లి చేయించుకోవాలి. ఈ ప్రక్రియకు నాలుగు గంటలు పడుతుంది.

పెరిటోనియల్ డయాలసిస్: ఇది ఇంట్లోనే చేసుకునే డయాలసిస్. దీన్నే 'కంటిన్యువస్ అంబులేటరీ పెరిటోనియల్ డయాలసిస్' (సీఏపీడీ) అని కూడా అంటారు.

కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స : కిడ్నీ తొంభై శాతం పాడైనప్పుడు మాత్రమే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను చివరి ఆప్షన్‌గా డాక్టర్లు సూచిస్తారు.

కిడ్నీలను పదిలంగా కాపాడుకోవాలంటే...



◆ డయాబెటిస్, హైబీపీ ఉన్నవారు కచ్చితంగా వాటిని నియంత్రణలో ఉంచుకోవాలి. మధుమేహం ఉన్నవారు మూడు నెలలకో సారి హెచ్‌బీఏ1సీ పరీక్షను చేయిస్తూ... రీడింగ్స్ 6.5 కంటే తక్కువగా ఉండేలా చూసుకోవాలి. హైబీపీ ఉన్నవారు తమ బీపీని 130/80 ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ◆ రక్తంలో కొవ్వులు, కొలెస్ట్రాల్ పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకు కొవ్వులు ఎక్కువగా ఉండే మాంసాహారం తక్కువగా తీసుకుంటూ... శాకాహారం, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి. ◆ మన ఆహారంలో ఉప్పును చాలా తక్కువగా తీసుకోవాలి. ఉప్పు ఎక్కువ మోతాదులో ఉండే బేకరీ ఐటమ్స్, పచ్చళ్లు, అప్పడాలు, నిల్వ ఆహారాలకు దూరంగా ఉండాలి. ◆ ఆగ్జలేట్స్ ఎక్కువగా ఉండే గింజ ధాన్యాలు, సోయా బీన్స్, చాక్లెట్ల వంటి వాటిని తగ్గించాలి. ◆ క్యాల్షియం సప్లిమెంట్లను కూడా తగిన మోతాదులో ఉండేలా చూసుకోవాలి. అలాగే క్యాల్షియం సిట్రేట్‌కు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా నివారించే లక్షణం ఉంది. నిమ్మజాతి పండ్లు, ఆరెంజ్ జ్యూస్ వంటివాటివి డాక్టర్ల సూచనల మేరకు తీసుకోవాలి. ◆ అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గించుకోవాలి. ◆ పొగతాగడం పూర్తిగా మానేయాలి. ◆ ఆల్కహాల్ వల్ల ఎక్కువసార్లు మూత్రవిసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దాంతో దేహంలో నీళ్ల తగ్గి డీహైడ్రేషన్‌కు గురవుతాయి. ఇవి మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడదానికి అవకాశమిస్తుంది. కాబట్టి ఆల్కహాల్ పూర్తిగా మానేయాలి. కూల్‌డ్రింక్స్‌కూ దూరంగా ఉండటం మంచిది. ◆ ఏవైనా మందులు లేదా విష పదార్థాలు ఒంట్లోకి రాగానే వాటిని విరిచేసి, వడపోసి బయటకు పంపే బాధ్యతలు కాలేయం, కిడ్నీలవే. నొప్పి నివారణ మందుల వంటి కొన్ని ఔషధాలు దీర్ఘకాలంలో కిడ్నీలను దెబ్బతీసే అవకాశం ఉన్నందున డాక్టర్ సలహాలు, సూచనలు లేకుండా ఏ రకమైన 'ఓవర్ ద కౌంటర్ డ్రగ్స్' వాడకూడదు. ◆ మూత్రం ఇన్ఫెక్షన్స్‌ని సరైన పద్ధతిలో, సరైన మందులతో, సరైన సమయంలో వైద్యం చేయించుకుని, పూర్తిగా తగ్గేలా చూసుకోవాలి.



178 = 178

భారత జట్టు టెస్టు చరిత్రలో తొలి సారి విజయాలు, పరాజయాల సంఖ్య సమానంగా వచ్చింది. ఇప్పటివరకు మన విజయాలకంటే ఓటములే ఎక్కువగా ఉన్నాయి. భారత్ మొత్తం 579 టెస్టులు ఆడగా 222 మ్యాచ్‌లు 'డ్రా'గా ముగిసి మరో టెస్టు 'టై' అయింది.

36

అశ్విన్ ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టడం ఇది 36వ సారి. రిచర్డ్ హ్యాడ్లీ (36)ని సమం చేశాడు.

'ఒక టెస్టు గెలవాలంటే అన్నీ సరిగ్గా కుదరాలి. ఈ సారి మేం అలాగే చేయగలిగాం. కొందరు ఆటగాళ్లు ఏదో ఒక దశలో సిరీస్‌లో అందుబాటులో ఉండరని తెలుసు. టెస్టులు ఎక్కువగా ఆడకపోయినా ఈ కుర్రాళ్లందరికీ మంచి అనుభవం ఉంది. మ్యాచ్‌కు అనుగుణంగా వారిని వాడుకున్నాం. ఒత్తిడి ఎదురైనప్పుడు అంతా సరిగా స్పందించారు. ఇది సమష్టి విజయం. పరుగులు చేయడం గురించే చర్చిస్తాం కానీ టెస్టు గెలవాలంటే 20 వికెట్లు తీయాలి. మా బౌలర్లు దానిని చేసి చూపించారు. కుల్దీప్, యశస్వి గొప్పగా ఆడారు' -రోహిత్ శర్మ, భారత కెప్టెన్

ముంబై X విదర్భ



ప్రతిష్టాత్మక దేశవాళీ ఫస్ట్ క్లాస్ టోర్నీ రంజీ ట్రోఫీ ఫైనల్ పోరుకు రంగం సిద్ధమైంది. నేటినుంచి జరిగే ఈ తుది సమరంలో 41 సార్లు చాంపియన్ ముంబై, 2 సార్లు విజేత విదర్భతో తలపడనుంది. ఉ.గం.9.30 నుంచి స్పోర్ట్స్ 18, జియో సినిమాలో ప్రత్యక్షప్రసారం

ధూమ్ ధామ్

ఇన్నింగ్స్ విజయంతో సిరీస్‌ను ముగించిన భారత్



చివరి టెస్టులో భారత్ ఘన విజయం ● ఇన్నింగ్స్, 64 పరుగులతో ఇంగ్లండ్ చిత్తు ● 4-1తో సిరీస్ టీమిండియా సొంతం

హిమాలయాల చెంత భారత టెస్టు క్రికెట్ ప్రదర్శన మరింత ఉన్నతంగా శిఖరానికి చేరింది... ధర్మశాలలో అంచనాలకు అనుగుణంగా చెలరేగిన మన జట్టు ప్రత్యర్థిని చావుదెబ్బ కొట్టి టెస్టు సిరీస్‌ను 4-1తో సగర్వంగా గెలుచుకుంది... 259 పరుగుల ఆధిక్యం అంటేనే టీమిండియా గెలుపు లాంఛనం అనిపించింది... కానీ ఇంగ్లండ్ కనీస స్థాయి పోరాటపటిమ కూడా ప్రదర్శించలేక చేతులెత్తేసింది. బజ్‌బాల్ ముసుగులో అసలు టెస్టును ఎలా ఆడాలో మరచిపోయిన ఆ జట్టు ఆటగాళ్లు గుడ్డిగా బ్యాట్లు ఊపి పేలవ షాట్లతో వేగంగా తమ ఓటమిని ఆహ్వానించారు. తన వందో టెస్టులో ఐదు వికెట్ల ప్రదర్శనతో అశ్విన్ ఈ మ్యాచ్‌ను చిరస్మరణీయం చేసుకోగా...విజయంతో తమ వంతు పాత్ర పోషించిన కుర్రాళ్లంతా సంబరాలు చేసుకున్నారు. ఓటమితో మొదలైన ఈ ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్‌కు ఇన్నింగ్స్ విజయంతో భారత్ ఘనమైన ముగింపునిచ్చింది.

ధర్మశాల: సొంతగడ్డపై టెస్టుల్లో భారత జట్టు తమ స్థాయి ఏమిటో మరోసారి చూపించింది. మూడో రోజే ముగిసిన చివరిదైన ఐదో టెస్టులో భారత్ ఇన్నింగ్స్, 64 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు వెనుకబడి శనివారం రెండో ఇన్నింగ్స్ ఆడిన ఇంగ్లండ్ 48.1 ఓవర్లలో 195 పరుగులకే కుప్పకూలింది. జో రూట్ (128 బంతుల్లో 84; 12 ఫోర్లు) టాప్ స్కోరర్‌గా నిలవగా, అశ్విన్ (5/77) ఐదు వికెట్లు పడగొట్టాడు. 7 వికెట్లతో పాటు కీలక పరుగులు చేసిన కుల్దీప్ యాదవ్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో ఓడిన భారత్ తర్వాతి నాలుగు మ్యాచ్‌లు గెలిచి సిరీస్‌ను 4-1తో సొంతం చేసుకుంది. 2 డబుల్ సెంచరీలు సహా మొత్తం 712 పరుగులు సాధించిన యశస్వి జైస్వాల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డు లభించింది.

రూట్ మినహా...

వెన్నునొప్పితో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ సమయంలో కెప్టెన్ రోహిత్ మైదానంలోకి దిగలేదు. దాంతో బాధ్యతలు తీసుకున్న బుమ్రా ఆలస్యం చేయకుండా రెండో ఓవర్‌లోనే అశ్విన్‌కు బౌలింగ్ బాధ్యత అప్పగించాడు. అంతే...ఐదో బంతికి డకెట్ (2) అవుట్‌తో మొదలైన ఇంగ్లండ్ పతనం వేగంగా సాగింది. కొద్ది సేపటికి క్రాలీ (0) కూడా వెనుదిరగ్గా, ఒలీ పోప్ (19) కూడా ఎక్కువ సేపు నిలవలేదు. ఈ దశలో జానీ బెయిర్‌స్టో (31 బంతుల్లో 39; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), రూట్ మాత్రమే 56 పరుగుల భాగస్వామ్యంతో కొద్దిసేపు ప్రతిఘటించారు. ముఖ్యంగా అశ్విన్ బౌలింగ్‌లోనే మూడు సిక్సర్లతో బెయిర్‌స్టో దూకుడు ప్రదర్శించాడు. అయితే కుల్దీప్ తన తొలి ఓవర్లోనే బెయిర్‌స్టోను వికెట్ల ముందు దొరకబుచ్చుకోగా, స్టోక్స్ (2) పేలవ ఫామ్ కొనసాగింది. లంచ్ వరకే ఇంగ్లండ్ 5 వికెట్లు కోల్పోయింది. విరామం తర్వాత ఫోక్స్ (8)ను పడగొట్టి అశ్విన్ ఐదో వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. బుమ్రా ఒకే ఓవర్లో రెండు వికెట్లతో దెబ్బ కొట్టగా...తర్వాతి వికెట్ జడేజా ఖాతాలో చేరింది. మరో ఎండ్‌లో పోరాడుతున్న రూట్ ఇక లాభం లేదనుకొని ధాటిగా ఆడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో కుల్దీప్ బౌలింగ్‌లో కొట్టిన షాట్‌కు లాంగాన్ వద్ద బుమ్రా క్యాచ్ అందుకోవడంతో ఇంగ్లండ్ ఆట ముగిసింది.

టెస్టు క్రికెట్‌కు ప్రోత్సాహకాలు...

యువ ఆటగాళ్లు టెస్టు ఫార్మాట్‌పై మరింత శ్రద్ధ పెట్టేందుకు బీసీసీఐ కొత్త తరహా ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. టెస్టులు రెగ్యులర్‌గా ఆడే ఆటగాళ్లకు మ్యాచ్ ఫీజుతో పాటు 'టెస్టు క్రికెట్ ఇన్సెంటివ్ స్కీమ్' పేరుతో భారీ మొత్తం అందించనుంది. 2022-23 సీజన్‌నుంచే దీనిని వర్తింపజేస్తారు. దీని ప్రకారం ఏడాదిలో భారత జట్టు ఆడే టెస్టుల్లో కనీసం సగానికి పైగా టెస్టులు ఆడితే రూ. 30 లక్షలు అందిస్తారు. 75 శాతం పైగా మ్యాచ్‌లు ఆడితే ఈ మొత్తం రూ.45 లక్షలు అవుతుంది. తుది జట్టులో లేని ప్లేయర్‌కు ఇందులో సగం లభిస్తుంది. ఉదాహరణకు భారత జట్టు ఏడాదిలో 10 టెస్టులో ఆడితే ఒక ఆటగాడు అన్ని మ్యాచ్‌లలోనూ బరిలోకి దిగితే అతనికి రూ.4.50 కోట్లు లభిస్తాయి. ఒక్కో మ్యాచ్ ఫీజు రూ.15 లక్షల ద్వారా వచ్చే రూ.1.50 కోట్లకు ఇది అదనం. సగంకంటే తక్కువ టెస్టులు ఆడితే ఇది వర్తించదు.

స్కోరు వివరాలు:

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 218; భారత్ తొలి ఇన్నింగ్స్ 477; ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్: క్రాలీ (సి) సర్ఫరాజ్ (బి) అశ్విన్ 0; డకెట్ (బి) అశ్విన్ 2; పోప్ (సి) యశస్వి (బి) అశ్విన్ 19; రూట్ (సి) బుమ్రా (బి) కుల్దీప్ 84; బెయిర్‌స్టో (ఎల్బీ) (బి) కుల్దీప్ 39; స్టోక్స్ (బి) అశ్విన్ 2; ఫోక్స్ (బి) అశ్విన్ 8; హార్ట్‌లీ (ఎల్బీ) (బి) బుమ్రా 20; వుడ్ (ఎల్బీ) (బి) బుమ్రా 0; బషీర్ (బి) జడేజా 13; అండర్సన్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (48.1 ఓవర్లలో ఆలౌట్) 195. వికెట్ల పతనం:** 1-2, 2-21, 3-36, 4-92, 5-103, 6-113, 7-141, 8-141, 9-189, 10-195. **బౌలింగ్:** బుమ్రా 10-2-38-2, అశ్విన్ 14-0-77-5, జడేజా 9-1-25-1, కుల్దీప్ 14.1-0-40-2, సిరాజ్ 1-0-8-0.

జిమ్మీ @ 700



ఇంగ్లండ్ పేస్ బౌలర్ జేమ్స్ అండర్సన్ టెస్టు క్రికెట్‌లో అత్యంత అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. టెస్టుల్లో 700 వికెట్లు సాధించిన మూడో బౌలర్‌గా, తొలి పేసర్‌గా ఘనతకెక్కాడు. శనివారం కుల్దీప్‌ను అవుట్ చేయడంతో ఈ వికెట్ అతని ఖాతాలో చేరింది. అత్యధిక వికెట్ల జాబితాలో స్పిన్నర్లు మురళీధరన్ (800), షేన్ వార్న్ (708) మాత్రమే అతనికంటే ముందున్నారు. 41 ఏళ్ల 7 నెలల వయసులో తన 187వ టెస్టులో అతను ఈ రికార్డు నమోదు చేయడం విశేషం. మే 2003లో జింబాబ్వేపై అండర్సన్ తన తొలి టెస్టు ఆడాడు.

హర్మన్ ధనాధన్

- గుజరాత్‌పై ముంబై 7 వికెట్లతో ఘనవిజయం
- మహిళల ప్రీమియర్ లీగ్



న్యూఢిల్లీ: భారీ స్కోర్ల మ్యాచ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (48 బంతుల్లో 95 నాటౌట్; 10 ఫోర్లు, 5 సిక్స్‌లు) విధ్వంసం ముంబై ఇండియన్స్‌ను గెలిపించింది. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో శనివారం జరిగిన పోరులో ముంబై 7 వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌పై గెలుపొందింది. ముందుగా గుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. దయాళన్ హేమలత (40 బంతుల్లో 74; 9 ఫోర్లు, 2 సిక్స్‌లు), కెప్టెన్ బెత్ మూనీ (35 బంతుల్లో 66; 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) చెలరేగారు. వీరిద్దరు రెండో వికెట్‌కు 10.2 ఓవర్లలోనే 121 పరుగులు జోడించారు. మూనీ 27 బంతుల్లో, హేమలత 28 బంతుల్లో అర్ధ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. ఒక దశలో ఓవర్‌కు పది పరుగుల పైచిలుకు దూసుకెళ్లిన రన్‌రేట్... తర్వాత ఓవర్‌కు ఒక వికెట్ చొప్పున కోల్పోవడంతో నెమ్మదించింది. సైకా ఇషాక్ 2 వికెట్లు తీసింది. అనంతరం ముంబై 19.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్లు యస్తిక భాటియా (36 బంతుల్లో 49; 8 ఫోర్లు, 1 సిక్స్), హేలీ మాథ్యూస్ (18; 4 ఫోర్లు) తొలి వికెట్‌కు 50 పరుగులతో శుభారంభం ఇచ్చారు. వీళ్లిద్దరితో పాటు నట్ సీవర్ బ్రంట్ (2) వికెట్‌నూ వంద పరుగుల్లోపే కోల్పోయిన ముంబై కష్టాల్లో పడింది. 15.4 ఓవర్లలో ముంబై స్కోరు 121/3. విజయానికి 26 బంతుల్లో 70 పరుగులు కావాలి. ఈ దశలో హర్మన్‌ప్రీత్ (వ్యక్తిగత స్కోరు 29 బంతుల్లో 40) ఇచ్చిన సునాయాస క్యాచ్‌ను బౌండరీ వద్ద లిచ్‌ఫీల్డ్ జారవిడిచింది. దీనిని సద్వినియోగం చేసుకున్న హర్మన్ ఆ తర్వాత విధ్వంసకరంగా ఆడింది. చేయాల్సిన 70 పరుగుల్లో ఆమె ఒక్కతే 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 55 పరుగులు (19 బంతుల్లో) సాధించడంతో ముంబై గెలిచింది. నేడు జరిగే మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడుతుంది.

భారత షట్లర్లకు నిరాశ

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లకు నిరాశ ఎదురైంది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రీసా జాలీ జోడీలకు చుక్కెదురైంది. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో లక్ష్యసేన్ 22-20, 13-21, 11-21తో కున్లావుత్ వితిద్సర్న్ (థాయ్‌లాండ్) చేతిలో ఓటమి చవిచూశాడు. తొలిగేమ్‌ను చెమటోడ్చి నెగ్గిన భారత ఆటగాడు తర్వాత రెండు, మూడు గేమ్‌లలో ప్రత్యర్థి ధాటికి నిలువలేక పోయాడు. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన మహిళల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో పుల్లెల గాయత్రి-ట్రీసా జాలీ జోడీ 18-21, 7-21తో టాప్ సీడ్ చెన్ క్వింగ్ చెన్-జియా యి ఫాన్ (చైనా) ద్వయం చేతిలో ఓడిపోయింది. 36 నిమిషాల్లో వరుస గేముల్లోనే భారత జంట ఆట ముగిసింది.

ఆస్ట్రేలియా 256 ఆలౌట్

క్రైస్ట్‌చర్చ్: న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఆస్ట్రేలియాకు తొలి ఇన్నింగ్స్‌లో 94 పరుగుల ఆధిక్యం లభించింది. శనివారం 124/4 ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు ఆట కొనసాగించిన ఆస్ట్రేలియా 256 పరుగులకు ఆలౌటైంది. మార్నస్ లబుషేన్ (90) సెంచరీ చేజార్చుకున్నాడు. కివీస్ పేసర్ మ్యాట్ హెన్రీ 7 వికెట్లు పడగొట్టాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన న్యూజిలాండ్ ఆట నిలిచే సమయానికి 2 వికెట్ల నష్టానికి 134 పరుగులు చేసింది. ఓపెనర్ లాథమ్ (65 బ్యాటింగ్), కేన్ విలియమ్సన్ (51) అర్ధ సెంచరీలు చేశారు. కివీస్ ప్రస్తుతం 40 పరుగుల ఆధిక్యంలో ఉంది.

హుసాముద్దీన్ ఓటమి

బస్టో అర్సిజియో (ఇటలీ): వరల్డ్ ఒలింపిక్ బాక్సింగ్ క్వాలిఫయర్ టోర్నీలో భారత బాక్సర్ మొహమ్మద్ హుసాముద్దీన్‌కు నిరాశ ఎదురైంది. తెలంగాణకు చెందిన హుసాముద్దీన్ 57 కేజీల కేటగిరీ రెండో రౌండ్ బౌట్‌లో 0-4 స్కోరుతో జూడ్ గలాగర్ (ఐర్లాండ్) చేతిలో పరాజయం పాలయ్యాడు.

సినిమా

సూపర్ లుక్



● మహేశ్ బాబు

''హాలీవుడ్ హీరోలా ఉన్నారు.. సూపర్ లుక్'' అంటూ మహేశ్‌బాబు తాజా లుక్ గురించి నెటిజన్లు పోస్టులు షేర్ చేస్తున్నారు. రెండు మూడు రోజులుగా మహేశ్‌బాబు తన స్టయిలిష్ లుక్‌ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తున్నారు. ముందు నలుపు రంగు సూట్‌లో ఉన్న ఫొటోలు షేర్ చేసినప్పుడు సూపర్ అంటూ అభిమానులు మురిసిపోయారు. శనివారం గళ్ల చొక్కాతో ఒత్తయిన జుట్టుతో 'త్రూ ది లెన్స్' అంటూ మహేశ్ మరో ఫొటోను షేర్ చేయగా, ఆ లుక్‌కి కూడా మంచి స్పందన వచ్చింది. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా ఓ చిత్రం రూపొందనున్న విషయం తెలిసిందే. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో దాదాపు రూ. వెయ్యి కోట్ల బడ్జెట్‌తో రూపొందనున్న ఈ పాన్ ఇండియా చిత్రం కోసం మహేశ్ కొత్తగా మేకోవర్ అయ్యారు. మహేశ్‌తో పలు రకాల లుక్స్‌ని ట్రై చేస్తున్నారట రాజమౌళి. మరి.. మహేశ్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది రాజమౌళి సినిమా లుక్కా? లేక ఏదైనా యాడ్ షూటా? అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. ఈ చిత్రంలో పలువురు విదేశీ తారలు కూడా నటించనున్నారు.

డీ గ్లామర్‌కి సై

డీ గ్లామరస్ క్యారెక్టర్లంటే కొంచెం రిస్క్. అయితే ఆర్టిస్ట్‌గా మంచి పేరు వస్తుంది. అందుకే ఆ తరహా క్యారెక్టర్లకు చాన్స్ వచ్చినప్పుడు గ్లామర్ గురించి ఆలోచించకుండా డీ గ్లామరస్ క్యారెక్టర్లకు సై అంటారు. ఆ పాత్రల్లో గుర్తు పట్టలేనంతగా మారిపోయిన కథానాయికల గురించి తెలుసుకుందాం.



● జాన్వీ కపూర్

స్వాగతం బంగారం

తొలిసారిగా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు 'తంగమ్'గా తయారయ్యారు హీరోయిన్ జాన్వీ కపూర్. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న 'దేవర' చిత్రంలోని జాన్వీ కపూర్ పాత్ర పేరు తంగమ్ (బంగారం) . దేశంలో విస్మరణకు గురైన తీర ప్రాంతాల నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాలో ఓ మురికివాడ బస్తీలో జీవనం సాగించే తంగమ్ అనే యువతి పాత్రలో జాన్వీ కపూర్ కనిపిస్తారని తెలిసింది. కథ రీత్యా జాన్వీ కపూర్ కొన్ని సీన్స్‌లో డీ గ్లామరస్‌గా కనిపిస్తారు. తెలుగులో చేస్తున్న తొలి సినిమాతో జాన్వీ ఇలాంటి ఓ డీ-గ్లామరస్ రోల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారంటే ఆమె పాత్రలో ఎంత డెప్త్ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. వేషధారణ, తెలుగు భాష ఉచ్చరణ వంటి అంశాల్లో స్పష్టత ఉండేలా జాన్వీ 'దేవర' సినిమా కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారట. కల్యాణ్ రామ్, మిక్కిలినేని సుధాకర్, కె. హరికృష్ణ నిరిస్తున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. తొలి భాగం అక్టోబరు 10న రిలీజ్ కానుంది.



● దిశా పటానీ

'కల్కి' కోసం...

బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ ఇప్పటివరకూ చేసిన చిత్రాల్లో ఫుల్ గ్లామరస్‌గా కనిపించారు. ఈ బ్యూటీ హీరోయిన్‌గా కెరీర్‌ను ప్రారంభించింది తెలుగు చిత్రం 'లోఫర్'తోనే. 2015లో విడుదలైన 'లోఫర్' తర్వాత బాలీవుడ్‌లో దిశా ఫుల్ బిజీ అయ్యారు. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత దిశా పటానీ తెలుగులో 'కల్కి 2898 ఏడీ' సినిమాకు సైన్ చేశారు. ప్రభాస్ హీరోగా, దీపికా పదుకోన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో దిశా పటానీ ఓ లీడ్ రోల్ చేస్తున్నారు. ఈ సినిమాలో దిశా కొన్ని సీన్స్‌లో డీ గ్లామరస్‌గా కనిపిస్తారని సమాచారం. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ఈ ఫిక్షనల్ ఫ్యూచరిస్ట్ సైంటిఫిక్ చిత్రాన్ని సి. అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ కీలక పాత్రల్లో కనిపించనున్న 'కల్కి 2898ఏడీ' మే 9న విడుదల కానుంది.



● మాళవికా మోహనన్



● పార్వతి

సరికొత్త మేకోవర్

'తంగలాన్' సినిమా కోసం కొత్త మేకోవర్‌లోకి మారిపోయారు హీరోయిన్లు మాళవికా మోహనన్, పార్వతి. విక్రమ్ హీరోగా పా. రంజిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ పీరియాడికల్ ఫిల్మ్‌లో ఆదివాసీ తెగ అమ్మాయిలుగా కనిపిస్తారట మాళవిక, పార్వతి. ''తంగలాన్' సినిమాలో నా పాత్ర చాలా బలమైనది. ఈ పాత్ర చేయడం నాకు సవాల్‌గా అనిపించింది'' అంటూ ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు మాళవికా మోహనన్. ఈ చిత్రంలో మాళవిక పాత్రకు కొన్ని యాక్షన్ సీన్స్ కూడా ఉంటాయని టాక్. 18వ శతాబ్దంలో కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో సాగే ఈ చిత్రాన్ని కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. ఈ ఏడాదే ఈ చిత్రం విడుదల కానుంది.



● వరలక్ష్మీ శరత్‌కుమార్



● దుషారా విజయన్



● అపర్ణా బాలమురళి

'రాయన్'లో...

వరలక్ష్మీ, దుషారా విజయన్, అపర్ణా బాలమురళి... ఫుల్ డీ గ్లామరస్ రోల్స్‌లో కనిపించనున్నారు. ఈ ముగ్గురూ ఈ చాలెంజ్‌ను తీసుకున్నది 'రాయన్' చిత్రం కోసం. హీరో ధనుష్ నటించి, స్వీయ దర్శకత్వం వహించిన చిత్రం ఇది. సందీప్ కిషన్, కాళిదాస్ జయరాం, ప్రకాశ్‌రాజ్, సెల్వారాఘవన్, వరలక్ష్మీ శరత్‌కుమార్, దుషారా విజయన్, అపర్ణా బాలమురళి, అనిఖా సురేంద్రన్ ఈ సినిమాలో లీడ్ రోల్స్ చేశారు. నార్త్ చెన్నై బ్యాక్‌డ్రాప్‌లో సాగే గ్యాంగ్‌స్టర్ ఫిల్మ్ 'రాయన్'. కథ రీత్యా ఈ చిత్రంలోని హీరోయిన్లందరూ డీ గ్లామరస్ రోల్స్‌లో కనిపిస్తారని ఇప్పటికే విడుదలైన వారి ఫస్ట్ లుక్ పోస్టర్స్ స్పష్టం చేస్తున్నాయి. ధనుష్ కెరీర్‌లో 50వ సినిమాగా తెరకెక్కిన 'రాయన్'ని సన్‌పిక్చర్స్ సంస్థ నిర్మించింది. ఈ చిత్రం ఈ ఏడాదే విడుదల కానుంది.

ఇలా డీ గ్లామరస్ సవాల్ తీసుకున్న కథానాయికలు ఇంకొందరు ఉన్నారు.

క్లాప్స్.. విజిల్స్ పడుతూనే ఉన్నాయి

- గోపీచంద్



● రాధామోహన్, గోపీచంద్, హర్ష

''భీమా' మూవీకి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఈ మూవీలో ఇంటర్వెల్, ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్‌లో ఎమోషన్‌ని అద్భుతంగా ఎలివేట్ చేస్తూ ఫైట్స్ డిజైన్ చేశారు రామ్-లక్ష్మణ్ మాస్టర్స్. చివరి అరగంట థియేటర్స్‌లో ప్రేక్షకుల నుంచి క్లాప్స్, విజిల్స్ పడుతూనే ఉన్నాయి. ఇంత గొప్పగా ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు'' అన్నారు హీరో గోపీచంద్. ఎ. హర్ష దర్శకత్వంలో గోపీచంద్ హీరోగా నటించిన చిత్రం 'భీమా'. ప్రియా భవానీ శంకర్, మాళవికా శర్మ హీరోయిన్లుగా నటించారు. కేకే రాధామోహన్ నిర్మించిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. శనివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో గోపీచంద్ మాట్లాడుతూ- 'భీమా' లాంటి మంచి మూవీతో ప్రేక్షకుల చేత ప్రశంసలు అందుకునేలా చేసిన హర్షకి ధన్యవాదాలు. రాజీ పడకుండా సినిమాని గ్రాండ్‌గా నిర్మించిన రాధామోహన్, శ్రీధర్‌గార్లకు థ్యాంక్స్'' అన్నారు. ''మా భీమా'కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది'' అన్నారు కేకే రాధామోహన్. ''భీమా'లో ఇంటర్వెల్, క్లైమాక్స్‌లో ప్రేక్షకుల కేరింతలు చూసి సంతోషంగా అనిపించింది'' అన్నారు ఎ. హర్ష.

ఆ రోజులు గుర్తొస్తున్నాయి - శ్రీవిష్ణు



● శ్రీవిష్ణు, వేణుగోపాల్

''లక్కీ మీడియా బ్యానర్ ఎంతో అదృష్టంగా భావిస్తాను. ఈ సంస్థతో నాకున్న అనుబంధం గొప్పది. 'రోటి కపడా రొమాన్స్' టీమ్‌ను చూస్తుంటే నేనీ బ్యానర్‌లో సినిమా చేసిన రోజులు గుర్తుకొస్తున్నాయి. ఈ చిత్రం టీజర్ చూస్తుంటే యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యేలా అనిపిస్తోంది. ఈ సినిమాని ప్రేక్షకులు ఆదరించాలి'' అన్నారు హీరో శ్రీవిష్ణు. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువేక్ష, మేఘా లేఖ, ఖుష్బూ చౌదరి ముఖ్య తారలుగా నటించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. విక్రమ్ రెడ్డి దర్శకత్వంలో బెక్కెం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జం నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 12న విడుదల కానుంది. ఈ చిత్రం ఎమోషనల్ డోస్ ప్రీ ట్రైలర్‌ను శ్రీవిష్ణు రిలీజ్ చేశారు. ''కంటెంట్‌ను నమ్మి చేసిన సినిమా ఇది'' అన్నారు బెక్కెం వేణుగోపాల్, సృజన్‌కుమార్ బొజ్జం, విక్రమ్ రెడ్డి.

అందుకే నా పేరులో మా అమ్మ పేరు పెట్టుకున్నా! - సాయిదుర్గ తేజ్



''నేను సినిమా కెరీర్ ప్రారంభించినప్పటి నుంచి మా అమ్మ పేరు (విజయ దుర్గ) మీద నిర్మాణ సంస్థ ఆరంభించాలని ఉండేది. అందుకే అమ్మ పేరు మీద విజయదుర్గ ప్రొడక్షన్స్‌ను ప్రారంభించి, 'దిల్' రాజు ప్రొడక్షన్స్‌తో కలిసి 'సత్య' షార్ట్ ఫిలిం నిర్మించాను. మా అమ్మ ఎప్పుడూ నాతోనే ఉండాలి. అందుకే నా పేరును సాయిధరమ్ తేజ్ నుంచి సాయిదుర్గ తేజ్‌గా మార్చుకున్నాను'' అని హీరో సాయిధరమ్ తేజ్ అన్నారు. నవీన్ విజయకృష్ణ దర్శకత్వంలో సాయిదుర్గ తేజ్, 'కలర్స్' స్వాతి జంటగా హర్షిత్ రెడ్డి, హన్షిత నిర్మించిన షార్ట్ ఫిలిం 'సత్య'. ఈ చిత్రం ప్రెస్‌మీట్‌లో సాయిదుర్గ తేజ్ మాట్లాడుతూ- ''సత్య' దాదాపు 25 ఫిలిం ఫెస్టివల్స్‌లో ప్రదర్శితమైంది. అవార్డులు కూడా వచ్చాయి'' అన్నారు. ''సమాజానికి తమ వంతు ఏదైనా చేయాలని చేసిన సినిమా 'సత్య' అన్నారు 'దిల్' రాజు. ''ఇప్పటివరకు మా చిత్రానికి 25 అంతర్జాతీయ అవార్డులు వచ్చాయి'' అన్నారు నవీన్ విజయకృష్ణ.

థ్రిల్లర్ దర్శిని



● ఎంవీవీ సత్యనారాయణ, ఎల్వీ సూర్యం

వికాస్ జీకే, శాంతి జంటగా డా. ప్రదీప్ అల్లు దర్శకత్వం వహించిన చిత్రం 'దర్శిని'. డా. ఎల్వీ సూర్యం నిర్మించారు. ఈ సినిమా పోస్టర్‌ని వైఎస్ఆర్‌సీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ (విశాఖపట్నం) రిలీజ్ చేసి, మాట్లాడుతూ- ''సైన్స్ ఫిక్షన్‌గా రూపొందిన చిత్రం 'దర్శిని'. ఈ సినిమా టీజర్, సాంగ్స్ చూశాను.. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. థ్రిల్లర్ జానర్ మూవీస్‌ని ఇష్టపడే ప్రేక్షకులకి ఈ సినిమా నచ్చుతుంది'' అన్నారు. ''సరికొత్త కథనంతో తెరకెక్కిన చిత్రం 'దర్శిని'. సినిమా అవుట్‌పుట్ బాగా వచ్చింది'' అన్నారు డా. ప్రదీప్ అల్లు. ''మా సినిమా విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తాం'' అన్నారు డా. ఎల్వీ సూర్యం.

వాస్తవ ఘటనల స్ఫూర్తితో...



● దేవరాజు

''నవీన్ రెడ్డిగారు 'వెయ్ దరువెయ్' కథ చెప్పినప్పుడు కామెడీ, సెంటిమెంట్ బాగా నచ్చాయి. 80 శాతం వినోదం, 20 శాతం తండ్రి, సోదరి నేపథ్యంలో భావోద్వేగాలుంటాయి. ఈ మూవీ కోసం సాయిరామ్‌గారు చాలా కష్టపడ్డారు'' అన్నారు నిర్మాత దేవరాజు పోతూరు. సాయిరామ్ శంకర్ హీరోగా, యషా శివకుమార్, హెబ్బా పటేల్ హీరోయిన్లుగా నవీన్ రెడ్డి దర్శకత్వం వహించిన చిత్రం 'వెయ్ దరువెయ్'. లక్ష్మీనారాయణ పోతూరు సమర్పణలో దేవరాజు పోతూరు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 15న విడుదలవుతోంది. దేవరాజు మాట్లాడుతూ-''ఆటోమొబైల్ వ్యాపారం చేస్తున్న నేను సినిమాలపై ప్యాషన్‌తో ఇండస్ట్రీకి వచ్చాను. తొలి ప్రయత్నంగా 'బుల్లెట్ సత్యం' తీశా. 'వెయ్ దరువెయ్' నా రెండో సినిమా. వాస్తవ ఘటనల స్ఫూర్తితో ఈ మూవీ తీశాం. నాకు నటనంటే ఇష్టం. అందుకే 'బుల్లెట్ సత్యం', 'వెయ్ దరువెయ్' చిత్రాల్లో నటించాను'' అన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



బిన్న, గంగపుత్ర/M.Tech, IIT/C.Govt. టెక్నికల్ ఇంజనీర్/ ఇస్రో/90,000/-PM/ 5'11"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-14228]

కుల ప్రసక్తి లేదు/2వ పెళ్లి/M.Tech/C. Govt. Asst. మేనేజర్/కెనరా బ్యాంక్/ 80,000/-PM/5'11"ఎత్తు/35 సం॥ల పిల్లలు లేని వరునికి వధువు కావలెను. Ph: 6305007091 [HA-14228]

రెడ్డి/1997/5'7"/B.Tech /2 Cr. PA/150 Cr. ఆస్తి / వరుడికి మధ్య తరగతి /రిచ్ మంచి వధువు కావలెను. అర్జెంట్. వాట్సాప్: 8187053655, 6303293337 [HA-14228]

యాదవ/ B.Tech / సాఫ్ట్‌వేర్ ఇంజినీర్/23 Lakhs PA/5'8"ఎత్తు/33 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9963757612 [HA-14228]

BC/ 46yrs / 2nd మ్యారేజ్ / వ్యాపారం /స్థిరపడిన వరునికి 35-45 సం॥ల 1వ, 2వ వధువు కావలెను. (కుల ప్రసక్తి లేదు.) Ph: 7013226716 [HA-14213]

క్రిస్టియన్/2వ పెళ్లి/ కుల ప్రసక్తిలేదు/ B.Com/ C. Govt. అకౌంటెంట్/90,000/- pm/ 5'6" ఎత్తు/ 42 సం॥ల పిల్లలులేని వరుడికి వధువు కావలెను. పిల్లలు (ఒకరు) ఉన్నా Ok. Ph: 9550650024 [HA-14078]

దేవాంగ (CASTE NO BAR)/40yrs/ 5'5"/ Fair/ M.Tech, MCA, IRPM, 4 కోట్ల ఆస్తి గల వరుడికి చదువుకున్న, దైవభక్తి గల వధువు కావలెను. (డైరెక్ట్) సంప్ర: 7036361292 [HA-14078]

వడ్డెర/B.Tech/C.Govt. కస్టమ్స్ ఆఫీసర్ in రెవిన్యూ Dept/1 Lakh PM/ ఎత్తు 5'10"/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7207233788 [H-801492]

రెడ్డి/41/5'.10"B.Sc/రెండవపెళ్ళి/ Business /Own House/Car/1 Lakh/ 2 కోట్ల ప్రాపర్టీ ఉన్న వరునికి, OC 1 or 2 మ్యారేజ్ పిల్లలు లేని వధువు కావలెను. (డైరెక్ట్), 9848230725. [T-1252690]

తెలగ కాపు వయస్సు 49 సం॥ ఎరుపురంగు లేట్ మారేజ్ గవర్నమెంట్ జాబ్ గల వరునకు కన్వర్టెడ్ క్రిస్టియన్ వధువు కావలెను. సెల్:99856 85871 [P-772751]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/ kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/BIG Industrialist *B.Tech/ MBA/1990/6'/1000Cr *1989/ 5'11"/ 500Cr *1994/5'11"/250Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Good Business *B.Tech/ MBA / 1995/6'/100Cr *1994/5'11"/100Cr *1988/ 5'8"/200Cr *1993/6'/50Cr * Cont: K.C. Reddy -Hyd. Ph: 9849321309

Reddy/Business/B.Sc/1995/5'9"/500 Cr *1988/5'11"/100Cr *1997/6'/400Cr *1993/5'7"/50Cr. *Cont : K.C. Reddy - Hyd. Ph: 9347807015/9849321309

Reddy/Business / B.Tech / 1997/5'11"/ 100Cr *1994/5'10"/100Cr *1995/6'/ 150 Cr *1995 / 5'10"/250Cr. * Cont : K.C. Reddy-Hyd- Ph: 9347807015/ 9849321309

Reddy/Business/B.Tech/MBA/1996/6' /100Cr *1990/5'10"/30L/M income/25Cr *1994/6'/70Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/ IIT / B.Tech /IIM(MBA)/ *1994/ 5'9"/1Cr/yr /30Cr *75L/yr/ 50Cr /1991/ 5'10" *1994/5'11"/ 70L/yr / 25Cr. * Cont : K.C. Reddy-Hyd- Ph: 9347807015/ 9849321309

Reddy/MBBS /PG / DM *1995/ 5'10"/ 400Cr *1996/ 6'/ 50Cr *1994/5'10"/75Cr *1993/5'10"/50Cr *1993/5'10"/20Cr. * Cont:K.C.Reddy-Hyd- Ph: 9347807015

Reddy/MBBS / USA Doc *1995 / 5'8"/ 10Cr *1992/5'11"/10Cr *1989/5'10"/ *1998 / 5'8". * Cont. K.C.Reddy- Mar-Bureau- Hyd-Ph: 9347807015/ 9849321309

Reddy/B.Tech/MS/H1/USA *1991/ 5'11"/ 200Cr *1997/6'/ 400Cr *1996/ 5'11"/ 50Cr *1997/5'9/60Cr *1994/5'9"/150Cr. *Cont: K.C. Reddy -Hyd. Ph: 9347807015

Reddy/ (Divorcee) / B.Tech / MBA * 1994/ 5'11"/ 300Cr *1981/5'8"/500Cr *1987/5'11"/5Cr *1992/6'/20Cr *MD/1994/5'9/50Cr *1986/6'/20 Cr. *Cont:K.C.Reddy -Hyd. Ph: 9347807015

వరుడు కావలెను

Reddy/Rich / Most Beautiful / B.Tech/ 1988/5'3"/200Cr*1998/5'5"/100Cr *1993 /5'3"/1000Cr *1994/5'3"/200Cr. * Cont: K.C.Reddy-Hyd.Ph: 9347807015

Reddy/Rich/Most Beautiful *B.Tech/ 1995/ 5'8"/ 100Cr *1997 / 5'4"/150Cr *1995/5'5"/70Cr *MD/1995/5'5"/100Cr. * Cont:K.C. Reddy-Hyd-Ph: 9849321309

Reddy / B.Tech / Beautiful *1994/ 5'5"/ 15Cr *1997/5'5"/25Cr *1990/5'3"/ 50Cr *1999/5'8"/15Cr *1996/5'6"/50Cr. *Cont. K.C.Reddy-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/Beautiful/1998 /5'4"/ 40 Cr *1993/5'7"/50Cr *1992/5'3 1/2"/40Cr *1994/5'4"/20Cr * 1997/5'5"/20Cr * Cont : K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/ MBBS/PG.DM/ 1994/5'6"/100Cr *1998/5'7"/50Cr *1990/5'10"/15Cr *1995/ 5'3"/ 50Cr *1995/5'7"/20Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/IIT/BITS *2000/5'7"/45L/yr/10Cr *1998/5'3 1/2"/70L/yr *1996/5'6" *1999/ 5'4"/32L/yr *2001/5'5"/ *Cont: K.C. Reddy-Hyd.Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/MS / H1 / USA *1994/ 5'4"/10Cr *1996/5'7"/ *1997/5'4"/ 200K *1995/5'6"/150K *1990/5'8"/ 160K/30Cr. *Cont:K.C. Reddy -Hyd-Ph:9347807015

Reddy/ MBBS / USA-Doc *1995/5'7" *1996/5'2"/20Cr *1996/5'8"/40Cr *1992/ 5'7"/ 50Cr *1981/5'1" *1992/5'4"/15Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309

Reddy/(Divorcee) MBBS/MD *1991/5'2"/ 40Cr *1986/5'4" * 1994/ 5'5"/50Cr *1992/ 5'3"/9Cr *B.Tech / 1985/ 5'5"/ 400Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/SWE / Working India/ B.Tech/ 1992/5'7"/ 20Cr *1998/5'4"/3Cr *1998/ 5'8"/5Cr *1983/5'4"/25L/yr *1995/5'5"/* Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

[D-540]

★

రెడ్డి/40/5'8"/మాస్టర్స్ రేడియాలజీ, MRI టెక్నాలజిస్ట్ /లండన్*35/5'8"/ MBA/ సీనియర్ Asst. రెవిన్యూ. T.S. *29/5'8"/BE/SWE/HYD *35/ 5'6"/B.Com/ ఎంప్లాయ్/ Hyd *34/ 5'9"/ Dip.in మెకానిక్ / కార్ప్ బిజినెస్. అబ్బాయిలకు వధువులు కావలెను. సం॥ "శుభమస్తు" DSNR, Hyd. S.రాములు గౌడ్ 8790690309 [H-800451]

డైరెక్ట్: మాదిగ/ 40Years / 5'7"/ కుల, కట్నం పట్టింపు లేదు. నెలకు 25 వేల ఆదాయం కలిగి, 35లక్ష ల స్థిరాస్తిగల వ్యక్తికి మంచి మనసున్న మహిళ కావలెను. పిల్లలున్నా పరవలేదు. సెల్ 8019363503 [K- 1187106]

కోమట్ల అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి 35y M.Sc., M.Ed. వ్యవసాయం, ప్రైవేట్ లెక్చరర్ 30 వేలు, ఆస్తి 80 లక్షలు. చదువు లేకున్నా సరే. సంప్ర॥ సెల్ : 9121325068 [Y-798318]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 29, 6', Microsoft, 200 K, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 32, 5'7", Engineer, 120 K, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 6', Google, 300 K, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 29, 5' 11", Data Engineer, 13 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MS, 28, 5'8", Data Engineer, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MS, 26, 5' 7", SWE, Amazon, 129 K, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS (USA), 25, 5' 4", Rich Family, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 6", Cloud Developer, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
(రెడ్డిలకు మాత్రమే)
D.V. Koti Reddy
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp. Colony) Hyderabad
98480 11818, 93933 11818

రెడ్డి BE, MS, 28, 6', Sr Cloud Engineer, 170 K, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Europe, BE, MS, 27, 5' 11", SWE, 6 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 30, 5' 7", PG Doctor, 30 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE (IIT), MBA (IIM), 33, 5' 10", 34 L P/A. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5'3", Engineer, 150 K, H1, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 26, 5' 3", Deloitte, 20 Crores, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 5", PG Doctor, Rich Family, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, MBA, 28, 5'7", 10 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

Reddy, 30Year's, Handsome Boy, 5'11", MBA, Business Family, (Hyderabad based Rich & Affluent Family) looking for suitable Match (080-69070619) [HA-09755]

★★

కాపు/ 51 / 5'8"/ అమెరికన్ సిటిజన్/ B.Tech (JNTU) & MS(USA) వరునకు Age: 33-43, SWE. India/USA వధువు కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్. Ph: 8555961146 [HA-2381]

డైరెక్ట్/40/ M.Com, B.Ed/ 5.5/ Own Shop ఉన్న వరుడికి కుల, వయసు ప్రసక్తి లేని వధువు పెళ్ళి లేదా తోడు కొరకు కావలెను. ఇల్లరికం అయినా Ok. డైరెక్ట్-Ph: 85199 34926. [L-806431]

O.C, వయస్సు : 50, బిజినెస్ వెల్‌సెటిల్ వరుడుకు 45టు50 అందమైన O.C వెల్‌సెటిల్ వధువు కావలెను. (డైరెక్ట్) సంప్రదించండి: 94908 78646 [P-779476]

వరుడు కావలెను



35yr/కుల పట్టింపు లేదు/Govt. ఎంప్లాయ్/ 2,65,000/-(PM)/డైవర్సీ/పిల్లలు లేని, వెల్ సెటిల్డ్ గుడ్ లుకింగ్ వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & Any Profession OK) సంప్ర : 9505422536 [H-804816]

కాపు/డైవర్సీ/30y/M.Com & MBA/ Bnak Officer/85,000/-PM/Own Plots గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9985746131 [H-799813]

రెడ్డి/27yr/5'4"/కుల పట్టింపు లేదు/ M.Com/ Govt. ఎంప్లాయ్/60K (PM)/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (1st & 2nd మ్యాచ్, ఇల్లరికం OK) సంప్ర : 8008474869 [H-804816]

కుల ప్రసక్తి లేదు/విడో/45y/రెవెన్యూ ఆఫీసర్/1 L PM/Own House/20 AC Lands కోట్ల ఆస్తి గల ఆర్థికంగా స్థిరపడిన వధువుకు వరుడు కావలెను. Ph: 7416497378 [H-799813]

రెడ్డి/డైవర్సీ/26y/ B.Tech / SWE/90K PM/Own House గల పిల్లలులేని వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9640667754 [H-799813]

రెడ్డి/45yr/కుల పట్టింపు లేదు/2nd మ్యాచ్, Govt. ఎంప్లాయ్/1.5 లక్షలు (PM)/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 8374802603 [H-804816]

రెండవ పెళ్ళి/విడో / 55y/ Fair / ఆంధ్ర/ Hydలో ఇల్లు (Rents) పిల్లలులేని ఏ బాదరబందీలేని వెల్‌సెటిల్ ఏకైక వధువుకు వరుడు కావలెను Ph: 7997175138 [H-799813]

రెడ్డి/ డైవర్సీ / 28y / M.Com / MBA/ 1L PM/ కోట్ల ప్రాపర్టీ గల ఏకైక వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 6309344166 [H-799813]

వడ్డెర/B.Tech / C.Govt. బ్యాంక్ P.O/ SBI/45000/-PM/5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14228]

యాదవ/50 లక్షల ఆస్తి/CA/చార్టెడ్ అకౌంటెంట్/50,000/-PM/5'5" ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14228]

ముదిరాజ్/ B.Tech/ C.Govt. బ్యాంక్ P.O/ SBI/ 50,000/-PM/5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-14228]

SC మాల/B.Tech/C.Govt. Jr. ఇంజినీర్/రైల్వే/60,000/-PM/ 5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-14228]

బ్రాహ్మణ/24/5'3"/డిగ్రీ *27/5'3"/ఇంటర్ *32/ 5'2"/ఇంటర్ *28/5'2"/డిగ్రీ *34/5'3"/డిగ్రీ అందమైన వధువులకు వరులు కావలెను. జాబ్ / బిజినెస్ /పురోహితులు కూడా సంప్ర: 7842635086 [HA-14228]

క్రిస్టియన్/2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/B. ఫార్మసీ/ C.Govt. Asst. మేనేజర్/బ్యాంక్ ఆఫ్ బరోడా/75000/-PM/5'2"ఎత్తు/33 సం॥ల పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [HA-14228]

రాజులు/50y / విడో/ పెన్షనర్/Own Hospital / 18 Acres Land/ 32 Lac Income/ కోట్ల ప్రాపర్టీ కలిగిన వధువుకి FC/BC వరుడు కావలెను. Ph: 8121608458 [H-801550]

కుల ప్రసక్తిలేదు/వైశ్య 2వ సంబంధం/5'4"/ ఫ్యామిలీ పెన్షనర్/55y/ 40,000/-pm/ ట్రావెల్స్ బిజినెస్/ 1L pm/ అందమైన వధువుకి వరుడు కావలెను. పిల్లలులేరు. Ph: 9014054576 [H-801550]

FC విడో/60y/5'4"/ Fair/ Retd Pensioner/ సొంత ఇల్లు & రెంట్స్ / 5 ఎకరాల పొలం ఏ బాదరాబందీలేని సాంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8464899057 [H-801550]

పద్మశాలి/విడో/60y/5'3"/ Fair/ రిటైర్డ్ Govt. ఎంప్లాయ్/ 60K pm/ సొంత ఇల్లు గల సాంప్రదాయమైన వధువుకి మధ్యతరగతి వరుడు కావలెను. Ph: 8074953735 [H-801550]

రెడ్డి/విడో/57y/5'5"/ V.Fair/ Govt. Teacher/ సొంత ఇల్లు & రెంట్స్/ 25 ఎకరాల మామిడితోట/ 3L pm/ ఏ బాదరబందీలేని వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 7287079096 [H-801550]

39yr/కుల పట్టింపు లేదు/Govt. ఎంప్లాయ్/3 లక్షలు (PM)/డైవర్సీ, వెల్ సెటిల్డ్, పిల్లలు లేని అందమైన వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా OK & ఇల్లరికం OK) సంప్ర : 9032445378 [H-804816]

రెడ్డి/విడో/58Y/Ongoleలో సొంత ప్లాట్లు/Hydలో సొంత బిజినెస్, రెంట్స్/మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్) 7799083500, 7386660643 [H-804816]

కుల పట్టింపులేదు/23y & 25y & 27y & 29y & 30y & 32y & 33y & 35y & 36y & 37y & 39y & 40y & 42y & 43y & 44y & 45y & 47y & 48y & 50y & 51y & 53y & 55y & 57y & 59y/"మా సేవా" (Since:1998): PH/WA: 9291503949 [HA-14078]

గౌడ/B.Tech/ Govt. Jr. అకౌంటెంట్ ఆఫీసర్/50,000/- pm/ 5'8" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు అందమైన వరుడు కావలెను. Ph: 7032068965 [HA-14078]

రెడ్డి, పోకనాటి, మోడికాళ్ళు పుట్టిన సం॥ 95, 96 UK నందు మంచి ఉద్యోగం చేస్తున్న వరుడు కావలెను. సెల్:9866099827 [C-2038]

★

రెడ్డి డాక్టర్/1990/ 5'-10"/ MD. (DVL)/డెర్మటాలజిస్ట్ / 15 Cr ప్రాపర్టీ/ పేరెంట్స్ Hydలో సెటిల్డ్ వధువుకు/ Hydలో వెల్ సెటిల్డ్ / 5'-11" పైన ఎత్తు గల రెడ్డి వరుడు కావలెను. సెల్: 9440461893. [K-1187393]

★★

OC కాపు, వయస్సు 41 సం॥లు ఎత్తు 5.4, సొంత ఇల్లు, ఆస్తి కలిగి ఇద్దరు పిల్లలు ఉన్న (పిల్లలు బాధ్యత అవిడదే) వధువుకి వరుడు కావలెను. జాబు ఉన్న వారు మాత్రమే డైరెక్ట్ ✆ : 91776 34842 [R-1151713]

వేదికలు



మాల, మాదిగ: స్పెషల్ IAS, IPS, IFS, IRS, గ్రూప్ –I, గ్రూప్ –II, PG, డాక్టర్స్, బ్యాంక్ P.O, Govt. ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 [HA-14078]

కేవలం యాదవ / కుర్మ వివాహ సంబంధాలకై గోకుల్ మ్యారేజెస్, పద్మజా యాదవ్. www.gokulmarriage.com, HYD: 9440831748, GUNT: 9440759945, VSP: 9441735157. [HA-13041]

Brahmin - Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14082]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14082]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14082]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14082]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14082]

ఓం నమః శివాయ! రెండు కుటుంబాలు కలిపే మంచి మధ్యవర్తి కావాలా! సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, NRI అన్ని ప్రాంతాలకు పర్సనల్ సర్వీసు. పూర్ణ మాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-2913]

శ్రీ సాయి పద్మశాలి ఇంటర్నేషనల్ మ్యారేజి బ్యూరో, కేవలం పద్మశాలీలు మాత్రమే సంప్రదించగలరు. చెరుకు ప్రసాద్ (పద్మశాలి) విజయవాడ ✆ 7095790754, 9392165685 [B-1239008]

★

14/04/2024 బ్రాహ్మణ వధూ-వరుల స్వయంవరం (Online) Free Registration Bhavani Matrimony, Hyd. Ph: 9704656103/ (9533608887 - Whats app No.) [HA-883]

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt., Doctors, MNC Matches, Late & 2nd Matchesకై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp) [HA-754]

అంతరాలు లేని సమాజం కావాలి

చందానగర్‌లో 'గ్రాండ్ మా హోం', 'హంగర్ ఫ్రీ వరల్డ్' ప్రారంభించిన మంత్రి సీతక్క

హఫీజ్‌పేట్ (హైదరాబాద్): అంతరాలు లేని సమాజం కావాలని, జీవితంలో స్థిరపడ్డాక కనిపెంచిన వారిని అనాథలను చేయడం సరికాదని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం చందానగర్‌లో మలబార్ చారిటబుల్ ట్రస్ట్, దయ రిహాబిలిటేషన్ ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో 'గ్రాండ్‌మా హోం', 'హంగర్ ఫ్రీ వరల్డ్'లను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి మంత్రి సీతక్క, మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహమ్మద్, వైస్ చైర్మన్ కె.పి.అబ్దుల్ సలాంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, కనిపెంచిన తల్లిదండ్రులను కొందరు పట్టించుకోవడం లేదని, పిల్లలకు ఆస్తులు పంచిఇచ్చిన తరువాత వారిని అనాథలుగా వదిలేస్తున్నారని, దీంతో వారి పరిస్థితి దయనీయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు పట్టించుకోకపోవడంతో పెద్దలు అనాథలుగా మారుతున్నారని, వారు వృద్ధాశ్రమాలను ఆశ్రయించడం విచారకరమని అన్నారు. దయలేని పిల్లల కారణంగా దిక్కుకోల్పోయిన పెద్దలకోసం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ వారి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 'గ్రాండ్‌మా హోం'ను నిర్మించడం సంతోషకరమని పేర్కొన్నారు. లాభాలు బేరీజు వేసుకోకుండా వచ్చే ఆదాయంలో 5 శాతం ట్రస్ట్‌కు కేటాయించి వివిధ రకాల సేవలు అందిస్తున్నారని మంత్రి ప్రశంసించారు. వృద్ధులకు ఆశ్రయం, ఆహారం, ఆరోగ్యం అందించడంతో పాటు పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించి ఆసరాగా నిలబడడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియా ఆపరేషన్ ఎండీ అషర్ ఓ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిషాద్ ఎ.కె., రిటైల్ హెడ్ సిరాజ్ పి.కె, దయ రిహాబిలిటేషన్ ట్రస్ట్ ప్రాజెక్టు హెడ్ ఐపీఆర్‌హెచ్ డాక్టర్ బాసిత్ వడక్కయిల్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



చందానగర్‌లో గ్రాండ్‌మా హోంను ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క, మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ తదితరులు

తెలంగాణలో మొదటి 'గ్రాండ్ మా హోం'..

మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రాండ్‌మా హోంతెలంగాణలోనే మొదటిదని మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహమ్మద్ తెలిపారు. 31 సంవత్సరాల నుంచి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నామని, 2006లో తెలంగాణలో 23,000 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, 1,18,000 మందికి పౌష్టికాహారం అందించామన్నారు. చందానగర్‌లోని గ్రాండ్‌మా హోంలో 135 పడకలు వృద్ధుల కోసం కేటాయించామని వెల్లడించారు.



సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మంత్రి కొండా సురేఖ, విప్ ఐలయ్య, ఆలయాధికారులు

యాదాద్రి బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆహ్వానం అందింది. దేవాదాయ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి ఆలయ ఈవో రామకృష్ణరావు శనివారం హైదరాబాద్‌లో సీఎంకు ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం శ్రీస్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేశారు.

సామాజిక ప్రగతిని మార్కెట్ శక్తులకు వదిలేశారు

- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి
- పౌర హక్కుల సంఘం 50 వసంతాల ముగింపు సభలు ప్రారంభం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: నేటి ప్రభుత్వాలు సామాజిక ప్రగతిని మార్కెట్ శక్తులకు వదిలి వేశాయని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, కానీ దీనికి భిన్నంగా దేశ సహజ సంపదను కార్పొరేట్ శక్తుల వశం చేస్తున్నారని.. దీనికి వ్యతిరేకంగా ప్రజలే పోరాటం చేయలని పిలుపునిచ్చారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పౌర హక్కుల సంఘం 50 వసంతాల ముగింపు సభలు ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరిగే ఈ సభల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వానికి భూములు ఆస్తి కాదని, వాటిని అమ్ముకునే హక్కు ప్రభుత్వానికి లేదని అన్నారు. ప్రభుత్వం ఆస్తులకు ట్రస్టీ మాత్రమేనని, ప్రజలే హక్కుదారులని తెలిపారు. నిజాం ప్రభువు పది లక్షల ఎకరాల భూమిని ప్రభుత్వానికి ఇచ్చారని.. ఇప్పుడు ఆ భూమి అంతా ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. 90% వికలాంగుడైన సాయిబాబా అనేక జబ్బులతో బాధపడుతున్నా బెయిల్ ఇవ్వడానికి కూడా కోర్టు లు నిరాకరించాయని, దీని వెనుక ప్రభుత్వం ఉందని అన్నారు. నేడు చట్టసభల కార్యక్రమాలు ప్రజ లు కోరుకుంటున్నట్లుగా జరగడం లేదన్నారు. పోలీసులు చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ రాజ్యం స్వభావమే అణచివేత, హింస అన్నారు. ఉపాచట్టాన్ని రద్దు చేయాలని కోరినప్పటికీ అది జరగకపోవడం విచాకరమన్నారు. కొత్త ప్రభుత్వంలో కూడా పోలీసుల తీరు ఒక్క శాతమైనా మారలేదన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పని చేయాలని కోరారు. మాజీ కేంద్ర సమాచార కమిషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ పాలకులు ప్రభుత్వ ఆస్తులను అమ్ముకుంటున్నారని, అది సరైంది కాదని అన్నారు. రియల్ ఎస్టేట్‌కు భూములను అమ్ముకునే హక్కు ఎక్కడ ఉందని ప్రశ్నించారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కాత్యాయని, సామాజికవేత్త హర్షమందర్, సీనియర్ జర్నలిస్టులు అర్ఫాఖానూం షేర్వానీ, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



పౌర హక్కుల సంఘం సభలో మాట్లాడుతున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి చిత్రంలో హరగోపాల్

ఎన్సీఎస్టీ సభ్యుడిగా జాటోతు హుస్సేన్ నాయక్

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా వడ్డేపల్లి రామచందర్
- ఉత్తర్వులు విడుదల చేసిన కేంద్రం

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణకు చెందిన జాటోతు హుస్సేన్ నాయక్‌ను జాతీయ ఎస్టీ కమిషన్ (ఎన్సీఎస్టీ) సభ్యుడిగా, వడ్డేపల్లి రామచందర్‌ను జాతీయ ఎస్సీ కమిషన్ (ఎన్సీఎస్సీ) సభ్యుడిగా కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కేంద్ర గిరిజన, సామాజిక న్యాయశాఖలు శనివారం ఉత్తర్వులు విడుదల చేశాయి. ఇందులో వడ్డేపల్లి రామచందర్ పెద్దపల్లి జిల్లాలోని రామగుండం మండలానికి చెందగా...జాటోతు హుస్సేన్ నాయక్ మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన వారు.

హుస్సేన్ నాయక్ నియామకంపై హర్షం

సాక్షి, హైదరాబాద్: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ నాయక్‌ను నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు ఇవ్వడంపై బీజేపీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు శనివారం ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఇన్‌చార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్ శనివారం ప్రకటనలో ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రాంతం నుంచి ఎస్టీ కమిషన్ సభ్యుడిని నియమించడం వల్ల ఆ ప్రాంత గిరిజనుల హక్కులను కాపాడటానికి మరింత అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

జీజేఆర్ క్రికెట్ టోర్నీ విజేత 'హైకోర్టు' జట్టు



హైకోర్టు జట్టుకు కప్ అందజేస్తున్న జస్టిస్ సూరేపల్లి నందా

సాక్షి,హైదరాబాద్: హైదరాబాద్ మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు న్యాయవాదుల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జీజేఆర్ టోర్నమెంట్ పోటీల్లో హైకోర్టు న్యాయవాదుల జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ విజేతగా నిలిచిన జట్టుకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా శనివారం కప్‌ను అందజేశారు. బోడుప్పల్‌లోని సాగర్ క్రికెట్ గ్రౌండ్, ఆరంఘర్‌లోని విజయానంద్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన పోటీల్లో నగరంలోని 13 కోర్టుల న్యాయవాదులు పాల్గొన్నారు. సెమీ ఫైనల్‌లో సిటీ సివిల్ కోర్టు న్యాయవాదుల జట్టు (78)పై హైకోర్టు టీమ్(79) విజయం సాధించింది. అనంతరం జరిగిన ఫైనల్‌లో హైకోర్టు జట్టు... హైదరాబాద్ మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు టీమ్‌పై గెలుపొందింది. మ్యాన్ ఆఫ్‌ది ఫైనల్‌లో బెస్ట్ బ్యాట్స్‌మన్‌గా వి.మనోహర్, బెస్ట్ బౌలర్‌గా సాయిచందర్ నిలిచారు. ఈ కప్ అందజేత కార్యక్రమంలో బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కె.సునీల్‌గౌడ్, కౌన్సిల్ సభ్యుడు జితేందర్‌రెడ్డి, కటకం శారద, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆదివాసీ జాతీయ కార్యవర్గంలో బెల్లయ్య నాయక్

- బెల్లయ్య నాయక్, పొదెం వీరయ్య, నరేశ్ యాదవ్‌కు అవకాశం
- జాతీయ కిసాన్ కాంగ్రెస్‌లో కోదండరెడ్డి
- ఉత్తర్వులు వెలువరించిన పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్



బెల్లయ్య నాయక్



పొదెం వీరయ్య

సాక్షి, న్యూఢిల్లీ: కాంగ్రెస్ ఆదివాసీ జాతీయ కార్యవర్గంలో తెలంగాణ నుంచి ముగ్గురికి అవకాశం లభించింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శనివారం మొత్తం 30 మంది సభ్యులతో జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించారు. ఇందులో తెలంగాణ నుంచి బెల్లయ్య నాయక్ తెజావత్, పొదెం వీరయ్య, నరేశ్ యాదవ్‌కుఅవకాశం కల్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నేత కోదండరెడ్డికి జాతీయ కిసాన్ కాంగ్రెస్‌లో మరోసారి అధిష్టానం చోటు కల్పించింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు.

పేద పద్మశ్రీలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలి

- ముఖ్యమంత్రి రేవంత్‌కు దాసు సురేశ్ విజ్ఞప్తి



సాక్షి , హైదరాబాద్: పేదవర్గాల నుంచి వికసించిన పద్మశ్రీ గ్రహీతలను తెలంగాణ ప్రభుత్వం రూ.50 వేల పింఛను, రాష్ట్ర మంతా ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యంతో పాటు రూ.10 లక్షల విలువైన హెల్త్ కార్డులను ఇచ్చి అండగా నిలవాలని సీఎం రేవంత్ రెడ్డిని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ నుంచి ఎంపికైన పద్మశ్రీలకు రూ.25 లక్షల నగదు పారితోషికం, రూ.25 వేల పెన్షన్ ఏర్పాటు చేయడం పట్ల శనివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పద్మశ్రీగా ఎన్నికైన వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఉచిత ఫస్ట్ క్లాస్ రైలు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్న విష యాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి సత్వరమే సానుకూలంగా స్పందించి పద్మశ్రీలకు అండగా నిలవాలని కోరారు.

ఎన్ఎంసీ నిబంధనలపై దేశవ్యాప్త ఉద్యమం

- ప్రభుత్వ వైద్య కళాశాలల జాతీయ అనుసంధానకర్త కిరణ్‌మాదల

సాక్షి, హైదరాబాద్: జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) తరచూ నియమాలు మార్చడం వల్ల వైద్య కళాశాలల మనుగడ కష్టంగా మారిందని, అందరితో చర్చించి మాత్రమే నియమాలు మార్చాలని ప్రభుత్వ వైద్య కళాశాలల జాతీయ అనుసంధానకర్త డాక్టర్ కిరణ్‌మాదల డిమాండ్ చేశారు. లేకుంటే దేశవ్యాప్త ఉద్యమం చేస్తామని ఆయన శనివారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఎన్ఎంసీ తీసుకువచ్చిన ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ విధానం ప్రభావం చూపడంలేదన్నారు. సగానికిపైగా మెడికల్ కాలేజీల్లో 50 శాతానికి మించి వైద్యులు లేరన్నారు. 2014 తర్వాత మెడికల్ కాలేజీల ఏర్పాటు ఆరు రెట్లు పెరిగిందని, ఈ వేగానికి తగ్గట్లు ఎన్ఎంసీ నిబంధనలు లేవని విమర్శించారు. వైద్య వ్యవస్థనే ఇబ్బందులకు గురిచేసే సంస్కరణలు ఉండరాదని తాము ఎన్ఎంసీకి వినతిపత్రం ఇచ్చామని, ఒకవేళ సానుకూల స్పందన రాకపోతే దేశవ్యాప్త ఉద్యమం చేయడానికి వెనుకాడమన్నారు.

12న మరో రెండు వందే భారత్ రైళ్లు ప్రారంభం

వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధానమంత్రి మోదీ



తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర): ఈనెల 12 నుంచి విశాఖపట్నానికి మరో రెండు వందేభారత్ రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. సికింద్రాబాద్–విశాఖపట్నం– సికింద్రాబాద్, పూరీ–విశాఖపట్నం–పూరీ మధ్య ఇవి రాకపోకలు సాగిస్తాయి. వీటిని ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభిస్తున్నారు. ప్రస్తుతం విశాఖపట్నం–సికింద్రాబాద్–విశాఖపట్నం మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. విశాఖలో ఉదయం బయల్దేరి, మధ్యాహ్నం సికింద్రాబాద్ చేరుకుని, అక్కడ నుంచి మధ్యాహ్నం బయల్దేరి రాత్రికి విశాఖపట్నం చేరుకుంటుంది. దాదాపుగా ఇదే సమయాల్లో సికింద్రాబాద్ నుంచి మరో వందేభారత్ రైలు విశాఖకు బయల్దేరనుంది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను వాల్తేర్ డివిజన్ అధికారులు ప్రకటించారు. ఈ రైళ్లతో పాటు కొత్తవలస–కోరాపుట్, కోరాపుట్–రాయగడ సెక్షన్‌లలో డబ్లింగ్ పనులకు, విజయనగరం–టిట్లాఘడ్ పూర్తయిన మూడోలైన్‌కు, గూడ్స్ షెడ్, వన్ స్టేషన్ వన్ ప్రాడక్ట్ స్టాల్స్ వంటివి కూడా మోదీ ప్రారంభించనున్నట్లు వాల్తేర్ డివిజన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె. త్రిపాఠి ఓ ప్రకటనలో తెలిపారు.

1) **పూరీ–విశాఖపట్నం(20841)** వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పూరీలో రోజూ(శనివారం తప్ప) ఉదయం 5.15 గంటలకు బయల్దేరి, అదేరోజు ఉదయం 11.30 గంటకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం–పూరీ (20842) విశాఖపట్నంలో రోజూ (శనివారం మినహా) మధ్యాహ్నం 3.40 గంటలకు బయల్దేరి రాత్రి 9.55 గంటలకు పూరీ చేరుకుంటుంది. ఈ ఎక్స్‌ప్రెస్‌లు ఖుర్దారోడ్, బ్రహ్మపూర్, పలాస, శ్రీకాకుళం రోడ్, విజయనగరం స్టేషన్‌లలో ఆగుతాయి.

2) **సికింద్రాబాద్–విశాఖపట్నం(20707)** వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రోజూ(గురువారం మినహా) సికింద్రాబాద్‌లో ఉదయం 5.05 గంటలకు బయల్దేరి అదేరోజు మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం–సికింద్రాబాద్(20708) విశాఖపట్నంలో రోజూ(గురువారం తప్ప) మధ్యాహ్నం 2.35 గంటలకు బయల్దేరి అదేరోజు రాత్రి 11.20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ వందేభారత్ రైళ్లు రెండువైపులా వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్‌లలో ఆగుతాయి.

20 నుంచి శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

24వ తేదీ వరకు నిర్వహణ
ఆయా రోజుల్లో ఆర్జిత సేవలు రద్దు

తిరుమల: తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకు జరుగనున్నాయి. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవార్లు విహరిస్తూ భక్తులను కనువిందు చేయనున్నారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు శ్రీ సీతా లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు దర్శనమిస్తారు. 21న రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామి తెప్పలపై 3 సార్లు విహరిస్తారు. 22న శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామి వారు 3సార్లు పుష్కరిణిని చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. ఇదేవిధంగా శ్రీమలయప్ప స్వామి వారు 23న ఐదు సార్లు, చివరి రోజు మార్చి 24వ తేదీ ఏడు సార్లు తెప్పపై పుష్క రిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు. కాగా, తెప్పోత్సవాల కారణంగా ఈ నెల 20, 21 తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, ఈ నెల 22, 23, 24 తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

అక్రమాల టై'టానిక్'

- మద్యం ఎలైట్‌గా అమ్ముతామంటూ రంగంలోకి
- తొలుత విదేశీ మద్యం విక్రయం పేరుతో ప్రవేశం
- ఆ తర్వాత ఇండియన్ ప్రీమియం లిక్కర్‌కు అనుమతి
- ఆనక ఏ4 షాపుల్లోనూ భాగస్వామ్యం
- అడిగిందే తడవుగా అన్ని అనుమతులూ ఇచ్చిన ఎక్సైజ్ శాఖ
- రాష్ట్ర వ్యాప్తంగా ఎలైట్ స్టోర్స్‌కు ప్రతిపాదనలు
- న్యాయపరమైన అడ్డంకుల భయంతో వెనుకడుగు
- తనిఖీలు లేకుండా అడ్డగోలుగా షాపుల నిర్వహణ
- సహకరించిన అధికారులకు కీలక పోస్టింగులు
- లిక్కర్ దందాకు గ్రేట్ ప్లాన్



సాక్షి, హైదరాబాద్: ఎలైట్ పేరుతో మద్యం వ్యాపారంలోకి ప్రవేశించిన టానిక్ గ్రూపు ఏకంగా రాష్ట్రంలోని లిక్కర్ దందాను కబ్జా చేసేందుకు శతవిధాలా ప్రయత్నించింది. రెండు షాపులు పెడతామని, విదేశీ మద్యాన్ని మాత్రమే అమ్ముతామని నమ్మబలికి ఎంట్రీ ఇచ్చిన ఆ సంస్థ ఆ తర్వాత ఇష్టారాజ్యంగా చెలరేగిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలనే ప్రణాళికల్లో భాగంగా ఏకంగా గొలుసు వ్యాపారానికి (చైన్ బిజినెస్) సిద్ధమైంది. నాటి ప్రభుత్వంలోని ఒకరిద్దరు కీలక వ్యక్తుల (ఒక మాజీ ప్రజాప్రతినిధి, ఒక మాజీ ఉన్నతాధికారి) సాన్నిహిత్యం, సంపూర్ణ సహకారంతో నిబంధనలను తన కనుసన్నల్లో రూపొందించుకుని, తనకు మాత్రమే సాధ్యమయ్యేలా రూల్స్ పెట్టి ఇంకెవరూ ఎలైట్ వ్యాపారంలోకి అడుగుపెట్టేందుకు వీలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్న టానిక్ సంస్థ గత ఆరేళ్లుగా అనేక అక్రమాలకు పాల్పడిందని తెలుస్తోంది.

ఖాళీగా ఉన్నాయంటూ 'టెండర్'

ఎక్సైజ్ వర్గాల్లో జరుగుతున్న చర్చ ప్రకారం.... రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీలో భాగంగా 2016–18 సంవత్సరాల్లో లాటరీ పద్ధతిన 2,216 ఏ4 షాపులకు లైసెన్సులిచ్చే ప్రక్రియను తనకు అనుకూలంగా మార్చుకుంటూ టానిక్ గ్రూపు రంగంలోకి దిగింది. అప్పట్లో జీహెచ్ఎంసీ పరిధిలోని 70 వరకు షాపులను తీసుకునేందుకు ఎవరూ ముందుకు రాకపోవడాన్ని ఆసరాగా చేసుకుని నాటి ప్రభుత్వ పెద్దలను ఆశ్రయించింది. అప్పట్లో ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఓ ఎంపీ అండ తీసుకుని ప్రభుత్వానికి ఆదాయం తీసుకొస్తామంటూ లిక్కర్ మార్కెట్‌లోకి ప్రవేశించింది. ఎలైట్ స్టోర్ పేరుతో కేవలం విదేశీ మద్యాన్ని మాత్రమే అమ్ముకునేందుకు వీలుగా తమకు మాత్రమే సాధ్యమయ్యేలా నిబంధనలను రూపొందించేలా మరీ అడుగుపెట్టింది. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఉన్నతాధికారే ఎక్సైజ్ శాఖ అధిపతిగా ఉండడం, టీఎస్‌బీసీఎల్‌కూ ఆయనే బాస్ కావడంతో ఆయన్ని మచ్చిక చేసుకుని ఎలైట్ స్టోర్ ఏర్పాటు కోసం ప్రత్యేక జీవోను వచ్చేలా చేసింది. కనీసం ఎక్సైజ్ శాఖకు సమాచారం లేకుండానే ఆ జీవో ముసాయిదాను బయట తయారుచేయించి ఆ ముసాయిదాతోనే ఫైల్ నడిపించిందని ఎక్సైజ్ అధికారులు చెపుతున్నారంటే టానిక్ సంస్థ ముందస్తు వ్యూహం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఎలైట్ షాపు ఏర్పాటు చేసేందుకు గాను ప్లింత్ ఏరియా 10వేల చదరపు అడుగులు ఉండాలనీ, సదరు షాపును సూపర్‌మార్కెట్లు, మాల్స్‌లో ఏర్పాటు చేయాలంటే ఆయా మాల్స్ మొత్తం వైశాల్యం 25వేల చదరపు అడుగులు ఉండాలని, కనీసం 100 ఇంపోర్టెడ్ బాటిళ్లు ఎప్పుడూ డిస్‌ప్లే ఉండాలని... ఇలా తమకు మాత్రమే సాధ్యమయ్యే నిబంధనలను జీవోలో పెట్టించి ఇంకెవరూ ఈ ఎలైట్ షాపుల ఏర్పాటుకు ముందుకు వచ్చే వీలులేకుండా చూసుకుంది. 2016, అక్టోబర్ 26న వచ్చిన జీవోనెం:271 ప్రకారం నోటిఫికేషన్ విడుదల చేయడం, వారం రోజుల్లో అనిత్‌రాజ్ లక్ష్మారెడ్డి పేరిట లైసెన్సు ఇవ్వడం కూడా పూర్తయిపోయాయి.

చైన్ బిజినెస్ స్థాయికి ప్రణాళిక..

ముందుగా రెండు షాపులు ఏర్పాటు చేస్తామని దరఖాస్తు చేసుకున్న టానిక్ సంస్థ తొలుత ఒక్క దుకాణాన్ని మాత్రమే తెరిచింది. కొన్నిరోజుల పాటు విదేశీ మద్యాన్ని మాత్రమే అమ్మిన తర్వాత ఇండియన్ ప్రీమియం లిక్కర్ కూడా అమ్ముతామంటూ ఎక్సైజ్ శాఖకు దరఖాస్తు చేసుకుంది. టానిక్ అడిగిందే తడవుగా ఎక్సైజ్ శాఖ అనుమతి కూడా ఇచ్చేసింది. దీంతో ఈ ఒక్క షాపు ద్వారానే ఊహించిన దాని కంటే ఎక్కువ ఆదాయం వస్తుండడం, ఎప్పుడో వస్తుందని ఊహించిన ఆదాయం తొలి ఏడాది నుంచే రావడంతో గొలుసు వ్యాపారం చేయాలనే ఆలోచన టానిక్ యాజమాన్యానికి తట్టింది. పుల్లారెడ్డి స్వీట్లు, ప్యారడైజ్ బిర్యానీ పాయింట్లు, నారాయణ, చైతన్య కళాశాలల తరహాలో రాష్ట్ర వ్యాప్తంగా ఎలైట్ దుకాణాలు తెరుస్తామని ప్రతిపాదించింది. కానీ అప్పటికే ఏ4 షాపుల టెండర్లు పూర్తి కావడంతో సదరు షాపుల లైసెన్సీల నుంచి ప్రతికూలత వస్తుందని, న్యాయపరంగా అడ్డంకులు వస్తాయని ఎక్సైజ్ అధికారులు అభ్యంతరం చెప్పడంతో వెనక్కు తగ్గింది.

క్యూ/టానిక్‌గా పేర్లుగా మార్చి

రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలన్న ప్రణాళిక దెబ్బతినడంతో వైన్స్‌షాపుల వైపు టానిక్ దృష్టి మళ్లింది. ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే లాటరీ పద్ధతిలో పాల్గొనేందుకు ప్రయత్నించింది. అడపాదడపా షాపులు వచ్చినా టెండర్ ఫీజు భారీగా కట్టాల్సి వస్తుండడంతో లైసెన్స్ పొందిన ఏ4 షాపులను మచ్చిక చేసుకునే పనిలో పడింది. శంషాబాద్, సరూర్‌నగర్, మేడ్చల్, మల్కాజ్‌గిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయాల పరిధిలోనికి వచ్చే దాదాపు 10 షాపుల్లో భాగస్వామ్యం తీసుకుంది. తమ వాటా ఉన్న వైన్‌షాపులకు క్యూ/టానిక్‌గా పేర్లు మార్చుకుంది. అచ్చం మాతృ టానిక్ షాపు లాగానే ఎలైట్‌గా వీటిని తయారు చేసి విదేశీ మద్యంతో పాటు ఇండియన్ ప్రీమియం లిక్కర్‌ను మాత్రమే విక్రయించేది. చీప్ లిక్కర్‌తో పాటు తక్కువ ధర ఉండే బ్రాండ్లు అమ్మేందుకు వైన్స్‌లకు అనుమతి ఉన్నప్పటికీ ఈ టానిక్ చైన్‌షాపుల్లో మాత్రం లభించేవి కావు. ఇలా భాగస్వామ్యం తీసుకునే ప్రక్రియలో, తనిఖీల విషయంలో తమకు సహకరించిన ఆరుగురు అధికారులకు అప్పటి ప్రభుత్వ పెద్దల సహకారంతో మంచి పోస్టింగులే కాదు... ఆమ్యామ్యాలను కూడా సమర్పించుకున్నట్టు తెలిసింది. ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తోన్న ఒకరి బంధువులు కూడా ఈ టానిక్ చైన్‌షాపుల్లో భాగస్వామిగా ఉన్నారని సమాచారం.

ఏకంగా ఐదేళ్లకు లైసెన్సు... ఆ తర్వాత రెన్యువల్

సాధారణంగా తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పాలసీ ప్రకారం ఏ4 షాపులు (వైన్స్), వాకిన్ స్టోర్‌లకు రెండేళ్ల కాలపరిమితితో కూడిన లైసెన్సులిస్తారు. బార్లకు కూడా రెండేళ్లకే లైసెన్స్ ఇచ్చినా గడువు ముగిసిన తర్వాత వాటిని రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. కానీ, టానిక్ ఎలైట్ వాకిన్ స్టోర్‌కు ఏకంగా ఐదేళ్ల లైసెన్సు మంజూరు చేశారు. ఈ మేరకు జీవోలో ప్రత్యేకంగా పేర్కొన్నారు. అలా ఐదేళ్ల పాటు లైసెన్సు ఇవ్వడమే కాదు మళ్లీ ఆ లైసెన్సును రెన్యువల్ చేసుకునే సదుపాయం కల్పించారు. ఇదే కాదు... రాష్ట్రంలోని అన్ని వైన్స్‌షాపులకు ఉన్న టర్నోవర్ ట్యాక్స్ (టీవోటీ)లోనూ ఈ ఎలైట్ షాపునకు మినహాయింపులిచ్చారు. మూడేళ్ల పాటు ఎంత వ్యాపారం చేసినా టీవోటీ వసూలు చేయవద్దన్న వెసులుబాటు కల్పించారు. ఈ నిబంధనతోనే రూ.వందల కోట్ల వ్యాపారాన్ని యథేచ్ఛగా టానిక్ చేసుకున్నా ఒక్క రూపాయి కూడా ఎక్సైజ్ శాఖకు అదనపు పన్ను చెల్లించే పని లేకుండా పోయింది. ఇప్పుడు ఈ పన్నుల కోసమే జీఎస్టీ అధికారులు రంగంలోకి దిగారు. అనివార్యంగా ఎక్సైజ్ శాఖ కూడా నోటీసులు జారీ చేస్తూ గత తప్పిదాలను సవరించుకునే పనిలో పడింది.

ఏటా కొలువుల పండుగ!

- రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీల భర్తీకి జాబ్ కేలండర్
- ఏటా జనవరి 1న ప్రకటించేలా రూపకల్పన
- నమూనా జాబ్ కేలండర్‌ను రూపొందిస్తున్న టీఎస్‌పీఎస్సీ
- డ్రాఫ్ట్ కేలండర్‌ను ప్రభుత్వానికి సమర్పించాలని యోచన
- ప్రభుత్వం ఆమోదిస్తే ఆ దిశగా కేలండర్ విడుదలకు సిద్ధం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీల భర్తీకి నిర్దిష్ట జాబ్ కేలండర్ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) సన్నద్ధమవుతోంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన తేదీల్లో నోటిఫికేషన్లు జారీ చేసి, ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ప్రభుత్వం జాబ్ కేలండర్ జారీపైన దృష్టి పెట్టింది. నిర్దిష్ట సమయంలో ఉద్యోగాల భర్తీకి ప్రకటనలు జారీ చేస్తే.. ఉద్యోగార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో టీఎస్‌పీఎస్సీ నమూనా జాబ్ కేలండర్ తయారీకి కసరత్తు చేపట్టింది. రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో ఏయే కేటగిరీల్లో ఉద్యోగ ఖాళీలు ఏర్పడతాయి? వాటి భర్తీకి ఏ సమయంలో ప్రకటనలు ఇవ్వొచ్చు? అర్హత పరీక్షల నిర్వహణ.. తదితర పూర్తి స్థాయి సమాచారంతో జాబ్ కేలండర్‌ను రూపొందించాలని టీఎస్‌పీఎస్సీ భావిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ శాఖలనుంచి సమాచారాన్ని సేకరించిన టీఎస్‌పీఎస్సీ, డ్రాఫ్ట్ జాబ్ కేలండర్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించి ఆమోదం పొందడానికి కసరత్తు వేగవంతం చేసింది.

జనవరి ఒకటో తేదీన..

ప్రస్తుతం రాష్ట్రంలో నాలుగు నియామక సంస్థలున్నాయి. టీఎస్‌పీఎస్సీతో పాటు తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు (టీఆర్ఈఐఆర్‌బీ), తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్ఎల్‌పీఆర్‌బీ), తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్ఎంఎస్ఆర్‌బీ)ల ద్వారా ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ నియామకాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో అన్ని నియామక సంస్థలకు సంబంధించి ఉమ్మడిగా ఉద్యోగ నియామకాలకు జాబ్ కేలండర్‌ను ఖరారు చేస్తే.. ఏయే సమయాల్లో ఎలాంటి ఉద్యోగాలకు ప్రకటనలు జారీ చేయవచ్చు, నియామకాల ప్రక్రియ ఏవిధంగా చేపట్టవచ్చు.. అనే అంశాలపై మరింత స్పష్టత ఉంటుంది. రాష్ట్రస్థాయి ఉద్యోగ నోటిఫికేషన్ కేలండర్‌లో సమయపాలన, సర్వీస్ నిబంధనల నవీకరణ, ఖాళీల గుర్తింపు, వాటి భర్తీకి ప్రభుత్వ ఆమోదం పొందడం వంటి వాటితో ప్రభుత్వ శాఖల నిర్దిష్ట పాత్రపై కూడా స్పష్టత వస్తుంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీలకు సంబంధించి యూపీఎస్సీ జాబ్ కేలండర్‌ను ప్రకటిస్తోంది. ఏటా విడుదల చేస్తున్న జాబ్ కేలండర్‌కు అనుగుణంగా సివిల్ సర్వీసులతో పాటు కీలక ఉద్యోగాలను ఆ సంస్థ భర్తీ చేస్తోంది. దీంతో యూపీఎస్సీ తరహాలోనే టీఎస్‌పీఎస్సీ కూడా జాబ్ కేలండర్ తయారీకి చర్యలు వేగవంతం చేసింది. దీనికి సంబంధించిన నమూనాను టీఎస్‌పీఎస్సీ అతి త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనుంది. ఇలా ఖరారు చేసిన జాబ్ కేలండర్‌ను ఏటా జనవరి 1వ తేదీన ప్రకటిస్తే ఆ ఏడాదిలో చేపట్టే నియామకాలపై ఉద్యోగార్థులకు అవగాహన ఏర్పడుతుందని భావిస్తున్నారు.

సన్నద్ధత సులభంగా..

ప్రభుత్వం జాబ్ కేలండర్‌ను ప్రకటిస్తే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఏ నెలలో ఏయే ఉద్యోగాలు భర్తీ చేస్తారు.. వాటికి ఏవిధంగా సన్నద్ధం కావొచ్చనే వివరాలతో ప్రణాళికను తయారు చేసుకుని కెరీర్‌ను తీర్చిదిద్దుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఆధ్యాత్మిక సమ్మేళనం

- ఈ నెల 14 నుంచి 17 వరకు నిర్వహణ.. రాష్ట్రపతి చేతులమీదుగా ప్రారంభం
- ప్రపంచవ్యాప్తంగా 300 ఆధ్యాత్మిక సంస్థలు, వివిధ మత పెద్దల హాజరు
- వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, చినజీయర్ స్వామి



ఆధ్యాత్మిక సమ్మేళనం వివరాలను వెల్లడిస్తున్న చినజీయర్ స్వామి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అంతర్జాతీయ ఆధ్యాత్మిక సమ్మేళనానికి వేదిక కానుంది. ఈ నెల 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకు హైదరాబాద్‌లోని అతిపెద్ద ధ్యాన కేంద్రం కన్హా శాంతి వనంలో విశ్వ సమ్మేళనం జరగనుంది. ఈ కార్యక్రమం ప్రపంచంలోని అన్ని విశ్వాసాలు, అన్ని మతాలకు చెందిన ఆధ్యాత్మిక పెద్దలను ఒకచోటికి తీసుకురానుంది. ఈ విశ్వ ఆధ్యాత్మిక సమ్మేళనాన్ని (గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవ్–2024) భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రారంభిస్తారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కఢ్ కూడా హాజరవనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 300 ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు, మత పెద్దలు ఇందులో పాల్గొననున్నారు. శనివారం ఈ సమ్మేళనానికి సంబంధించిన విశేషాలను కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, చినజీయర్ స్వామి, బోధమయానంద తదితరులు మీడియాకు వెల్లడించారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, హార్ట్‌ఫుల్‌నెస్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు ఈ సమ్మేళనం జరుగుతుందని వారు ప్రకటించారు. 'అంతర్గత శాంతి నుంచి ప్రపంచ శాంతికి'అనే థీమ్‌తో దీనిని నిర్వహిస్తున్నట్టు వివరించారు. భారతదేశ సంస్కృతి, ఆధ్యాత్మికత ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కిషన్ రెడ్డి అన్నారు. మనం ఆధ్యాత్మిక జ్ఞానంతో ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నామన్నారు. యోగా, ధ్యానంతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. దేశంలో ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతోందన్నారు. ప్రపంచ శాంతి కోసం అన్ని మతాల సారాంశాన్ని ఏకతాటిపైకి తీసుకు రావడానికి ఆధ్యాత్మిక గురు వులు కృషిచేస్తున్నార న్నారు. ఈ సమ్మేళనంలో దాదాపు లక్ష మంది పాల్గొనే అవకాశం ఉందన్నారు. సచిన్ టెండూల్కర్, సుధామూర్తి, శేఖర్ కపూర్, పుల్లెల గోపీచంద్, రామ్‌చరణ్ వంటి ప్రముఖులు ఇందులో పాల్గొంటారని తెలిపారు. శంకర్ మహదేవన్ సంగీత విభావరి జరుగుతుందన్నారు.

ప్రజలను ఏకం చేయడమే మతం ఉద్దేశం

చినజీయర్ స్వామి మాట్లాడుతూ, ప్రతి మతం ఉద్దేశం ప్రజలను ఏకం చేయడమేనన్నారు. అయితే ప్రతి మతం వారి సొంత ప్రత్యేకతలను కలిగి ఉంటుందన్నారు. శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు దాజీ మాట్లాడుతూ, ఉగ్రవాదులు ఐక్యంగా ఉంటున్నారనీ, వారు విధ్వంసక శక్తుల గురించి ఆలోచిస్తారని అన్నారు. అదే ఆధ్యాత్మిక, మతపరమైన పెద్దలు మాత్రం కలసి ముందుకు రావడంలేదన్నారు. ఈ విషయంపై చర్చించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. శ్రీరామకృష్ణ మఠం తరపున స్వామి బోధమయానంద మాట్లాడుతూ, మనం సత్య మార్గంలో కలసి పని చేయాలని సూచించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్, మాతా అమృతానందమయి మఠం, హైదరాబాద్ ఆర్చ్ బిషప్, బ్రహ్మ కుమా రీలు, పతంజలి యోగపీఠం, ఈషా ఫౌండేషన్, మహర్షి ఫౌండేషన్ , ఇంటర్నేషనల్ బౌద్ధ సమాఖ్య, శిరోమణి గురుద్వార ప్రబంధక్ కమిటీ, హైదరా బాద్ ఆర్చ్ డియోసెస్ వంటి సంస్థలు ఆధ్యాత్మిక మహోత్సవంలో పాల్గొననున్నాయి.



మల్లన్న ఆలయంలో పెద్దపట్నం..

భారీగా తరలి వచ్చిన భక్తులు

కొమురవెల్లి(సిద్దిపేట): సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి వారికి పెద్దపట్నం (కల్యాణం) వేశారు. శుక్రవారం అర్ధరాత్రి 12.30 గంటలకు మొదలై శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల వరకు కొనసాగింది. స్వామి వారి పెద్దపట్నం చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక మహారాష్ట్ర, కర్ణాటక నుంచి భక్తులు భారీగా హాజరయ్యారు. ఆలయ ఒగ్గు పూజారులు పంచె వన్నె రంగులతో 41 వరుసల పట్నం వేసి స్వామి వారికి యాదవ సాంప్రదాయ కల్యాణం జరిపించారు. గర్భాలయం నుంచి వీరశైవ అర్చకులు ఉత్సవ విగ్రహాలను తీసుకువచ్చి పెద్దపట్నం చుట్టూ ప్రదక్షిణలు చేసి పట్నం తొక్కడం ప్రారంభించారు. అనంతరం భక్తులు మల్లన్నను స్మరిస్తూ పట్నాన్ని విడతల వారీగా దాటారు.

ఫుల్లుగా తాగాడు...

సొంత కారునే తగలబెట్టాడు



కాలిపోతున్న కారును వీడియో తీస్తున్న కుమార్

షాద్‌నగర్ రూరల్: తాగిన మైకంలో తన కారునే తగులబెట్టుకున్నాడు ఓ యువకుడు.. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ శివారులో జరిగింది. పట్టణ సీఐ ప్రతాప్‌లింగం కథనం ప్రకారం.. నారాయణపేట జిల్లా మరికల్‌కు చెందిన కుమార్ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో నివాసం ఉంటున్నాడు. కొన్ని నెలల క్రితం ఫైనాన్స్‌లో కారు కొన్నాడు. కొంతకాలం కిస్తులు కట్టిన కుమార్ ఈ నెల వాయిదా చెల్లించలేదు. రెండు రోజులుగా ఇంటికి కూడా వెళ్లడం లేదు. దీంతో కుటుంబ సభ్యులు కుమార్‌కు ఫోన్‌చేసి అనవసరంగా బయట తిరగకుండా పని చేసుకోవాలని సూచించారు. దీంతోపాటు కారు కిస్తు కట్టాలని ఫైనాన్స్‌వాళ్లు ఫోన్ చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో కుమార్ శనివారం హైదరాబాద్ నుంచి మరికల్ బయలుదేరాడు. మార్గమధ్యలో మద్యం తాగి పట్టణ సమీపంలోని అనూస్ జంక్షన్‌వద్ద ఉన్న వెంచర్‌లోకి కారును తిప్పాడు. కారులో నుంచి డీజిల్‌తీసి కారుపై పోసి నిప్పంటించాడు. కాలిపోతున్న కారును ఫొటోలు, వీడియోలు తీస్తుండగా రహదారిపై వెళ్తున్న కొందరు వెంచర్‌లోకి వచ్చి ఆరా తీశారు. తాగిన మత్తులో ఉన్న కుమార్ కారు తనదేనని, తానే నిప్పంటించానని చెప్పాడు. పోలీసులు అక్కడికి చేరుకొని ఫైరింజన్ సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. కుమార్‌ను అదుపులోకి తీసుకొన్నారు.



గోదావరి ఎడారైంది..

ఎల్లంపల్లి ప్రాజెక్టులో భారీగా తగ్గిపోతున్న నీటిమట్టం..

రామగుండం: పెద్దపల్లి జిల్లాలో గోదావరి నది ఎడారిని తలపిస్తోంది. ఓ వైపు జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవుతున్నాయి. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతలు నిలిచిపోయాయి. ఎగువ నుంచి ఇన్‌ఫ్లో రాకపోవడంతోపాటు ఎన్టీపీసీ, హైదరాబాద్ నగరానికి నీటి సరఫరా కొనసాగుతోంది. ఫలితంగా పెద్దపల్లి జిల్లా రామగుండం మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటిమట్టం భారీగా పడిపోతోంది. ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా, శనివారం నాటికి 9.90 టీఎంసీలు ఉన్నాయి. ప్రాజెక్టు నుంచి గూడెం ఎత్తిపోతల ద్వారా 145 క్యూసెక్కులు, హైదరాబాద్ మెట్రోకు 330 క్యూసెక్కులు, ఎన్టీపీసీకి 121 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు. ఫలితంగా ప్రాజెక్టులో నీటిమట్టం పడిపోతుండగా, దిగువన చుక్కనీరు లేక గోదావరి నది ఎడారిని తలపిస్తోంది.

ఐ ఫోన్ 11 ప్రో మ్యాక్స్ రూ.8 వేలే!

- తక్కువ ధరకే బ్రాండెడ్ మొబైల్ ఫోన్‌లంటూ సైబర్ నేరగాళ్ల మోసం
- ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్‌లలో ఫేక్ యాడ్స్ పెడుతున్న మోసగాళ్లు
- అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దని హెచ్చరిస్తున్న సైబర్ నిపుణులు



సాక్షి, హైదరాబాద్: రోజుకో కొత్త తరహా మోసంతో సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియాలో పొంచి ఉంటున్నారు. అమాయకుల అత్యాశను సొమ్ము చేసుకోవడానికి మోసపూరిత ప్రకటనలు గుప్పిస్తున్నారు. తాజాగా 'ఐ'ఫోన్‌లు సహా ఇతర బ్రాండెడ్ ఫోన్లన్నీ తక్కువ ధరకే అంటూ ఊరిస్తూ.. ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్‌లలో ఫేక్ ప్రకటనలు ఇస్తున్నట్టు సైబర్ నిపుణులు పేర్కొంటున్నారు. మార్కెట్‌లో వాస్తవంగా రూ.31 వేలకుపైగా ఉన్న ఐఫోన్ 11 ప్రో మ్యాక్స్‌ను రూ. 8 వేలకే విక్రయిస్తున్నట్టు సైబర్ నేరగాళ్లు ప్రకటనలు ఇస్తున్నారని, నమ్మవద్దని హెచ్చరిస్తున్నారు. రూ.37 వేలకు పైగా ధర ఉన్న వన్‌ప్లస్–7టీ 256 జీబీ ఫోన్ రూ.5 వేలకే అని, రూ.53 వేలకు పైగా ధర ఉన్న సామ్‌సంగ్ గెలాక్సీ నోట్ 10 ప్లస్ రూ.7వేలకే విక్రయిస్తున్నట్టు సైబర్ నేరగాళ్లు టెలి గ్రామ్, ఇన్‌స్టాగామ్‌లలో తప్పుడు ప్రకటనలు ఇస్తున్నట్టు తెలి పారు. ఈ నేపథ్యంలో ఐ ఫోన్ సహా పలు బ్రాండెడ్ మొబైల్ ఫోన్లను తక్కువ ధరకే సొంత చేసుకోవచ్చన్న తొందరలో కొందరు అమాయకులు వీరిబారిన పడుతున్నారు. ఇలాంటి ప్రకటనల్లోని లింక్‌లపై క్లిక్ చేసి వ్యక్తిగత, బ్యాంకు ఖాతాల వివరాలు ఇవ్వడంతో పాటు, సైబర్ నేరగాళ్లు సూచించినంత డబ్బులు పంపిన తర్వాత కానీ వారు మోసపోయినట్టు గుర్తించడంలేదు. ఈ తరహా తప్పుడు ప్రకటనలు నమ్మి మోసపోవ ద్దని, సైబర్ నేరగాళ్లు పంపే మెసేజ్‌లలోని అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయవద్దని సైబర్ భద్రతా నిపుణులు చెపుతున్నారు.



చెర్రీ మిర్చి.. ఘాటు అదిరేట్టు

ఈ చెర్రీ ఫ్రూట్‌ను చూస్తే భలే నోరూరిస్తోంది అనుకుంటున్నారా? అయితే మీరు పొరబడ్డట్టే. నోటితో కొరికి చూద్దామనుకుంటే గూబలు అదురుతాయి సుమా!. అవును మరి ఇవి చెర్రీ ఫ్రూట్‌ను పోలిన చెర్రీ మిర్చి మరి. కృష్ణాజిల్లా కంకిపాడు మండలంలోని కోలవెన్ను గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ టొక్కం సతీష్‌కుమార్ పెరట్లో ఈ మిర్చి మొక్క గుండ్రని ఎర్రటి కాయలతో అందరి దృష్టినీ ఆకర్షి స్తోంది. చూసేందుకు ముచ్చటగా కనిపిస్తున్నా కొరికితే ఘాటు అదురుతుందంటున్నారు సతీష్‌కుమార్.

– కంకిపాడు

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034.
Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.